ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక
సుఫల అక్షరం
తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం
Your Ad Here.
ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్ ) కొరకు సంప్రదించండి
EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com
RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

TUESDAY 14TH OCTOBER 2025 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 195 COST : 3\- KHAMMAM, TELANGANA

మంగళవారం 14 అక్టోబర్ 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 195 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## ఐపిఎస్ అధికారి పూరన్ కుటుంబానికి భట్టి పరామర్శ



# సంక్షేమహాస్టళ్లకు సత్వర చికిత్స

**హాస్టల్ వ్యవస్థలో అకౌంటబిలిటీ రావాలి**
**విద్యార్థులు, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందికి ఫేస్ రికగ్నేషన్ టెక్నాలజీ ద్వారా విద్యార్థులకు అందించే భోజనంపై క్వాలిటీ చెక్**
**సంక్షేమహాస్టళ్ల పనితీరుపై అధికారులతో సీఎం రేవంత్ ఉన్నతస్థాయి సమీక్ష**



హైదరాబాద్,అక్టోబర్13: రాష్ట్రంలోని సంక్షేమ హాస్టళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. పూర్తిస్థాయి డేటాతో సంక్షేమ హాస్టళ్ల వ్యవస్థలో అకౌంటబిలిటీ ఉండేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. హాస్టళ్లలో విద్యార్థులు, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందిని పూర్తిగా ఫేస్ రికగ్నిషన్ సిస్టమ్ పరిధిలోకి తీసుకురావాలన్నారు. సంక్షేమ విభాగాల ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం సమీక్ష నిర్వహించారు. వివిధ సంక్షేమ విభాగాల ఉన్నతాధికారుల తో కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం సమీక్ష నిర్వహించారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, వివిధ సంక్షేమ విభాగాల ఉన్నతాధికారులు హాజరయ్యారు.

బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, వికలాంగుల సంక్షేమ విభాగాల పనితీరు, పథకాల అమలుపై ఈ సమావేశంలో చర్చించారు. విద్యార్థులకు అందించే భోజనం క్వాలిటీ చెక్‌కు టెక్నాలజీని ఉపయోగించుకోవాలని.. విద్యార్థులకు సరైన పోషకాలతో కూడిన పౌష్టిక ఆహారం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హాస్టళ్లలో విద్యార్థులకు అందించే దుస్తులు, పుస్తకాలు వారికి చేరుతున్నాయో లేదో



# అద్భుతంగా మేడారం అభివృద్ధి

**గడువు లోగా పనులు పూర్తి చేయాల్సిందే**
**మంత్రి సీతక్కతో కలసి మేడారం పనులపై సమీక్ష**
**70 కోట్ల కాంట్రాక్ట్ కోసం కక్కుర్తి పడే మనిషిని కాదు**
**మీడియా సమావేశంలో మంత్రి పొంగులేటి వ్యాఖ్య**

ములుగు,అక్టోబర్13: మేడారం అభివృద్ధికి రూ.212 కోట్ల నిధులతో మాస్టర్ ప్లాన్ రూపొందించామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. నిధులు ఎక్కువైనా ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని, మేడారంలో భక్తులకు అన్ని రకాల సదుపాయాలు ఉండాలని సూచించారు. అభివృద్ధి పనులపై అందరి సూచనలు తీసుకుంటాం. కేవలం ప్రాంగణం అభివృద్ధి కోసమే రూ.101 కోట్లు కేటాయించామన్నారు. ఎంత ఖర్చయినా సరే.. మేడారం ప్రాంగణాన్ని అద్భుతంగా తీర్చిదిద్దుతాం అని తెలిపారు. మేడారం అభివృద్ధి పనులను మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస రెడ్డి పరిశీలించారు. మేడారం గద్దెల ప్రాంగణ పునర్నిర్మాణ పనులపై అధికారులతో సమీక్షించారు. నిర్దేశించిన గడువులోగా



# కరూర్ తొక్కిసలాట ఘటన సిబిఐ విచారణకు సుప్రీం ఆదేశం

**జస్టిస్ అజయ్ రస్తోగి నేతృత్వంలో త్రిసభ్య కమిటీ ఏర్పాటు**

**న్యూఢిల్లీ,అక్టోబర్13:** టీవీకే పార్టీ అధ్యక్షుడు విజయ్ ఇటీవల కరూర్‌లో నిర్వహించిన ప్రచార ర్యాలీ ఘటనపై సుప్రీం కోర్టు సిబిఐ విచారణకు ఆదేశించింది. ఈ ఘటనలో కనీసం 41మంది దుర్మరణం చెందారు. తమిళనాట ఈ ఘటన తీవ్ర విషాదాన్ని నింపిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ ఘటనపై సీబీఐ దర్యాప్తునకు సుప్రీంకోర్టు ఆదేశించింది. సీబీఐ దర్యాప్తునకు మద్రాసు హైకోర్టు నిరాకరించడంతో పిటిషనర్లు

మిగతా 2లో..



# రాహుల్ ఓట్ చోరీ వ్యాఖ్యలపై విచారణ

**పిల్‌ను తిరస్కరించిన సుప్రీం ధర్మాసనం**
**ఎన్నికల సంఘాన్ని ఆశ్రయించాలన్న ఆదేశం**

**న్యూఢిల్లీ,అక్టోబర్13:** రాహుల్ చేసిన ఓట్ చోరీ వ్యాఖ్యలపై సిట్ విచారణ కోరుతూ దాఖలైన పిల్‌ను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. రాహుల్ ఆరోపణలపై విచారణకు మాజీ జడ్జి సారథ్యంలో ప్రత్యేక విచారణ బృందం ఏర్పాటు చేయాలని కోరుతూ దాఖలైన ప్రజా ప్రయోజనాల వ్యాజ్యాన్ని సుప్రీంకోర్టు సోమవారంనాడు తోసిపుచ్చింది. జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాలా బాగ్చిలతో కూడిన ధర్మాసనం పిల్‌ను విచారించేందుకు నిరాకరించింది. ఈ అంశంపై ఎన్నికల కమిషన్ ను

మిగతా 2లో..



# జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నోటిఫికేషన్ విడుదల

**21 వరకు నామినేషన్ల స్వీకరణ**
**22న నామినేషన్ల పరిశీలన**
**24న నామినేషన్ల ఉపసంహరణ గడువు**

హైదరాబాద్,అక్టోబర్13(ఆర్ఎన్ఎ): హైదరాబాద్ జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం ఉప ఎన్నికకు సంబంధించిన నోటిఫికేషన్ షెడ్యూల్ విడుదలైంది. ఈ ఎన్నికల ప్రక్రియకు సంబంధించి గెజిట్ నోటిఫికేషన్ విడుదల కావడంతో నామినేషన్ల పర్వం మొదలయ్యింది. నామినేషన్లను స్వీకరించడానికి చివరి తేదీ అక్టోబర్ 21 మంగళవారంగా నిర్ణయించింది. . అలాగే నామినేషన్ల పరిశీలన అక్టోబర్ 22 బుధవారం నాడు జరుగుతుంది. అభ్యర్థిత్వం ఉపసంహరణకు చివరి తేదీగా అక్టోబర్ 24 శుక్రవారంగా నిర్ణయించారు.



# సంక్షేమహాస్టళ్లకు సత్వర చికిత్స





ధ్రువీకరించాలని తెలిపారు. మౌలిక వసతులకు సంబంధించి ప్రతీ హాస్టల్‌లో పరిస్థితులపై పూర్తిస్థాయి డేటాను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అప్డేట్ చేసేలా చర్యలు తీసుకోవాలని.. ఇందుకు అవసరమైన టెక్నాలజీని ఉపయోగించుకోవాలని సూచనలు చేశారు సీఎం. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని సమీక్షించేందుకు ప్రత్యేక విధానం అనుసరించాలన్నారు. ఇందుకు సంబంధించి ఏరియలవారీగా హాస్టళ్లను సమీపంలో ఉన్న మెడికల్ కళాశాలలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్‌తో లింక్ చేయాలని ఆదేశించారు. తరచూ హాస్టళ్లను సందర్శించి హెల్త్ చెకప్స్ చేసేలా చూడాలన్నారు. రాష్ట్రంలో సంక్షేమ హాస్టళ్లకు సంబంధించి.. ప్రతీ నెలా గ్రీన్ ఛానల్‌లో నిధులు అందించేందుకు యాక్షన్ ప్లాన్ రూపొందించాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. పూర్తి డేటాతో సంక్షేమ హాస్టళ్ల వ్యవస్థలో జవాబుదారీతనం కనిపించాలని స్పష్టం చేశారు. విద్యార్థులకు అందించే భోజనం నాణ్యతను సాంకేతిక పరిజ్ఞానంతో తనిఖీ చేయాలన్నారు. విద్యార్థులకు సరైన పోషకాలతో కూడిన పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి హాస్టల్‌లో మౌలిక సదుపాయాలపై పూర్తి స్థాయి డేటాను సాంకేతిక పరిజ్ఞానంతో ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేయాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని సమీక్షించేందుకు ప్రత్యేక విధానం అనుసరించాలని, హాస్టళ్లను సమీపంలోని వైద్య కళాశాలలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లకు

అనుసంధానం చేయాలని సీఎం సూచించారు. అధికారులు తరచూ హాస్టళ్లను సందర్శించి ఆరోగ్య తనిఖీలు చేయాలని దిశానిర్దేశర చేశారు.

# అద్భుతంగా మేడారం అభివృద్ధి

పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. భక్తుల భద్రత, రక్షణకు ప్రాధాన్యత ఇస్తూ ఆధునీకరణ పనులు చేస్తున్నట్లు తెలిపారు మంత్రి. 90 రోజుల్లో పనులు పూర్తి చేస్తామని అన్నారు. రాతి కట్టడాలకు కావల్సిన గ్రానైట్ పొరుగు రాష్ట్రాల నుండి తెప్పిస్తున్నట్లు చెప్పారు. శాశ్వత ప్రతిపాదకన పనులు చేస్తున్నామని అన్నారు.ఆదివాసీల ఆచార సంప్రదాయాలకు విఘాతం కలుగకుండా నిర్మాణాలు చేపట్టబోతున్నట్లు తెలిపారు. గత జాతరకు కోటిమంది భక్తులు హాజరయ్యారని.. ఈసారి భక్తుల సంఖ్య డబుల్ అవుతుందని అంచనాలు వేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ఇక ఇటీవల తనపై వచ్చిన విమర్శలపై కూడా మంత్రి పొంగులేటి స్పందించారు. నేను ఏంటో అందరికీ తెలుసు. రూ.70 కోట్ల కాంట్రాక్టు కోసం తాపత్రయపడే అవసరం లేదు. నాపై సహచర మంత్రులు ఫిర్యాదు చేశారంటే నమ్మబుద్ధి కావడం లేదు. నా మీద ఫిర్యాదు చేయడానికి అసలు ఏం ఉంది. సీతక్క, సురేఖ ఇద్దరూ సమ్మక్క-సారక్కలాగ పనిచేస్తున్నారని పొంగులేటి అన్నారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తనపై మంత్రి కొండా సురేఖ ఫిర్యాదు చేశారని అనుకోవటం లేదని అన్నారు. తనపై ఫిర్యాదు చేయటానికి ఏముంటుందని అన్నారు. రూ.70 కోట్ల కాంట్రాక్ట్ కోసం తాపత్రయ పడే అంత అవసరం తనకు లేదన్నారు. అయితే తన శాఖలో, వరంగల్ జిల్లా రాజకీయాల్లో రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పెత్తనం చేస్తున్నారని, ఆయన జోక్యం మితిమీరుతోందని దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ, ఆమె భర్త కొండా మురళి శనివారం కాంగ్రెస్ అధిష్ఠానానికి ఫిర్యాదు చేశారని మంత్రి పీఆర్ఓ మీడియాకు ఒక ప్రకటనలో తెలిపిన విషయం తెలిసిందే.

# ప్రైవేట్ రంగానికి దోచిపెట్టడమెందుకు ?



ఆరోగ్యశ్రీ పేరుతో వేలకోట్లు తగులబెడుతున్న ప్రభుత్వాలు, ప్రజా వైద్యరంగాన్ని పటిష్టం చేసే ఆలోచనలు చేయడం లేదు. వైఎస్ హయంలో ఉమ్మడి ఎపిలో మొదలైన ఈ పథకం ద్వారా ప్రైవేట్ ఆస్పత్రులు బాగుపడుతున్నాయి. ఈ పథకం కింద పెట్టే ఖర్చుతో జిల్లాకో పది ఆస్పత్రులను నిర్మించవచ్చు. కానీ ప్రైవేట్ మాఫియా గుప్పిట్లో ఉన్న ప్రభుత్వాలు ఈ పథకం కోసం తగలేస్తున్నారు. ఫీజు రియంబర్స్‌మెంట్ కూడా ఇలాంటిదే. ఈ రెండు పథకాలు రాష్ట్రాల ఖజానాను కొల్లగొడుతున్నాయి. ఇకపోతే ప్రైవేట్ ఆస్పత్రులు ఆరోగ్యశ్రీ కింద వైద్యాన్ని సెకండ్ గ్రేడ్ సిటిజన్ల కింద అందిస్తున్నారు. ఆస్పత్రులకు వెళ్లిన పేషెంట్లకు గౌరవప్రదమైన వైద్యం అందడం లేదు. ఈ పథకం కింద వచ్చే వారికి బిల్లులో మదింపు చేసి ఎక్కువ చూపుతున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. అలాగే వీరిని నాసిరకం మనుషులుగా ట్రీట్ చేస్తున్నారు.

ప్రత్యేక వార్డులు, ప్రత్యేకంగా ట్రీట్‌మెంట్ ఇస్తున్నారు. దీనిపై ఎవ్వరు కూడా అడగడం లేదు. డబ్బులు తీసుకోవడంలో ఏ మాత్రం తగ్గని ప్రైవేట్ ఆస్పత్రి యాజమాన్యాలు, వైద్య చికిత్సలో మాత్రం డబ్బులున్న వారికి ఓ రకంగా, ఆరోగ్యశ్రీ కింద వచ్చే పేషెంట్‌లను మరోరకంగా ట్రీట్ చేస్తున్నాయి. ఈ క్రమంలో రాష్ట్రాల్లో వైద్యరంగాన్ని బలోపేతం చేయాల్సింది. జనాభాకు తగ్గట్లుగా ఆస్పత్రులను నిర్మించి, ఆరోగ్యశ్రీ భారాన్ని తగ్గించాల్సిన అసవరం ఉంది. ఈ డబ్బులతో వందలాది ఆస్పత్రుల నిర్మాణం చేయవచ్చు. ఇకపోతే తెలంగాణలో నిర్మాణంలో ఉన్న ఆస్పత్రులను త్వరగా పూర్తి చేయాలి. ప్రైవేట్‌ను మంచి ఆస్పత్రులను అభివృద్ధి చేయాలి. ఎపిలో పిపిపి కింద ఆస్పత్రుల నిర్మాణం చేపట్టడం మంచి పరిణామం. వైద్య కళాశాలలను, ఆస్పత్రులను ఇదే తరహా అభివృద్ధి చేయాల్సిందే. దీనిపై నిజాలు తెలియకుండా విపక్ష వైసిపి నేతలు, దాని అధినేత జగన్ చేస్తున్న విమర్శల్లో అర్థం లేదు.ప్రభుత్వపరంగా వైద్య కళాశాలల ఏర్పాటుకు కేంద్రం నుంచి అనుమతులు తెస్తే ప్రస్తుత కూటమి ప్రభుత్వం వాటిని పబ్లిక్, ప్రైవేటు భాగస్వామ్యం పేరిట ప్రైవేటుపరం చేస్తోందని వైసీపీ కొన్ని రోజులుగా విమర్శలు చేస్తోంది. పేదలకు వైద్యం అందకుండా చేస్తున్నారని విమర్శలు కురిపిస్తోంది. ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటు కావలసిన వైద్య కళాశాలలను ప్రభుత్వ, ప్రైవేటు మోడల్‌లో నిర్మించాలన్న నిర్ణయం తీసుకునే ముందు అందుకు గల కారణాలను వివరించి ఉంటే ఈ పంచాయితీ వచ్చేది కాదు. నిజానికి వైద్య కళాశాలలు అందుబాటులో లేకపోవడంతో ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఏటా వేలాదిమంది విద్యార్థులు కోట్లాది రూపాయలను విదేశాలకు తగలేస్తున్నారు. అలా కాకుండా ఇక్కడే నాణ్యమైన వైద్యవిద్యను అందించగలిగితే డబ్బు వృధాకాదు. అంతేకాకుండా వాటికి అనుబంధంగా ఆస్పత్రులను బలోపేతం చేయాల్సి ఉంది. ఫ్యాకల్టీని, వైద్యులను కూడా సిద్దం చేసుకోవాలి. ఈ రకమైన ప్రయత్నాలు కూడా ప్రత్యామ్నాయంగా సాగాలి. వైద్య విద్యను బోధించే సిబ్బందిని సమకూర్చుకోకుండా కళాశాలలను ఏర్పాటు చేయడం సమర్థనీయం కూడా కాదు. సంక్షేమం పేరిట దుబారా ఖర్చు చేస్తున్న తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు విద్యా,వైద్యరంగాలను బలోపేతం చేసేందుకు అధిక నిధులను వెచ్చించాలి.. బడ్జెట్ కేటాయింపులు పెంచాలి. విద్య, వైద్య రంగాలపై ప్రభుత్వాలు భారీగా ఖర్చు చేస్తున్నప్పటికీ ప్రజలు ప్రైవేటు రంగం వైపే ఆకర్షితులవుతున్నారు. దీనిని కూడా ప్రభుత్వాలు అధ్యయనం చేయాలి. ప్రైవేటు రంగంలోని ఆస్పత్రుల్లో వైద్యంపైనే ప్రజలు మక్కువ పడుతున్నారు. గాంధీ, ఉస్మానియా, వరంగల్ ఎంజిఎం లాంటి ఆస్పత్రలకు వెళ్లాలనుకోవడం లేదు. గుంటూరు, విజయవాడ, తిరుపతిల్లో కూడా ఇలాంటి దుస్థితి ఉంది. ఈ ఆస్పత్రులను ముందుగా బలోపేతం చేయాలి. ప్రవైట్ ఆస్పత్రలుకు పోటీగా అన్నిరకాల వైద్యసేవలు, వైద్య సర్వీసులను

అందుబాటులోకి తీసుకుని రావాలి. ప్రైవేట్ గుత్తాధిపత్యానికి తావు లేకుండా చేయగలిగితే పోటీతత్వం వల్ల ప్రజలకు మేలే జరుగుతుంది. విద్యా రంగంలో కూడా పోటీతత్వం పెరిగింది. తమ పిల్లలను పేరొందిన ప్రైవేటు విద్యా సంస్థల్లో చేర్చడానికే ప్రజలు ఆసక్తి చూపిస్తున్నారు. దీంతో ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు బడుగు బలహీన వర్గాల పిల్లలకే పరిమితం అవుతున్నాయి. నిజానికి ప్రైవేటు రంగంలోని పాఠశాలల్లో ఇరుకు గదుల్లో చదువు చెబుతున్నారు. ప్రభుత్వ పాఠశాలలకు విశాలమైన క్రీడా మైదానాలు కూడా ఉన్నా ఆసక్తి కనిపించడం లేదు. అధిక జీతాలతో ఉపాధ్యాయులను నియమిస్తున్నా..కూడా ఫలితం కానరావడం లేదు. ఈ క్రమంలో ప్రైవేట్‌లో చదివే విద్యార్థులకు ఇంజనీరింగ్‌లో ఫీజు రియంబర్స్‌మెంట్ ఇవ్వడం న్యాయనం కాదు. దీనిపై ప్రభుత్వాలు ఆలోచనలు చేయాలి. విద్య, వైద్య రంగాలపై వేల కోట్లు ఖర్చు చేస్తున్నప్పటికీ ఫలితం మాత్రం అంతంత మాత్రంగానే ఉంటోంది. అంటే సక్రమంగా నిధుల వెచ్చింపు జరగడం లేదని గుర్తించాలి. అరకొర సౌకర్యాలే ఉన్నప్పటికీ ప్రైవేటు విద్యా సంస్థల వైపే ప్రజలు మొగ్గు చూపుతున్నారు. మెరుగైన విద్య, వైద్యం ఇతర సౌకర్యాల కోసం ప్రభుత్వాలు తమ ప్రాధాన్యం పెంచాలి. విద్య, వైద్య రంగాలలో కూడా ప్రభుత్వ సంస్థలు ప్రైవేటు రంగంతో పోటీ పడేలా చేయాలి. ప్రభుత్వ ఆస్పత్రులపై ప్రజల్లో నమ్మకం పోతోందనడానికి ప్రైవేట్ పోటీ పెరగడమే. ప్రభుత్వ రంగంలో ఆస్పత్రులను తీర్చిదిద్దితే ఆరోగ్యశ్రీ లాంటి పథకాలు అవసరం ఉండదు. ప్రభుత్వ విద్యా,వైద్యరంగంలో జవాబుదారీతనం కూడా తీసుకుని రావాలి. వీటిపై అజమాయిషీ కూడా పెంచాలి. అరకొర సౌకర్యాలు ఉన్న ప్రైవేటు ఆస్పత్రులు కూడా బాగానే నడుస్తున్నాయి. అన్ని సౌకర్యాలు ఉన్నప్పటికీ ప్రభుత్వ ఆస్పత్రులు ప్రజల్లో విశ్వాసం కల్పించలేకపోతున్నాయి. ఇందుకు ప్రధాన కారణం సిబ్బందిలో జవాబుదారీతనం లేకపోవడమే. ఆస్పత్రులైనా, కళాశాలలైనా నిపుణులైన ఫ్యాకల్టీ ఉన్నప్పుడే వాటిపై ప్రజలకు నమ్మకం కలుగుతుంది. పేరొందిన డాక్టర్లతోనే వైద్యం చేయించుకోవాలని ఎవరైనా కోరుకుంటారు. అలానే సరైన ఫ్యాకల్టీ ఉన్న వైద్య కళాశాలల్లో చేరడానికే విద్యార్థులు ఆసక్తి చూపుతారు. రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తీసుకువచ్చిన ఫీజుల చెల్లింపు పథకం ఫలితంగా ఇంజనీరింగ్ కళాశాలలు పుట్టగొడుగుల్లా ఏర్పడ్డాయి. ఫలితంగా రెండు రకాలుగా నష్టం జరిగింది. ఇంజనీరింగ్ విద్య నాణ్యత దెబ్బతింది. ఆయా కళాశాలలు మూతపడ్డాయి. నాణ్యతలేని ఇంజనీరింగ్ విద్యను అభ్యసించిన వేల, లక్షల మంది ఇంజనీరింగ్ పట్టభద్రులు నిరుద్యోగులుగా మన కళ్ల ముందే కనిపిస్తున్నారు. ఇంజనీరింగ్ విద్యతో పోలిస్తే వైద్య విద్యలో ఫ్యాకల్టీ ప్రాధాన్యం అధికంగా ఉంటుంది. ఇదే విషయాన్ని తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి పదేపదే చెబుతున్నారు. దీనిని సాకారం చేయాల్సి ఉంది. తెలుగునాట ఇద్దరు సిఎంలు కూడా ఈ రెండు రంగాలను పట్టాలకెక్కించాల్సిందే. ఆరోగ్యశ్రీ, ఫీజు రియంబర్స్‌మెంట్‌లతో పనిలేకుండా చేయగలగాలి. అప్పుడే రాష్ట్రాలు పురోగమిస్తాయి.

## లాలూ కుటుంబానికి ఢిల్లీకోర్టు షాక్

### రైల్వే కాంట్రాక్ట్ కేసులో అభియోగాలు నమోదు

న్యూఢిల్లీ,అక్టోబర్13: బిహార్ అసెంబ్లీ ఎన్నికల తరుణంలో మాజీ ముఖ్యమంత్రి లాలూ ప్రసాద్ యాదవ్ కుటుంబానికి అనూహ్య షాక్ తగిలింది. అవినీతి కేసులో లాలూతో పాటు ఆయన సతీమణి రబ్రీదేవీ, కుమారుడు తేజస్వీ యాదవ్‌పై సోమవారం దిల్లీ కోర్టు అభియోగాలు మోపింది. ఈ కేసులో వారు విచారణను ఎదుర్కోనున్నారు. వచ్చే నెల బిహార్ అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్నాయి. ఎన్డీయే, లాలూ పార్టీ ఆర్జేడీ నేతృత్వంలోని మహాగఠ్‌బంధన్ అధికారం కోసం హోరాహోరీగా ప్రచారం చేస్తున్నాయి. ఈ సమయంలో అవినీతి కేసులో కోర్టు ఆదేశాలు లాలూ కుటుంబానికి షాక్ అనే చెప్పొచ్చు. ప్రత్యర్థులు తమ ప్రచారంలో ఈ కేసును ఎత్తి చూపే అవకాశం ఏర్పడింది. బిహార్‌లో అసెంబ్లీ స్థానాలకు నవంబర్ 6, 11 తేదీల్లో ఎన్నికలు జరగనున్నాయి.లాలూ ప్రసాద్ రైల్వే మంత్రిగా ఉన్న సమయంలో ఐఆర్‌సీటీసీ హోటళ్ల నిర్వహణ కాంట్రాక్టులు కేటాయించడంలో అవకతవకలు జరిగాయనే ఆరోపణలు ఉన్నాయి. మోసం, కుట్ర, అవినీతి నిరోధక చట్టం కింద రౌజ్ అవెన్యూ కోర్టు లాలూ కుటుంబంపై అభియోగాలు నమోదుచేసింది. రైల్వే మంత్రిగా తన పదవిని దుర్వినియోగం చేశారని ఈ సందర్భంగా న్యాయస్థానం వ్యాఖ్యానించింది. తాము ఏ తప్పు చేయలేదని లాలూ, తేజస్వి కోర్టుకు వెల్లడించగా.. అసలు ఇది తప్పుడు కేసు అని రబ్రీ దేవీ పేర్కొన్నారు. 2004-2009లో లాలూ రైల్వే మంత్రిగా పని చేశారు. ఆ సమయంలో ఐఆర్‌సీటీసీ హోటళ్ల నిర్వహణ కాంట్రాక్టుల కేటాయింపులో అవినీతి జరిగిందనేది ఆరోపణ. ఆ కాంట్రాక్టులను సుజాత హోటల్‌కు అప్పగించారు. ఆ ఒప్పందానికి బదులుగా లాలూ యాదవ్ ఒక బినామీ కంపెనీ ద్వారా ఖరీదైన ప్రాంతంలో మూడు ఎకరాల భూమిని పొందారని సీబీఐ పేర్కొంది. ఈ వ్యవహారంలో 2017లో ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. నిందితులపై అభియోగాలు మోపేందుకు తగిన సమాచారం ఉందని కోర్టుకు వెల్లడించింది. ఆ వాదనను లాలూ న్యాయవాది తోసిపుచ్చారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక

# నోటిఫికేషన్ విడుదల

పోలింగ్ నవంబర్ 11న నిర్వహిస్తారు. అలాగే ఓట్ల లెక్కింపు నవంబర్ 14న జరిపి అదేరోజు ఫలితం ప్రకటిస్తారు. అభ్యర్థులు తమ నామినేషన్లను షేక్‌పేట్ తాసీల్దార్ కార్యాలయంలోని రిటర్నింగ్ అధికారికి సమర్పించాలి. నామినేషన్లను ఫారం-2బిలో దాఖలు చేయాల్సి ఉంటుంది. అభ్యర్థి తప్పనిసరిగా ఫారం-26లో అఫిడవిట్‌ను సమర్పించాలి. అన్ని పత్రాలపై అభ్యర్థి సంతకం, నోటరీ సంతకం, నోటరీ సీల్‌తో నోటరైజ్ చేయాలి. అక్టోబర్ 19 ఆదివారం, అక్టోబర్ 20 దీపావళి తేదీల్లో పబ్లిక్ సెలవులు కారణంగా నామినేషన్లను స్వీకరించబడవు. ఇక ఈ ఉప ఎన్నికల్లో పోటీ చేయడానికి అభ్యర్థికి కనీసం 25 సంవత్సరాలు నిండి ఉండాలి. గుర్తింపు పొందిన పార్టీల అభ్యర్థులకు నియోజకవర్గానికి చెందిన ఒక్క ఓటరు ప్రపోజర్‌గా ఉండాలి. ఇతర అభ్యర్థులకు మాత్రం నియోజకవర్గానికి చెందిన పది మంది ఓటర్లు ప్రపోజర్లుగా ఉండాలి. అలాగే సెక్యూరిటీ డిపాజిట్ విషయానికి వస్తే జనరల్ కేటగిరీకి రూ.10,000, ఎస్సీ/ఎస్టీ కేటగిరీకి కుల ధృవీకరణ పత్రంతో పాటు రూ.5,000 నగదు చెల్లించాలి.

## ఐపిఎస్ అధికారి పూరన్ కుటుంబానికి భట్టి పరామర్శ

న్యూఢిల్లీ,అక్టోబర్13: చండీఘడ్‌లో ఆత్మహత్య చేసుకున్న దళిత ఐపీఎస్ అధికారి పూరన్ కుమార్ కుటుంబ సభ్యులను తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సోమవారం పరామర్శించారు. పూరన్ కుమార్ సహచరి ఐఏఎస్ అమనీత్‌ను, కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఐపీఎస్ అధికారి ఆత్మహత్యకు దారితీసిన పరిస్థితులను డిప్యూటీ సీఎం అడిగి తెలుసుకున్నారు. తెలంగాణ ప్రభుత్వం పూరన్ కుమార్ కుటుంబానికి అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. పూరన్ కుమార్ సహచరి ఐఏఎస్ అమనీత్, కుటుంబ సభ్యులతో సీఎం రేవంత్ రెడ్డితో భట్టి ఫోన్‌లో మాట్లాడించారు. సీఎం రేవంత్ బాధిత కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారని.. పూరన్ కుమార్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారని ఈ సందర్భంగా భట్టి విక్రమార్క తెలిపారు. పూరన్ కుమార్ సహచరి ఐఏఎస్ అమనీత్‌ను పరామర్శించడానికి వచ్చిన హర్యానా చీఫ్ సెక్రటరీ అనురాగ్ రస్తోగితో డిప్యూటీ సీఎం విక్రమార్క మాట్లాడారు. ఈ ఘటనకు సంబంధించి సూసైడ్ నోట్ ఆధారంగా ఎంత పెద్ద వాళ్ళు ఉన్నా కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించి పూరన్ కుమార్ కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు.

## రాహుల్ ఓట్ చోరీ వ్యాఖ్యలపై

# విచారణ

ఆశ్రయించాలని పిటిషనర్‌కు సూచించింది. తాను ఫిర్యాదు చేసినప్పటికీ ఎన్నికల సంఘం ఎటువంటి చర్యలు తీసుకోవట్లేదని పిటిషనర్ అత్యున్నత న్యాయస్థానానికి తెలియజేశారు. దీనిపై కోర్టు స్పందిస్తూ.. రాజకీయ అంశాలకు కోర్టులను వేదిక చేసుకోవద్దని.. ప్రత్యామ్నాయ మార్గాలు వెతుక్కోవాలని తేల్చి చెప్పింది. భాజపా, ఎన్నికల సంఘం కలిసి దేశంలో ఓట్ల చోరీకి పాల్పడుతున్నాయని కాంగ్రెస్ ఎంపీ రాహుల్‌గాంధీ ఆరోపిస్తున్నారు. కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం దొంగిలించిన ఓట్లతో ఏర్పడిందంటూ రాహుల్ విమర్శించారు. ప్రధానమంత్రి కూడా ఓట్ల తస్కరణకు పాల్పడ్డారని ఆరోపించారు. కొందరు పారిశ్రామికవేత్తలకు ప్రయోజనం కలిగించేందుకు ప్రజల ఓటు హక్కును దొంగిలించేందుకు భాజపా ప్రయత్నిస్తోందని ఘాటు విమర్శలు చేశారు. త్వరలో బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఇదేవిధంగా ఓట్లు దొంగలించడానికి కుట్ర పన్నుతున్నారన్నారు. మహారాష్ట్ర సహా ఇతర రాష్ట్రాల్లో ఓట్లు చోరీ చేయడంలో ఎన్డీయే ప్రభుత్వం విజయవంతమైందని.. బిహార్‌లో మాత్రం భాజపా, ఈసీని ఒక్క ఓటు కూడా చోరీ చేయనివ్వబోమని వ్యాఖ్యానించారు. కాగా రాహుల్ చేసిన ఆరోపణలు భాజపా నేతలు, ఎన్నికల కమిషన్ అధికారులు ఖండించారు. తాజాగా దీనిపై పిల్ వేయగా సుప్రీం తిరస్కరించింది. ఎన్నికల జాబితాలో పెద్దఎత్తున అవకతవకలు జరిగాయంటూ లోక్‌సభలో కాంగ్రెస్ విపక్ష నేత రాహుల్ గాంధీ ఇటీవల పలు సందర్భాల్లో ఆరోపించారు. బెంగళూరు సెంట్రల్, ఇతర నియోజకవర్గాల్లో ఎన్నికల జాబితా అవకతవకలపై ఆగస్టు 7న రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలను ఉటంకిస్తూ న్యాయవాది, కాంగ్రెస్ సభ్యుడు రోహిత్ పాండే ఈ పిటిషన్ వేశారు. ఎన్నికల జాబితా సన్నాహకాలు, నిర్వహణ, పబ్లికేషన్ విషయాల్లో ఈసీ పారదర్శకత, జవాబుదారీతనంతో వ్యవహరించేందుకు అవసరమైన మార్గదర్శకాలు జారీ చేయాలని కోర్టును ఆయన కోరారు. అర్థవంతమైన వెరిఫికేషన్, ఆడిట్, పబ్లిక్ స్క్రూటినీకి వీలుగా మెషీన్-రీడబుల్ ఫార్మెట్‌లో ఎన్నికల జాబితాను పబ్లిష్ చేయాలని కూడా కోరారు.

## కరూర్ తొక్కిసలాట ఘటన

# సిబిఐ విచారణకు సుప్రీం ఆదేశం

సుప్రీంను ఆశ్రయించారు. దీనిపై విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం సీబీఐ దర్యాప్తునకు ఆదేశించింది. దర్యాప్తుపై పర్యవేక్షణకు సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ అజయ్ రస్తోగి నేతృత్వంలో ముగ్గురు సభ్యుల కమిటీని ఏర్పాటుచేసినట్లు తెలిపింది. కరూర్ తొక్కిసలాట నేపథ్యంలో పౌరుల ప్రాథమిక హక్కులపై జస్టిస్ జె.కె.మహేశ్వరి, ఎన్.వి.అంజరియాల తో కూడిన ధర్మాసనం ఆందోళన వ్యక్తం చేసింది. ఈ ఘటన దేశ ప్రజలను దిగ్భ్రాంతికి గురిచేసిందని పేర్కొంది. దీనిపై అన్ని పార్టీలు వ్యక్తంచేస్తున్న అనుమానాలు తొలగాలంటే సమగ్ర దర్యాప్తు అవసరమని.. అందువల్లే ఈ కేసును సీబీఐకి బదిలీ చేస్తున్నట్లు వెల్లడించింది. ప్రతినెలా కేసు పురోగతిని కోర్టుకు సమర్పించాలని సీబీఐని ఆదేశించింది. టీవీకే పార్టీ అధ్యక్షుడు విజయ్ కరూర్‌లో నిర్వహించిన ప్రచార ర్యాలీలో 41 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. కరూర్ తొక్కిసలాట ఘటనపై సిట్ దర్యాప్తునకు మద్రాస్ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వును విజయ్ ఇప్పటికే అత్యున్నత న్యాయస్థానంలో సవాల్ చేశారు. సీనియర్ ఐపీఎస్ అధికారి అస్రాగార్గ్ ఆధ్వర్యంలో సిట్ ఏర్పాటైంది. పోలీసుల దర్యాప్తు, అధికారుల పాత్రపై తాము ఇదివరకే ప్రశ్నలు లేవనెత్తినప్పటికీ.. రాష్ట్ర పోలీసు అధికారులతోనే మద్రాస్ హైకోర్టు సిట్‌ను ఏర్పాటుచేసిందని టీవీకే తన పిటిషన్‌లో పేర్కొంది.



## స్థానికతకు గొడ్డలిపెట్టుగా మారిన 190 జీవో ను సవరించాకే

# డిప్యూటేషన్ల ప్రక్రియ చేపట్టాలి

**190 జీవో లోని మూడు మరియు ఐదవ పారాను పునఃసమీక్షించాలి**

**ఉద్యోగి తన సేవ పుస్తకంలో పొందుపరిచిన జిల్లానే స్థానిక జిల్లాగా పరిగణించాలి**

**317 జీవో అమలులో తమ సొంత జిల్లా దక్కని ప్రతి ఉపాధ్యాయుడికి డిప్యూటేషన్ అవకాశం ఇవ్వాలి**

**ఉపాధ్యాయుల మనోభావాలను గౌరవిస్తూ ప్రభుత్వం తక్షణమే సవరణ జీవో జారీ చేయాలి**

**తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ డిమాండ్**



**మహబూబాబాద్/కేసముద్రం/అక్టోబర్ 13/అక్షరం న్యూస్:-**

317 బాధిత ఉపాధ్యాయులు తమ స్థానిక జిల్లాకు డిప్యూటేషన్ ద్వారా వెళ్లడానికి తెచ్చిన 190 జీవో లో తప్పుల వల్ల జరిగే నష్టం పై తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ స్పందించి మీడియాతో మాట్లాడుతూ

317 అమలులో అనేక మంది ఉపాధ్యాయులు తమ స్థానిక జిల్లా కాకుండా వేరే జిల్లాలలోకి బదిలీ చేయబడ్డారనీ,ఈ పరిస్థితిలో ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన జీవో ఎంఎస్ నెంబర్ 190 (తేదీ 03-10-2025) ద్వారా వారికి డిప్యూటేషన్ ద్వారా మూడు సంవత్సరాలపాటు సొంత జిల్లాలో పనిచేసే అవకాశం కల్పించడం ఒక సానుకూల నిర్ణయం అయినప్పటికీ, ఆ జీవోలోని కొన్ని నిబంధనలు ఉపాధ్యాయుల కు తీవ్ర అన్యాయం చేస్తున్నాయని అన్నారు.ఆ జీవోలోని పేరా 3 మరియు 5 ప్రకారం, "317 జీవో ద్వారా ఏ ఉద్యోగికి ఏ జిల్లా కేటాయించబడిందో అదే జిల్లాలో పనిచేస్తున్నట్లయితే, అతనికి డిప్యూటేషన్ అర్హత ఉండదు" అని పేర్కొన్నారనీ,

ఈ నిబంధన వల్ల అనేక మంది ఉపాధ్యాయులు అన్యాయానికి గురవుతున్నారనీ ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఉదాహరణకు, హనుమకొండ, వరంగల్ జిల్లాకు చెందిన ఉపాధ్యాయులు నియామకాల సమయంలో మహబూబాబాద్ జిల్లాలో పోస్టింగులు పొందగా, 317 జీవో అమలులో వారి సొంత జిల్లా అయిన హనుమకొండ,వరంగల్ కి ఆప్షన్ ఇచ్చినప్పటికీ , సీనియారిటీ పేరుతో మళ్లీ మహబూబాబాద్ జిల్లాకే కేటాయించబడ్డారనీ, ఇప్పుడు 190 జీవో ప్రకారం వీరికి తమ సొంత జిల్లాలకు డిప్యూటేషన్ ద్వారా వెళ్లే అవకాశం ఇవ్వకపోవడం పూర్తిగా అన్యాయం అని దుయ్యబట్టారు.ఉపాధ్యాయుడు ఎక్కడ నియమించబడ్డాడు అనేది ప్రభుత్వ విధానం కారణంగా వచ్చిన పరిమితిబీ కానీ అతని సొంత జిల్లా హక్కును ఆ నిబంధనతో నిరాకరించడం న్యాయబద్ధం కాదనీ అన్నారు. ఉపాధ్యాయుల నియామక సమయంలో స్థానిక జిల్లా వివరాలు తన సేవా పుస్తకంలో పొందుపరిచి ఉంటాయని దాని ఆధారంగానే స్థానికతను గుర్తించాలని తదనగుణంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, అప్పుడు మాత్రమే ఉపాధ్యాయులకు న్యాయం జరుగుతుందని వివరించారు. ఉపాధ్యాయుల మనోభావాలను గౌరవిస్తూ ప్రభుత్వం తక్షణమే సవరణ జీవో జారీ చేయాలని సురేందర్ డిమాండ్ చేశారు.

# నిమ్నకుల బీసీ ద్రోహులు ఎవరు??

**తెలంగాణ శ్రీనివాస్ నాయక్**




**మహబూబాబాద్ /కేసముద్రం /అక్టోబర్ 13/అక్షరం న్యూస్ :-**

తెలంగాణ రాష్ట్రంలో నిమ్నకుల బీసీ ద్రోహులు అధికారపక్షమ? ప్రతిపక్షమ? వామపక్షమా? బీసీ సంఘ నాయకుల? నిమ్నాకుల సంఘా నాయకుల? అంటూ సామాజిక జాతీయ భావం గల ఉద్యమనేత తెలంగాణ శ్రీనివాస్ నాయక్ మేధావి వర్గాలను వినూత్న రీతిలో సంచలనాత్మకరికంగా కొత్త ప్రశ్నలు లేవదీసి మాట్లాడారు. బిసి రిజర్వేషన్ 42 శాతం ఇస్తాం అంటూ సీఎం రేవంత్ రెడ్డి గారు జీవో 9 ప్రవేశపెడితే అదే వర్గానికి చెందిన మరో వ్యక్తి హైకోర్టులో కేసు వేయడం కోర్టు స్టే విధించడం చూస్తే ఇది చూసి అధికారపక్షమే కాదు.. టిఆర్ఎస్, బిజెపి, సిపిఎం, సిపిఐ చిత్ర విచిత్రంగా కొత్త డ్రామా హై డ్రామా లాగా అనిపిస్తుందని ఆ జీవో కోర్టు లో నిలబడదు అని ప్రతిపక్ష వామపక్షాలకు బీసీ సంఘ నాయకులకు , నిమ్నకుల నాయకులు తెలిసినా ఎందుకు నోరు మెదపలేదని ప్రశ్నించారు బీసీ రిజర్వేషన్ 25 శాతం అమలు చేయాలని 19 66 లో ఆనందరావు కమిషన్ వేసిన 1971లో కోర్టు కొట్టి వేసిందని అలాగే 1986లో మురళీధర్ రావు కమిషన్ వేసి బీసీలకు 44 శాతం అమలు అంటే వేసిందని జనతా ప్రభుత్వం మండల కమిషన్ వేసినా సాధ్యం కాలేదని కాకా కమిషన్ వేసిన బీసీల కు న్యాయం జరగలేదని చివరికి వీపీ సింగ్ 27శాతం అమలు చేశారని ఇది తెలిసి కూడా బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ నిమ్న కులాలతో ఆడుకోవడం బాధాకరమని విచారం వ్యక్తం చేశారు నేడు కొంత మంది నిమ్నకుల సంఘ మేధావి వర్గ నాయకులు అరులు చాస్తూ భజన పరులుగా , బానిసలుగా మారిపోతూ బీసీ వర్గాన్ని అవుట్సోర్సింగ్ జాతి లాగా చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు రెండున్నర కోట్ల బీసీ వర్గాలు శాంతియుతంగా రోడ్డుపై నిరసన వ్యక్తం చేస్తే యావత్ తెలంగాణ రాష్ట్రం అతలాకుతం అన్నారు ఇప్పటికైనా అధికారపక్షం, ప్రతిపక్షం, వామపక్షం , బీసీ సంఘ, నిమ్నకుల సంఘ మేధావులు ఆలోచించి బీసీ కులాలకు సంబంధించిన ఎంపరికల్ డాటా, డెడికేట్ కమిషన్ రిపోర్టు, ఇండిపెండెంట్ డాటా కోర్టు కు సమర్పించి తమిళనాడు రాష్ట్రం లాగా తొమ్మిదో షెడ్యూల్ చేర్చి బీసీ రిజర్వేషన్ అమలు చేయాలని తెలంగాణ శ్రీనివాస్ నాయక్ సూచించారు.

# రామగుండం సీనియర్ కాంగ్రెస్ నేతలను కలిసిన తిరుపతి నాయక్

**జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 13 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బానోత్ తిరుపతి నాయక్ ఇటీవల రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా సోమవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఠాగూర్ అయోధ్య సింగ్ అంతర్గాం విచ్చేసిన సందర్భంగా తిరుపతి నాయక్ మర్యాదపూర్వకంగా వారిని కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఠాకూర్ అయోధ్య సింగ్ మాట్లాడుతూ తిరుపతి నాయక్ కాంగ్రెస్ పార్టీ కుటుంబంలో చేరినందుకు అభినందిస్తూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో అంతర్గాం మండలంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగిరే విధంగా పార్టీ నాయకులు అందరూ పనిచేసి ఎంపీటీసీలు మరియు జెడ్పిటిసిని గెలిపించుకోవాలి అని సూచించారు. మండలంలోని సీనియర్ నాయకులు కార్యకర్తలు అందరూ కలిసి పార్టీ పటిష్టత కోసం పని చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పలు గ్రామాల మాజీ సర్పంచులు ఎంపీటీసీలు డైరెక్టర్లు చైర్మన్లు ముఖ్య నాయకులు పాల్గొన్నారు



# పోలీస్ సిబ్బందికి కిట్ ఆర్టికల్స్ పంపిణీ చేసిన సిపి



**జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 13 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**

రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ సిబ్బందికి చలి, వర్షానికి, ఉన్ని దుప్పటి, వులేన్ జాకెట్, కాటన్ టీ-షర్ట్, రెయిన్ కోట్', 'స్పెషల్ పార్టీ సిబ్బంది కోసం హవర్ సాక్స్ (వాటర్ ప్రూఫ్) లను రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా సిబ్బందికి అందజేశారు. క్షేత్ర స్థాయిలో పనిచేసే పోలీసుల సిబ్బంది సంక్షేమానికి తాము అత్యంత ప్రాధాన్యత నిస్తామని, వాతావరణ మార్పులు, శ్రమతో కూడిన విధులను దృష్టిలో ఉంచుకుని ఈ వస్తువులను అందించినట్లు సీపీ తెలిపారు. ప్రతి ఉద్యోగి వ్యక్తిగత ఆరోగ్యం తో పాటు కుటుంబ సభ్యుల ఆరోగ్యం పట్ల కూడా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సీపీ సూచించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్, ఆర్ఐ లు దామోదర్, శ్రీనివాస్, వామన మూర్తి, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.



## సుశ్రీత్ దరహాస్ మరణం బాధాకరం

**సమ్మి గౌడ్ ఫౌండేషన్ చైర్మన్ చిలువేరు సమ్మయ్య గౌడ్.**

**లైన్ ఇన్స్పెక్టర్ మేడి శ్రీను ను పరామర్శించిన సమ్మయ్య గౌడ్**



**మహబూబాబాద్ /కేసముద్రం /అక్టోబర్ 13/అక్షరం న్యూస్ :-**

కేసముద్రం మండలం కొత్తూరు గ్రామానికి చెందిన లైన్ ఇన్స్పెక్టర్ మేడి శ్రీను-కవిత ల కుమారుడు సుశ్రీత్ దరహాస్(ధోని) అకాల మరణం చెందడంతో విషయం తెలిసిన వెంటనే సమ్మి గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ శ్రీను కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపి సుశ్రీత్ ధరహాస్ చిత్ర పటం వద్ద నివాళులర్పించి అతని పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ వారికి మనోధైర్యాన్ని కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కంటిపూడి అరుణ్ కుమార్ మాదిగ, కాలనీవాసులు అందే గురువయ్య,మేడి సుధాకర్,సారంపల్లి పెద్ద వెంకట్ రెడ్డి,భానోత్ కిషన్ నాయక్,శీలం నవీన్,యూత్ కమిటీ సభ్యులు అందే అనిల్, అందే సునీల్,మట్టే రాఘవ,మేడి నవీన్, మేడి మోహన్,మట్టే ఉదయ్,అందే చింటూ, అందే నవీన్,దడిపల్లి యాకూబు,కంటిపూడి కవిత,గడి పెల్లి ఉమా, అందే లక్ష్మి,మట్టే పద్మ తదితరులు పాల్గొన్నారు.

## దుర్గా భవాని ప్రత్యేక పూజల పట్టు వస్త్రాలు కలుశాన్ని సమ్మి గౌడ్ కి అందజేసిన అన్నదాత యూత్ అసోసియేషన్ కమిటీ.





**మహబూబాబాద్ /కేసముద్రం /అక్టోబర్ 13/అక్షరం న్యూస్ :-**

తాళ్ల పూసపల్లి గ్రామం లో అన్నదాత యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీ దుర్గా భవాని మాతా దేవి ప్రత్యేక పూజల్లో తొమ్మిది రోజులపాటు ఉన్నటువంటి కలుశాన్ని,ప్రతిరోజు అమ్మవారి అలంకరణలో భాగంగా ఉన్న పట్టు వస్త్రాలను తాళ్లపూస పల్లి అన్నదాత యూత్ అసోసియేషన్ కమిటీ యువత సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధినేత కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ కి అందజేశారు.ఈ సందర్భంగా

సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ ఆ దుర్గామాత తల్లి పూజలతో వర్ధిల్లిన పట్టు వస్త్రాలు,కలుశం అన్నదాత యూత్ అసోసియేషన్ కమిటీకి, నాకు అందేలా చేసిన దుర్గామాతకు, అసోసియేషన్ కమిటీ సభ్యులందరికీ నా తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కమలాకర్,రాజు, మధుకర్,నరేందర్, విక్రమ్,శివరామకృష్ణ, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ముదిరెడ్డి వెంకట్ రెడ్డి ని పరామర్శించిన గంట సంజీవరెడ్డి,అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు.



**మహబూబాబాద్ /కేసముద్రం అక్టోబర్ 13/అక్షరం న్యూస్ :-**

కేసముద్రం మున్సిపాలిటీ విలేజ్ కేసముద్రం గ్రామానికి చెందిన ముదిరెడ్డి వెంకట్ రెడ్డి గారి తల్లి ముదిరెడ్డి నరసమ్మ అనారోగ్యంతో మృతిచెందగా నేడు వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించిన కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు.వారితోపాటు మండల నాయకులు వేముల శ్రీనివాస్ రెడ్డి,గ్రామ పార్టీ అధ్యక్షులు పోలేపల్లి వెంకట్ రెడ్డి,గోపాల్ రెడ్డి,సంకేపెల్లి శ్రీనివాస్ రెడ్డి,పోకల శ్రీనివాస్,ముదిరెడ్డి రగోతం రెడ్డి, తదితరులు ఉన్నారు.

## "పోలీస్ ఫ్లాగ్ డే-2025" సందర్భంగా విద్యార్థులకు ఆన్‌లైన్ వ్యాసరచన పోటీలు

**పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా**



**జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 13 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

పోలీస్ అమరవీరుల ప్రాణ త్యాగాల స్మరణలో భాగంగా ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం "పోలీస్ ఫ్లాగ్ డే " సందర్భంగా దేశం కోసం ప్రాణాలు అర్పించిన ధైర్యవంతులైన పోలీసు సిబ్బందిని స్మరించుకుంటూ తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆన్‌లైన్ వ్యాసరచన పోటీ నిర్వహించడం జరుగుతుందని రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. ఈ పోటీలు మూడు భాషల్లో తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో6వ తరగతి నుండి పీజీ వరకు ఉన్న విద్యార్థులు పాల్గొనవచ్చు. అని అన్నారు. విద్యార్థులు తమ వ్యాసాలను అక్టోబర్ 28 వ తేదీ లోగా సమర్పించాలని , ఉత్తమ ప్రతిభ కనబరిచిన ముగ్గురు విద్యార్థులను రాష్ట్రస్థాయికి ఎంపిక చేయడం జరుగుతుంది అంతే కాకుండా రామగుండం పోలీస్ కమీషనరేట్ స్థాయిలో 1వ, 2వ, 3వ స్థానాల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేయబడతాయి. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని జిల్లా,రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచి బహుమతులు పొందాలని సీపీ సూచించారు.

# అత్యంత అవినీతి రాష్ట్రంగా తెలంగాణ

### ఏపని చేయాలన్నా పర్సెంటేజీలు వసూళ్లు
### కాంగ్రెస్ రాకతో అభివృద్ధి వెనక్కి
### ఉప ఎన్నికలో జూబ్లీహిల్స్ సురుకు తగలాలి
### పార్టీ కార్యకర్తల భేటీలో హరీష్ రావు





హైదరాబాద్,అక్టోబర్13: కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తెలంగాణను అత్యంత అవినీతి రాష్ట్రంగా మార్చేశారని మాజీ మంత్రి, భారత రాష్ట్ర సమితి నేత హరీశ్‌రావు విమర్శించారు. ఏ పని జరగాలన్నా కాంగ్రెస్ నేతలు కమీషన్లు అడుగుతున్నారని ఆరోపించారు. రహమత్‌నగర్‌లో పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడారు. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్‌ను ఓడిస్తేనే ఆరు గ్యారంటీలు అమలవుతాయి. మా హయాంలో పేదల కోసం బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేశాం. అక్కడ పనిచేసే వైద్యులు, సిబ్బందికి జీతాలు ఇవ్వడం లేదు. ఔషధాలు కూడా ఉండటం లేదు. హైడ్రా పేరుతో పేదల ఇళ్లే కూలుస్తున్నారు.. పెద్దలవి కూల్చడం లేదని హరీశ్‌రావు ఆరోపించారు. ఆరు గ్యారంటీలు వంద రోజుల్లో అమలు చేస్తామని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం హామీలు ఇచ్చిందని.. 700 రోజులు దాటినా వాటిని అమలు చేయడం లేదని.. అందుకే అందుకే రేవంత్ రెడ్డికి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో సురుకు తగలాలని ప్రజలు కోరుకుంటున్నారని హరీశ్‌రావు అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక చాలా ముఖ్యమైన ఎన్నిక అని..యావత్ తెలంగాణ ప్రజలు జూబ్లీహిల్స్ వైపు చూస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ చిత్తు చిత్తుగా ఓడితే రేవంత్ రెడ్డికి కనువిప్పు కలుగుతుందని రాష్ట్ర ప్రజలు చూస్తున్నారన్నారు. లేకుంటే ఆరు గ్యారెంటీలు ఎగ్గొట్టినా, హామీలు అమలు చేయకపోయినా, హైడ్రా పేరిట పేదల ఇండ్లు కూల్చినా నాకే ఓటు వేశారని రేవంత్ అంటాడని చెప్పారు. ఉద్యోగాలు రావాలన్నా.. పింఛన్లు రావాలన్నా, పథకాలు అమలు కావాలన్నా, హైడ్రా ఆగాలన్నా బీఆర్ఎస్ పార్టీ గెలవాలి, మాగంటి సునీతా గెలవాలన్నారు. రెండేళ్లలో రేవంతు రెడ్డి రాష్ట్రాన్ని అవినీతిమయంగా చేసిండని.. కేసీఆర్ ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దితే, అత్యంత అవినీతి రాష్ట్రంగా తయారు చేసిండని మండిపడ్డారు. బిల్డింగ్ పర్మిషన్‌కు స్క్వేర్ ఫీట్‌కు రూ.75, ఫైనాన్స్ బిల్లు క్లియర్ కావాలంటే 12శాతం కమిషన్ ఇవ్వాలట అంటూ ఆరోపించారు. ఇళ్లు జాగ, భూముల సమస్యలు పరిష్కారం కావాలంటే 40 శాతం భూములు రాసివ్వాలట.. మొత్తం పర్సెంటేజీలు డిసైడ్ చేసిండని ధ్వజమెత్తారు. ఒకప్పుడు తెలంగాణ అంటే పెట్టుబడులకు స్వర్గధామమని.. తెలంగాణ ఏ పథకం ప్రారంభిస్తే దేశం మొత్తం ఆ పథకం ప్రారంభించేదని.. తెలంగాణ అనుసరిస్తే, దేశం ఆచరించేదన్నారు. ఒక రాష్ట్రం ఎట్ల ఉండాలో కేసీఆర్ తయారు చేస్తే, రాష్ట్రం, సీఎం ఎట్ల ఉండగూడదో రేవంతు తయారు చేసిండని విమర్శించారు. ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చారని.. గాంధీ టోపీలు పెట్టి ప్రజలను మోసం చేశారని.. కేసీఆర్ 350 బస్తీ దవాఖానలు ప్రారంభించారని.. ఉచితంగా పరీక్షలు చేసే విధంగా డయాగ్నోస్టిక్స్ సెంటర్లు ప్రారంభిస్తే రేవంత్ ప్రభుత్వం బస్తీ దవాఖానలకు సుస్తీ పట్టించిందని.. ఆరు నెలలుగా బస్తీ దవాఖానల వైద్య సిబ్బంది జీతాలు చెల్లించడం లేదు, మందులు లేవన్నారు. వాళ్లకు జీతాలు ఇవ్వకుండా మీకు వైద్య సేవలు అందకుండా రేవంత్ రెడ్డి చేస్తున్నాడని ధ్వజమెత్తారు. బస్తీ దవాఖానలు చూస్తే కేసీఆర్ గుర్తుకు వస్తారు, కాబట్టి బస్తీ దవాఖానల ఉనికి లేకుండా చేస్తున్నడని.. నీళ్ల బిల్లులు అధికంగా వసూలు చేస్తున్నారన్నారు. కేటీఆర్ మున్సిపల్ మంత్రిగా ఉన్నపుడు 20వేల లీటర్ల వరకు బిల్లులు లేవని.. రేవంతు వచ్చిందు బిల్లులు వసూలు చేస్తున్నారన్నారు. జూబ్లీహిల్స్‌లో గెలుపు మాగంటి సునీతమ్మ గెలుపు మాత్రమే కాదని.. తెలంగాణ ప్రజల గెలుపు అని తెలిపారు. హైడ్రా పెట్టి పెద్దోళ్ల ఇండ్లు కూల్చుతలేదు గానీ, పేదోళ్ల ఇండ్లు కూల్చుతున్నడని.. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మహేందర్ రెడ్డి చీఫ్ విప్, గాంధీల ఇండ్లు, భూములు హైడ్రాకు ఎందుకు కనబడటం లేదని.. గరీబోళ్ల ఇండ్లే హైడ్రాకు కనబడుతున్నాయా? అంటూ నిలదీశారు. 'హైడ్రా కతం హోనాహే.. కాంగ్రెస్ కో హరానేహే.. హైడ్రా బంద్ హోనాతో .. మాగంటి సునితమ్మకో జీతానాహే' అన్నారు. కాంగ్రెస్ గెలిస్తే మీ ఇండ్ల ముందుకు బుల్డోజర్ వస్తది.. అది రావొద్దు అంటే సునితమ్మను గెలిపించాలని పిలుపునిచ్చారు. ముస్లింలను కాంగ్రెస్ దారుణంగా మోసం చేసిందని.. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, మంత్రి ఇవ్వలేదన్నారు. కేసీఆర్ డిప్యూటీ సీఎం, హోం మినిస్టర్ ఇచ్చారని గుర్తు చేశారు. కేసీఆర్, మహమూద్ అలీ ఇద్దరే మొదట మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారన్నారు.

షాదీ ముబారక్ కింద తులం బంగారం అన్నాడని.. తులం జాడ లేదు గానీ కల్యాణ లక్ష్మి చెక్కు ఏడాది దాటినా ఇవ్వడం లేదన్నారు. కేసీఆర్ కిట్ బందు, బతుకమ్మ చీర బందు, రంజాన్ తోఫా బంద్, ఓవర్సీస్ స్కాలర్ షిప్ బందు, దళిత బందు బందు, బీసీ బందు బందు, బస్తీ దవాఖాన ఖతం పట్టించారని ఆరోపించారు. హిందు, ముస్లీం అందరం కలిసి హైద్రాబాద్‌ను, తెలంగాణను కాపాడుకోవాలన్నారు. ఇది మాగంటి సునితమ్మ గెలుపు కాదని.. బీఆర్ఎస్ కార్యకర్తల గెలుపు, తెలంగాణ గెలుపుగా అందరం కలిసి కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. జూబ్లీహిల్స్ కార్యకర్తలు బాగా కలిసి పనిచేస్తున్నారని.. కేటీఆర్, తాను జూబ్లిహిల్స్‌ను ఆనుకొని ఉన్నామన్నారు.సునితమ్మకు కుడి, ఎడమ చెయ్యిగా ఉంటామని చెప్పారు. కార్యకర్తలకు ఆపద వస్తే, మెసేజ్ చేస్తే చాలు నేను, తలసాని, కేటీఆర్ ముందుంటామని స్పష్టం చేశారు. ఉద్యమాలు, పోరాటాలు బీఆర్ఎస్ పార్టీకి కొత్తకాదని.. భయపడాల్సిన అవసరం లేదన్నారు. కేసీఆర్ జూబ్లీహిల్స్ గెలిపించి బహుమతిగా ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ పార్టీ క్యాబినెట్‌ను దించి.. మనం కూడా కలిసి కట్టుగా కృషి చేయాలన్నారు. తమ్ముడు విష్ణువర్ధన్ రెడ్డి సునితమ్మకు తమ్ముడిగా ఎంతో కృషి చేస్తున్నారని.. ఎక్కడ చూసినా కేసీఆర్ కు ఓటు వేస్తాం అని అంటున్నారని.. పెద్ద మెజారిటీతో సునీతమ్మను గెలిపించాలని హరీశ్‌రావు కోరారు.

# జైళ్లశాఖ పనితీరు అద్భుతం

### ఖైదీలకు బీమా..కుటుంబ సభ్యులకు రుణాలు
### ఖైదీల పిల్లలకు ప్రైవేట్ స్కూళ్లల్లో చదువులు
### చర్లపల్లి జైలను సందర్శించిన కేంద్రమంత్రి
### డిజి సౌమ్యా మిశ్రాను అభినందించిన మంత్రి బండి సంజయ్






హైదరాబాద్,అక్టోబర్13: ఖైదీల సంక్షేమంలో చర్లపల్లి జైలులో చేపడుతున్న సంస్కరణలు దేశానికి ఆదర్శంగా నిలుస్తాయని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. ఖైదీలకు బీమా సౌకర్యం కల్పించడంతోపాటు, వారి కుటుంబ సభ్యులకు వడ్డీలేకుండా రుణ సదుపాయం కల్పించడం అభిందనీయమన్నారు. మహిళా ఖైదీల పిల్లలను ప్రైవేట్ స్కూళ్లలో చదవిస్తూ ఫీజులను కూడా జైళ్ల శాఖ చెల్లించడం గొప్ప విషయమన్నారు. ఈ విషయంలో జైళ్ల శాఖ డీజీ సౌమ్య మిశ్రా విజన్ ను అభినందించకుండా ఉండలేమన్నారు. కస్టడీ–కేర్–కరక్షన్ కు సౌమ్య మిశ్రా నిజమైన ఆచరణ రూపమిస్తున్నారని చెప్పారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సోమవారం చర్లపల్లి జైలును సందర్శించారు. జైళ్ల శాఖ డీజీ సౌమ్య మిశ్రాతోపాటు ఆ శాఖ ఉన్నతాధికారులు కేంద్ర మంత్రికి ఘన స్వాగతం పలికారు. చర్లపల్లి జైలులో చేపట్టిన అభివృద్ధి పనులను కేంద్ర మంత్రి పరిశీలించారు. ఖైదీల కోసం ఏర్పాటు చేసిన ఇండస్ట్రీలను, వారు తయారు చేస్తున్నఉత్పత్తులను అడిగి తెలుసుకున్నారు. గోశాలను సందర్శించారు. గోవులకు స్వయంగా తన చేతితో మేత తిన్పించారు. ఒక లేగ ఆవుకు 'క్రిష్ణ' అంటూ నామకరణం చేశారు. జైలు ఆవరణలో ఏర్పాటు చేసిన రిక్రియేషన్ క్లబ్, బంతి పూలవనాన్ని సందర్శించారు. తేనె టీగలతో తేనె ఏ విధంగా పడుతున్నారనే విషయాన్ని స్వయంగా తిలకించారు.

అనంతరం ఖైదీల కోసం జైళ్ల శాఖ చేపట్టిన సంస్కరణలను కేంద్ర మంత్రికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులు వివరించారు. ఖైదీల సంక్షేమం, చర్లపల్లి జైలు అభివృద్ధి విషయంలో జైళ్ల శాఖ డీజి విజన్ అద్భుతమని కేంద్ర మంత్రి కొనియాడారు. ఇతర రాష్ట్రాల జైళ్ల శాఖలు సైతం చర్లపల్లి జైలును సందర్శించి సంస్కరణలు అమలు చేసేలా చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు. ఖైదీలు తయారు చేస్తున్న ఉత్పత్తులు నాణ్యమైనవిగా ఉన్నందున హైదరాబాద్ లో 'ప్రత్యేకంగా మేళా' నిర్వహించి ఆయా ఉత్పత్తులు ప్రజలకు అందించాలని సూచించారు. జైళ్ల శాఖకు కేంద్రం అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి బండి సంజయ్, జైళ్ల శాఖ డీజీ సౌమ్య మిశ్రా, చర్లపల్లి జైలు సూపరింటెండ్ శివకుమార్ గౌడ్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.25 ఏళ్ల క్రితం చర్లపల్లి జైలును నిర్మించారని నాటి నుండి నేటి వరకు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం చర్లపల్లి జైలు అభివృద్ధి కోసం ఇప్పటి వరకు రూ.11.60 కోట్లు మంజూరు చేయగా, రూ. 11.30 కోట్లు ఖర్చు చేసి వివిధ అభివృద్ధి పనులను చేపట్టినట్లు పేర్కొన్నారు. సౌమ్య మిశ్రా జైళ్ల శాఖ డీజీగా బాధ్యతలు చేపట్టిన తరువాత విప్లవాత్మకంగా సంస్కరణలు చేపట్టారన్నారు. ఖైదీల కుటుంబ సభ్యులకు వీడియో లింక్ ద్వారా తాము ఉన్న ప్రాంతాల నుండే మాట్లాడే (ములాఖత్) అవకాశాన్ని కల్పించినట్లు తెలిపారు. ఖైదీలకు బీమా సౌకర్యాన్ని వర్తింపజేసినట్లు పేర్కొన్నారు. ఖైదీలు చదువుకునేందుకు విస్తృత అవకాశాలు కల్పించడంతోపాటు చదవు పూర్తయ్యాక డిగ్రీలు కూడా అందజేస్తున్నట్లు తెలిపారు. ఖైదీల ఆరోగ్యంపైనే ప్రత్యేక ద్రుష్టి సారించామని, నిష్ణాతులైన డాక్టర్లను నియమించినట్లు పేర్కొన్నారు. ప్రతి రోజు సగటున 150 మంది వైద్య పరీక్షలు చేయించుకుంటున్నారని, ప్రతి రోగికి ప్రత్యేక హెల్త్ ప్రొ÷ల్ ను రూపొందించినట్లు వివరించారు. ఖైదీలకు ప్రతిరోజు యోగా, ధ్యానం, పీఈటీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఖైదీలకు స్కిల్ డెవలెప్ మెంట్ సెంటర్ ఏర్పాటు చేసి ప్రత్యేక శిక్షణ ఇచ్చి వివిధ రంగాల్లో ప్రత్యేకంగా ఉపాధి కల్పిస్తున్నట్లు తెలిపారు. ఖైదీలు విడుదలైన తరువాత పెట్రోలు బంకుల్లో ఉద్యోగాలు కల్పిస్తూ ప్రతి నెలా రూ.18 వేల చొప్పున కనీస వేతనాలు చెల్లిస్తున్నట్లు పేర్కొన్నారు. అట్లాగే జైళ్ల శాఖ సిబ్బంది సంక్షేమం, ఆరోగ్యం, క్రీడా విషయాల్లో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. క్రీడా పోటీల్లో తెలంగాణ జైళ్ల శాఖ అధికారులు అగ్రగామిగా నిలుస్తున్నారని తెలిపారు. జైళ్ల శాఖ అందిస్తున్న సేవలు, చేస్తున్న అభివృద్ధికి గాను ప్రతిష్టాత్మకమైన స్కోడా అవార్డు వచ్చినట్లు వివరించారు.



## పోలీస్ శాఖను మూసేయడం మంచిది

### ఆదేశాలు ఇచ్చినా అమలు చేయకపోతే ఎలా
### పరకామణి విచారణ సందర్భంగా హైకోర్టు ఆగ్రహం



అమరావతి,అక్టోబర్13: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీసు శాఖను మూసివేయడం మేలని ఏపీ హైకోర్టు ఘాటు వ్యాఖ్యలు చేసింది. రాష్ట్రంలో డీజీపీ, పోలీసు శాఖ నిద్రపోతోందని.. పోలీసు వ్యవస్థ పనిచేసేది ఇలాగేనా అని ప్రశ్నించింది. తిరుపతి పరకామణి కేసు విచారణ సందర్భంగా పోలీసు శాఖ పనితీరుపై హైకోర్టు ఆగ్రహించిందది. రికార్డులు సీజ్ చేయమని సెప్టెంబర్ 19వ తేదీన ఉత్తర్వులు ఇచ్చినా ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నల వర్షం కురిపించింది. సీఐడీలో ఐజీ పోస్టు లేదనే కారణంతో ఆదేశాలు అమలు చేయరా..? అని నిలదీసింది. నిబద్ధత ఉంటే ఐజీ స్థాయి అధికారిని నియమించి రికార్డులు సీజ్ చేయమని డీజీపీ ఇప్పటికే ఆదేశాలు ఇచ్చేవారని స్పష్టం చేసింది. ఈ కేసు దర్యాప్తులో కీలకమైన రికార్డులను సీజ్ చేయడంలో డీజీపీ విఫలం అయ్యారన్న్గ÷ర్ అయింది ఏపీ హై కోర్టు. ఆధారాలను తారుమారు చేసేందుకు వీలుగా తప్పు చేసిన వారికి పోలీసులు సహకరించారని ఆరోపించింది. పోలీసు శాఖ చర్యలే ఈ కేసులో ఎంత నిజాయితీగా వ్యవహరించాయో చెబుతున్నాయని ఎద్దేవా చేసింది. రికార్డులు సీజ్ చేసి హైకోర్టు ముందు ఉంచాలని సీఐడీ డీజీకి ఆదేశాలు జారీ చేసింది. ఈ విచారణ అక్టోబర్ 17వ తేదీకి వాయిదా వేసింది. పరకామణిలో అక్రమాలపై ఇచ్చిన ఆదేశాలు అమలు చేయకపోవడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది ఏపీ హైకోర్టు.

## సోషల్ మీడియాలో రక్షణశాఖ ఫోటోలు

### కాంట్రాక్ట్ వర్కర్ రవి అరెస్ట్

అనకాపల్లి,అక్టోబర్13: రక్షణశాఖకు సంబంధించిన ఫోటోలు గానీ వీడియోలు గానీ బయట పెట్టడం నేరం. అలా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటారు. అనకాపల్లికి చెందిన ఓ వ్యక్తి రక్షణశాఖకు సంబంధించిన కొన్ని ఫోటోలు, వీడియోలు ఏకంగా సోషల్ మీడియాలో పెడుతున్నాడు. ఇది గమనించిన పోలీసులు అతన్ని అరెస్ట్ చేశారు. అనకాపల్లి జిల్లా అచ్చుతాపురంకు చెందిన బి రవి(36) ఐటిఐ పూర్తి చేసి డాక్ యార్డ్ షిప్ బిల్డింగ్ వద్ద కాంట్రాక్టర్ వర్కర్‌గా పనిచేస్తున్నాడు. సబ్ మెరైన్, యుద్ధ నౌకలు, తూర్పు నావిక దళానికి చెందిన ఫోటోలను వెబ్ సైట్ లో పెడుతున్నాడు. నేవి ఇంటెలిజెన్స్ అధికారులకు ఈ విషయం తెలిసింది. దీంతో రవిని వాళ్లు అదుపులోకి తీసుకున్నారు. రవిని మల్కాపురం పోలీసులుకు నావెల్ ఇంటెలిజెన్స్ అధికారులు అప్పగించారు. మల్కాపురం సిఐ గొల గాని అప్పారావు ఈ కేసును విచారిస్తున్నారు. పాకిస్థాన్ పై ఆపరేషన్ సింధూర్ తర్వాత రక్షణ శాఖ విషయంపై అధికారులు కఠినంగా వ్యవహరిస్తున్నారు. మన దేశ రక్షణ వ్యవస్థ ఇన్ఫర్మేషన్ ను పాకిస్థాన్ కు తెలియజేస్తున్న చాలా మంది యూట్యూబర్లు, సోషల్ మీడియా ఇన్ ఫ్లూయెన్సర్లను ఇప్పటికే అరెస్ట్ చేశారు. సోషల్ మీడియాలో ఎలాంటి పోస్టులు పెట్టొద్దని ఇప్పటికే ప్రభుత్వం చెబుతున్నా కొందరు ఇలాంటి పనులతో కటకటాల పాలవుతున్నారు.

## చిరుత దాడిలో చిన్నారి మృతి

### వలవేసి పట్టేసిన అధికారులు

పుణె,అక్టోబర్13: పొలంలో పని చేస్తున్న తాతకు తాగునీరు తీసుకెళ్తున్న ఐదేళ్ల చిన్నారిపై చిరుత పులి దాడి చేసింది. ఈ ఘటన మహారాష్ట్రలోని పుణెలో చోటుచేసుకుంది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. పింపార్ఖేడ్ గ్రామంలో ఆదివారం తమ ఇంటి సమీపంలోని పొలంలో పని చేస్తున్న తాతకు మంచినీళ్లు ఇవ్వడానికి శివన్య శైలేష్ బొంబే అనే ఐదేళ్ల చిన్నారి వెళ్లింది. ఆ సమయంలో అక్కడే నక్కిఉన్న చిరుతపులి ఒక్కసారిగా చిన్నారిపై దాడి చేసి పొలాల్లోకి ఈడ్చుకుపోయింది. దీన్ని గమనించిన అక్కడే పనిచేస్తున్న కొందరు వ్యక్తులు కర్రలతో చిరుతను తరమడంతో కొద్ది దూరంలో చిన్నారిని వదిలి వెళ్లిపోయింది. వెంటనే ఆసుపత్రికి తరలించినా చిన్నారి మెడకు తీవ్ర గాయాలవడంతో ఆమె మృతి చెందినట్లు వైద్యులు నిర్ధరించారు. ఈ సమాచారం అందుకున్న పోలీసులు, అటవీశాఖ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. చిరుతపులిని గుర్తించడానికి కెమెరా ట్రాప్‌లను, థర్మల్ డ్రోన్‌లను ఉపయోగించామని.. 10 బోన్లు ఏర్పాటుచేశామని ఫారెస్ట్ డివిజన్ అధికారి పేర్కొన్నారు. సోమవారం ఉదయం చిరుత బోనుకు చిక్కిందని అటవీశాఖ అధికారులు పేర్కొన్నారు. స్థానికులకు అవగాహన కల్పించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రాణనష్టం జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు అధికారులను కోరారు.

## న్యాయ వ్యవహారాల్లోనూ సాంకేతికత

### అందిపుచ్చుకుని ముందుకు సాగాలి
### లాఫెస్ట్ కార్యాక్రమం ప్రారంభించిన మంత్రి వివేక్



హైదరాబాద్,అక్టోబర్13(:న్యాయరంగంలో సాంకేతికత విపరీతంగా పెరిగిందని.. ఇప్పుడు టెక్నాలజీ వాడి న్యాయపరమైన పత్రాలు రాయొచ్చు, అనాలిసిస్ చేయొచ్చని మంత్రి వివేక్ అన్నారు. టెక్నాలజీ తో పాటు హ్యూమానిటీ ఉండాలని.. ఎందుకంటే హ్యూమానిటీ లేకపోతే దీర్ఘకాలం ఏ రంగంలో నిలబడలేమని అన్నారు. బాగ్ లింగంపల్లిలోని అంబేద్కర్ లా కాలేజీలో విద్వత 2025 లా ఫెస్ట్ కి ముఖ్య అతిధిగా మంత్రి వివేక్ వెంకటస్వామి హాజరయ్యారు. అక్టోబర్ 13 నుంచి 16వ తేదీ వరకు జరగనున్న లా ఫెస్టివల్‌ను మంత్రి వివేక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. 1990లలో ఉన్న పరిస్థితులు ఇప్పుడు 2020లలో పూర్తిగా మారిపోయాయని... న్యాయరంగంలో కూడా న్యాయమూర్తుల దృక్పథం, న్యాయవాదుల వైఖరి మారుతోందని అన్నారు. మనం కూడా వాటికి అనుగుణంగా మారాలని అన్నారు. నేను స్వయంగా ఒక ఇండస్ట్రియలిస్ట్ ని.. 5 లక్షల పెట్టుబడితో ప్రారంభించి, 2 వేల కోట్ల వ్యాపారం వరకు తీసుకువచ్చానని అన్నారు. ఇది సాధ్యమైంది కేవలం కష్టపడి, నిజాయితీగా పనిచేయడం వల్లే అని అన్నారు మంత్రి వివేక్. నేను మెడిసిన్ డాక్టర్, ఇండస్టీ గురించి ఏమీ తెలియదు.. అయినా కానీ కామన్ సెన్స్, కష్టపడి పనిచేయాలనే ఆసక్తి వల్లే సాధించ గలిగానని అన్నారు.. ఏ రంగంలోనైనా విజయం కావాలంటే కష్టపడాలని, నిజాయితీగా ఉండాలని, మనుషుల సమస్యలు అర్థం చేసుకోవాలని అన్నారు. అంబేద్కర్ కళాశాల ఈ సారి దేశవ్యాప్తంగా విద్యార్థులను ఆహ్వానిస్తూ ఇలాంటి ఉత్సవం నిర్వహించడం గొప్ప విషయమని... కాకా కేవలం 10వ తరగతి చదివినవారు అయినా, పేదలకు విద్య అందించాలి, అవకాశాలు కల్పించాలి అన్న దృక్పథంతో ఉన్నారని అన్నారు. ఆ దృష్టిని ముందుకు తీసుకెళ్లడం మన బాధ్యత అని అన్నారు మంత్రి వివేక్.ఈ కళాశాల 80 శాతం మార్కులు సాధించిన విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు ఇవ్వడం ఒక గొప్ప ఆలోచన అని... ఇది పోటీని, కృషిని పెంచుతుందని అన్నారు మంత్రి వివేక్. మా కుటుంబం కార్మిక ఉద్యమం నేపథ్యంతో ఉందని... నేను కార్మిక శాఖ మంత్రిగా కొత్త చట్టాలపై పనిచేశానని... ముఖ్యంగా గిగ్ వర్కర్లకు చట్టబద్ధమైన రక్షణ ఉండేలా ఒక చట్టం రాబోతోందని అన్నారు. అలాగే పదేళ్లుగా పెరగని కనీస వేతనాల వ్యవస్థను సరిచేయడం కూడా జరుగుతోందని అన్నారు.

# టిజీఎస్ఇడబ్ల్యూఆర్ఐఎస్ గురుకులాలలో పని చేస్తున్న పార్ట్ టైం లెక్చరర్లు,ఔట్ సోర్సింగ్ టీచర్లకు జీతాలు విడుదల చేయాలి



### గురుకులాలలో సమస్యలు పరిష్కారం చేయాలి, పెండింగ్ కాస్మోటిక్, డైట్ ఛార్జీలు విడుదల చేయాలి. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బయ్యా అభిమన్యు డిమాండ్ చేశారు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/13 అక్టోబర్/ అక్షరం న్యూస్:**
తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకులాలలో పని చేస్తున్న పార్ట్ టైం మరియు ఔట్ సోర్సింగ్ టీచర్లు 4 నెలలుగా జీతాలు పెండింగ్ ఉన్నాయని ఆందోళన చేస్తున్నారు. విద్యాసంస్థలు ప్రారంభం కాగానే గురుకులాలు తెరుచుకోవాలి కానీ జీతాలు రాలేదని ఉపాధ్యాయులు రోడ్డెక్కాల్సిన పరిస్థితి ఏర్పడింది. తక్షణమే పెండింగ్ జీతాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు,గురుకులాలలో ఇప్పటికే ప్రభుత్వం పోస్టులు భర్తీ చేయలేదు.పాఠాలు చెబుతున్న పార్ట్ టైం, ఔట్ సోర్సింగ్ టీచర్లు వేతనాలు విడుదల చేయకపోతే వారి కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఉందని తెలిపారు.ఇప్పటికే ఆధార్ అఫ్ డెట్ అనే పేరుతో అందరికి డైట్ ఛార్జీలు, కాస్మోటిక్ ఛార్జీలు విడుదల చేయడం లేదు. ఇంకా పూర్తి స్థాయిలో పాఠ్యపుస్తకాలు కూడా విడుదల చేయలేదు. ఇలాంటి పరిస్థితుల్లో అణగారిన వర్గాల విద్యార్థులు చదువుకుంటున్న విద్యాసంస్థలను అభివృద్ధి చేయకుండా, వారికి కేటాయించిన బడ్జెట్, నిధులు ఇవ్వకుండా ప్రభుత్వం తాత్సారం చేయడం దుర్మార్గపు చర్య. ఆవేదన వ్యక్తం చేశారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం తక్షణమే ఈ సమస్యలు పరిష్కారం చేసి టీచర్ల,విద్యార్థులు పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తక్షణమే ఉద్యోగుల సమస్యలు పరిష్కారం చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బెస్ట్ అవైలబుల్ స్కీం బకాయిలు తక్షణమే విడుదల చేయాలి,రాష్ట్రంలో బెస్ట్ అవైలబుల్ పాఠశాలలకు రెండేళ్ళుగా బకాయిలు చెల్లించకపోవడంతో విద్యార్థి తల్లిదండ్రులకు పాఠశాలలు లేఖలు రాశారు.దీనివల్ల ఈ పాఠశాలలో చదువుతున్న 23 వేల మంది దళిత విద్యార్థులు,7 వేల మంది గిరిజన విద్యార్థులు చదువు అగమ్యగోచరంగా మారిందని పాఠశాలలకు ఇవ్వాల్సిన 154 కోట్లు బకాయిలు తక్షణమే విడుదల చేసి విద్యార్థులు భవిష్యత్ నష్టపోకుండా చూడాలని ప్రభుత్వం కోరారు.గత 6 నెలలుగా విద్యార్థులు, తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వం స్పందించడం లేదని రాష్ట్రంలో విద్యారంగంలో బకాయిలు, ఫీజులు, అంతా గందరగోళంగా ఉందని రేవంత్ రెడ్డి రివ్యూ చేసి సమస్యలు పరిష్కారం చేయాలని కోరారు. లేకపోతే విద్యార్థి తల్లిదండ్రులు కలుపుకోని ఉద్యమాలు చేస్తామని తెలిపారు.

# అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

### విద్యార్థుల సౌకర్యాలు, పాఠశాల వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/13 అక్టోబర్/ అక్షరం న్యూస్:**
జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ విద్యార్థుల సౌకర్యాలు, పాఠశాల వసతుల అభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఈ క్రమంలో సోమవారం పాత కొత్తగూడెం ప్రాంతంలోని అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించి, విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలు, వసతులు, మద్యాహ్న భోజన వంటశాల, శానిటేషన్ వ్యవస్థలను ప్రత్యక్షంగా పరిశీలించారు.మద్యాహ్న భోజన వంటశాలలో విద్యార్థులకు అందించే ఆహార నాణ్యత, శుభ్రత, మరియు మెనూ వివరాలను కలెక్టర్ ఆరా తీశారు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణలో పోషకాహారం ముఖ్యమైన పాత్ర వహిస్తున్నందున, ప్రతి రోజూ నాణ్యమైన ఆహారం అందేలా చూడాలని సూచించారు. గుడ్లు, కూరగాయలు, పాలు వంటి పోషక పదార్థాలను తప్పక భోజనంలో చేర్చాలని ఆదేశించారు.కలెక్టర్ గుడ్లు వండుతున్నారా? అని ప్రశ్నించినప్పుడు సిబ్బంది, టెండర్ సంస్థ నుండి సరఫరా లభించలేదని తెలిపారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ, జిల్లావ్యాప్తంగా ఉన్న యూఆర్ఎస్ ( యు ఆర్ ఎస్) మరియు కేజీబీవీఎస్ ( కేజీబీవీఎస్) పాఠశాలల్లో కూడా ఇటువంటి సమస్యలు ఉన్నాయో గుర్తించి, తక్షణమే నివేదిక సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యార్థుల ఆహార సరఫరాలో ఎటువంటి అంతరాయం రాకుండా నాణ్యతతో కొనసాగించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.



పాఠశాల పరిధిలోని మరుగుదొడ్లు, స్నానగదులు, హాస్టల్ గదులను కలెక్టర్ పరిశీలించారు. కొన్ని సెప్టిక్ ట్యాంకులు బ్లాక్ అయ్యి ఉన్నాయని సిబ్బంది తెలియజేశారు. వీటి మరమ్మతులు సంబంధిత ఇంజనీరింగ్ అధికారుల ద్వారా వెంటనే చేయాలన్నారు. అదేవిధంగా పాఠశాల ఆవరణలో నిల్వ నీరు ఉన్న ప్రాంతాలను శుభ్రపరచి, దోమల పెరుగుదలను నివారించడానికి సమయానుకూల చర్యలు తీసుకోవాలని సూచించారు.విద్యార్థుల హాజరు, పాఠశాల విద్యార్థుల సంఖ్య, విద్యా ప్రమాణాలు, క్రమశిక్షణ వంటి అంశాలను కలెక్టర్ సవివరంగా తెలుసుకున్నారు. గత సంవత్సరం విద్యార్థులకు ఏకరూప దుస్తులు పంపిణీ చేసినట్లు, ఈ సంవత్సరం కూడా అదే విధంగా పంపిణీ చేయనున్నట్లు అధికారులు వివరించారు.



పాఠశాల భవనం విద్యార్థుల సంఖ్యకు తగినంత కాకపోవడం అంశాన్ని సిబ్బంది వెల్లడించారు. విద్యార్థులు సౌకర్యవంతమైన వాతావరణంలో చదువుకునేలా చూడటం మన అందరి బాధ్యత అని కలెక్టర్ పేర్కొన్నారు. అవసరమైతే పాఠశాలను నూతన భవనంలోకి మార్చడం లేదా కొత్త ప్రదేశంలో కొత్త భవనం నిర్మించడం కోసం చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.పాఠశాల పరిశుభ్రతను మెరుగుపరచడానికి ఎలక్ట్రికల్ క్లీనింగ్ మెషిన్‌ను అందించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. పరిశుభ్రమైన వాతావరణం విద్యార్థుల ఆరోగ్యానికి, నేర్చుకునే ఉత్సాహానికి దోహదపడుతుందని స్పష్టం చేశారు. పాఠశాల పరిశుభ్రతలో ఎటువంటి నిర్లక్ష్యం చోటుచేసుకోరాదని బలంగా సూచించారు.ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట సెక్టోరియల్ అధికారి ఏ. నాగరాజ శేఖర్, ఏఈ రాజమౌళి, పాఠశాల ప్రత్యేక అధికారి రాంబాయి, బోధన సిబ్బంది మరియు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఈటల రాజేందర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బిఆర్ఎస్ నాయకుల పై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు.



**కరీంనగర్/ఇల్లందకుంట/అక్టోబర్ 13/అక్షరం న్యూస్:**
మల్కాజ్ గిరి ఎంపీ బిజెపి నాయకులు ఈటల రాజేందర్ పై గత మూడు రోజుల నుండి బిఆర్ఎస్ నాయకులు వ్యక్తిగతంగా అనుచిత వ్యాఖ్యలు చేస్తూ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఇల్లందకుంట పోలీస్ స్టేషన్ లో దెబ్బట రాజు ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా రాజు మీడియాతో మాట్లాడుతూ గతంలో ఈటల రాజేందర్ హుజరాబాద్ నియోజకవర్గం నుండి రెండుసార్లు మంత్రిగా పనిచేసిన సమయంలో ఆయన అండదండతో రాజకీయ నాయకులుగా గుర్తింపు తెచ్చుకొని ఆర్థికంగా ఎదిగి ఇప్పుడు ఆయన పైన వ్యక్తిగత ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా బిఆర్ఎస్ నాయకులు ఒళ్ళు దగ్గర పెట్టుకొని వ్యక్తిగత ఆరోపణలు మానుకోవాలని హెచ్చరించారు. ఈటల రాజేందర్ 20 ఏళ్లు నియోజకవర్గంలో ఏం అభివృద్ధి చేశారో ఏ గ్రామానికి వెళ్లి అడిగిన ప్రజల చెప్తారని అన్నారు. నియోజకవర్గంలో ఏ కుటుంబానికి ఆపద వచ్చిన ఎలాంటి సమయంలో అయినా వెంటనే స్పందించి వారికి కావాల్సిన సౌకర్యాన్ని ఇప్పటికీ ప్రజలకు అందిస్తున్న ఏకైక నాయకులు ఈటల రాజేందర్ అని అన్నారు. ఫిర్యాదు చేసిన వారిలో మాజీ ఫిషరీస్ చైర్మన్ బోయిని నారాయణ, రేణిగుంట్ల కుమార్, అనిల్, సతీష్ యాదవ్, ఉప్పు దుర్గయ్య, లచ్చయ్య, కొత్త శ్రీనివాస్, రామాంచ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి.. మరొకరికి గాయాలు



**కరీంనగర్/హుజురాబాద్/అక్టోబర్ 13/అక్షరం న్యూస్:**
హుజురాబాద్ మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన గీత కార్మికుడు చింత సమ్మయ్య గౌడ్ (45) రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పోతిరెడ్డి పేట గ్రామానికి చెందిన గీత కార్మికుడు చింత సమ్మయ్య గౌడ్ వెంకట్రావు పల్లి గ్రామ సమీపంలోని తాటి చెట్టు ఎక్కి పని ముగించుకొని తిరిగి ఇంటికి వెళ్తున్న సమయంలో పోతిరెడ్డిపేట శివారులో గల సబ్ స్టేషన్ సమీపంలో వేగంగా ఎదురుగా వచ్చిన ద్విచక్ర వాహనం సమ్మయ్య ద్విచక్ర వాహనాన్ని బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో సమ్మయ్యకు తీవ్ర గాయాలు తగలడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మెట్ పల్లి గ్రానైట్ క్వారీ నుండి వస్తున్న నీరాల రాకేష్ అనే వ్యక్తి నడుపుతున్న ద్విచక్ర వాహనం సమ్మయ్య ద్విచక్రవాహనాన్ని ఢీ కొట్టినట్లు స్థానికులు తెలిపారు. రాకేష్ కు స్వల్ప గాయాలు అయ్యాయి. మృతుడు సమ్మయ్యకు భార్య ముగ్గురు కుమారులు ఉన్నట్లు తెలిపారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని వివరాలను సేకరించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దరఖాస్తు చేస్తున్నట్లు తెలిపారు.

# సంక్రమణ రహిత వ్యాధుల స్క్రీనింగ్ కార్యక్రమాలను సమయంలో పూర్తి చేయాలి

### ఫ్రంట్ లైన్ వర్కర్లు, వైద్యాధికారులతో సమావేశమైన డీఎం.హెచ్.ఓ డా. ఎస్.జయలక్ష్మి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ అక్టోబర్ 13/ అక్షరం న్యూస్**
ప్రోగ్రామ్ ఆఫీసర్స్ మరియు ఫ్రంట్‌లైన్ వర్కర్లతో జిల్లా సమీకృత కార్యాలయంలోని వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయ సమావేశ హాల్లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ ఎస్ జయలక్ష్మి సమావేశమై ఎన్.సి.డి కార్యక్రమాల అమలు, ప్రజారోగ్య అవగాహన మరియు సమయానుసార డేటా ఎంట్రీపై చర్చించారు. ఈసందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ ఎస్ జయలక్ష్మి మాట్లాడుతూ స్క్రీనింగ్ కార్యక్రమాలను సమయానికి నిర్వహించి, ఆన్‌లైన్ డేటాను ఆలస్యం లేకుండా నమోదు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. వి. మధువరణ్ , శ్రీకాంత్ , మరియు ఫ్రంట్‌లైన్ వర్కర్లు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయిలో సత్తా చాటిన జమ్మికుంట విద్యార్థులు

అండర్ 14 బాలికల కబడ్డీ రెండో స్థానంలో నిలిచిన జమ్మికుంట జట్టు.



**కరీంనగర్/జమ్మికుంట/అక్టోబర్ 13/అక్షరం న్యూస్:**
కరీంనగర్ జిల్లాలోని అంబేద్కర్ స్టేడియంలో సోమవారం రోజున ఎస్ జి ఎఫ్ జిల్లాస్థాయి అండర్ 14 బాలికల బాలుర కబడ్డీ పోటీలను నిర్వహించారు. కరీంనగర్ జిల్లాలోని 16 మండలాల జట్లు పాల్గొనగా బాలికల కబడ్డీ తిమ్మాపూర్ మండలం మొదటి స్థానం, జమ్మికుంట మండలం రెండో స్థానంలో నిలిచింది. ఎస్ జి ఎఫ్ సెక్రటరీ కరీంనగర్ జిల్లా వేణుగోపాల్ బహుమతులు ప్రధానం చేశారు. ఇందులో నుండి జోనల్ లెవల్ కు ఎంపికైనా క్రీడాకారులు మంగళవారం రోజు పెద్దపెల్లి జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జోనల్ లెవల్లో జమ్మికుంట నుండి బాలికలు కేజీబీవీ జమ్మికుంట సిహెచ్.లాస్య, జడ్.పి.హెచ్.ఎస్ కోరపల్లి పి.అక్షర, బాలుర కబడ్డీ సెయింట్ థామస్ శ్రావణ్, పాల్గొంటారని ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ శ్రీలత తెలిపారు.రెండో స్థానంలో నిలిచిన బాలికల కబడ్డీ జట్టుకు విద్యార్థులకు ఎంఈఓ హేమలతో శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యాయామ విద్య ఉపాధ్యాయని ఉపాధ్యాయులు వీరన్న, శ్రీలక్ష్మి, శ్రీనివాస్, రేణుక, ప్రేమలత,ఉమా,మంగ,తదితరులు పాల్గొన్నారు.

# ఓటు చోరీని అడ్డుకుందాం ప్రజాస్వామ్యాన్ని రక్షించుకుందాం

## -కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పెద్ది కుమార్



**కరీంనగర్/ఇల్లందకుంట/అక్టోబర్ 13/అక్షరం న్యూస్:**
ఓటు చోరీని అడ్డుకుందాం ప్రజాస్వామ్యాన్ని రక్షించుకుందామని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పెద్ది కుమార్ అన్నారు. సోమవారం రోజున
ఇల్లందకుంట మండల కేంద్రంలో ఏఐసీసీ , పిసిసి , డిసిసి, హుజరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు పిలుపుమేరకు కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో అవగాహన పెంచేందుకు "ఓట్ చోరీ" పేరిట సంతకాల సేకరణ కార్యక్రమం, ప్రదర్శనలు నిర్వహించినట్లు మండల అధ్యక్షులు పెద్ది కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు పవిత్రమైన హక్కు. ప్రజల ఓటుతోనే ప్రభుత్వం ఏర్పడుతుందని,కానీ దేశంలో ఎన్నికల సమయంలో ఓట్లు చోరీ చేయడం, ఓటర్ల జాబితాలో అవకతవకలు జరుగుతున్నాయని అన్నారు.ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ ఓటు చోరీకి వ్యతిరేకంగా పోరాడుతున్నారు. ఓటు చోరీతో దేశాన్ని పాలిస్తున్న బీజేపీ ప్రభుత్వం అప్రజాస్వామిక విధానాలతో దేశ ప్రజలను దయనీయమైన స్థితిలోకి నెడుతుంది.ఇలాంటి చర్యలు ప్రజాస్వామ్యానికి ముప్పు. కాంగ్రెస్ పార్టీ దీన్ని తీవ్రంగా ఖండిస్తోంది. ప్రజల ఓటు విలువను కాపాడే దిశగా మా పార్టీ ఈ అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.
మా లక్ష్యం ప్రతి ఓటరికి తన ఓటు విలువను గుర్తు చేయడం, దాన్ని కాపాడుకోవడం. ప్రజాస్వామ్యం బలపడాలంటే ఎన్నికలు నిష్పాక్షికంగా, పారదర్శకంగా జరగాలి.అందుకే "ఓటు చోరీ ఆపు – ప్రజాస్వామ్యాన్ని రక్షించు" అనే నినాదంతో కాంగ్రెస్ కార్యకర్తలు ఈ అవగాహన సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో కనుమల్ల సంపత్, వంగ రామకృష్ణ, మేష రాజయ్య, గోరుకుంట్ల స్వామి, మరి వీరారెడ్డి, మూడెడ్ల రమేష్, భోగం సాయిరాం, మేకల సురేష్, గుడిశాల పరమేశ్వర్, పెద్ది శివకుమార్, మారేపల్లి ప్రశాంత్, గొడుగు మానస, రేణిగుంట్ల రవీందర్, గూడెపు ఓదెలు, గంగారం మహేష్, భోగం చిరంజీవి, భోగం పృద్వి, జక్కు కుమార్, దంసాని తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు పండించిన ధాన్యాన్ని ఆరబెట్టుకోవడానికి స్థలము కేటాయించాలి

## -కలెక్టరుకు ఇచ్చిన వినతి పత్రములో పేర్కొన్న రగుడు గ్రామ కమిటీ అధ్యక్షుడు బూర యాదగిరి



**రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ అక్టోబర్ 13 (అక్షరం న్యూస్):**
సిరిసిల్ల పట్టణం విలీన గ్రామమైన రగుడు లో రైతులు పండించిన ధాన్యాన్ని ఆరబెట్టుకోవడానికి రెండవ బైపాస్ లోని ఒక వైపు రోడ్డు స్థలాన్ని కేటాయించాలని రగుడు గ్రామ కమిటీ అధ్యక్షుడు బూర యాదగిరి కలెక్టర్ కు ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా బూర యాదగిరి మాట్లాడుతూ రెండవ బైపాస్ లోని రగుడు నుండి వెంకటాపూర్ వరకు నాలుగు వరసలు ఉన్న రోడ్డు ఒకవైపు రోడ్డు పై పండించిన వరి ధాన్యాన్ని ఆరబెట్టుకోవడానికి అనుమతించాలని అన్నారు. రోడ్డుపై ఆరబెట్టడం వలన తొందరగా వరి ధాన్యం ఎండగలవు. వర్షాలు, భారీ వాహనాలు వచ్చిన ఎలాంటి ఇబ్బంది ఉండదని కలెక్టర్ ఇచ్చిన వినతి పత్రములో పేర్కొన్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో బూర నర్సయ్య, గుగ్గిళ్ళ సతీష్, దొంతుల రాజమల్లు, పోచవేని బాలయ్య, కాసర్ల కిషన్ పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




**హనుమకొండ / అక్టోబర్ 13/ అక్షరం న్యూస్ - :**
సమాచార హక్కు చట్టం ఆవిర్భవించి 20 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా జరుగుతున్న వారోత్సవాల్లో భాగంగా హనుమకొండ జిల్లా కేంద్రంలో సమాచార హక్కు రక్షణ చట్టం స్టేట్ వైస్ ప్రెసిడెంట్ చిలువేరు కరుణాకర్ అధ్యక్షతన జరిగిన సభలో సమాచార హక్కు రక్షణ చట్టం స్టేట్ ఆర్గనైజర్ చెట్టబోయిన విద్యాసాగర్ మరియు ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రెసిడెంట్ మహమ్మద్ అమీర్ ఖాన్ హాజరై మాట్లాడుతూ ఈ దేశంలోని ప్రతి పౌరుడికి ప్రభుత్వ పనితీరును ప్రశ్నించే తెలుసుకునే హక్కు ఉంది. ఆ హక్కును చట్టబద్ధం చేసిన శక్తివంతమైన అస్త్రమే సమాచార హక్కు చట్టం 2005. ఈ చట్టం దశాబ్దాల తరబడి సాగిన ప్రజా పోరాటాల ఫలితం, ముఖ్యంగా రాజస్థాన్లో మజూర్ కిసాన్ శక్తి సంఘటన్ నాయకత్వంలో జరిగిన ఉద్యమం దీనికి ఊపిరి పోసింది. మా ఊరు, మా లెక్కలు అనే నినాదం పారదర్శకత ఆవశ్యకతను ప్రపంచానికి చాటింది.చట్టంలోని కీలక సెక్షన్లు:ఆర్టీఐ చట్టం యొక్క బలం దానిలోని కీలక సెక్షన్లలోనే ఉంది.
సెక్షన్ 2(ఎఫ్):సమాచారం అంటే రికార్డులు, పత్రాలు, మెమోలు, ఫైల్ నోటింగ్స్ సహా ఎలక్ట్రానిక్ డేటా అంతా అని విస్తృతంగా నిర్వచిస్తుంది.సెక్షన్
4: ప్రభుత్వ కార్యాలయాలు తమ ముఖ్యమైన వివరాలను స్వచ్ఛందంగా ప్రచురించాలని నిర్దేశిస్తుంది. ఇది అవినీతిని నిరోధించే ప్రధాన సాధనం.
సెక్షన్ 6: ఏ పౌరుడైనా సమాచారం కోరవచ్చని. అందుకు కారణాలు చెప్పాల్సిన అవసరం లేదని స్పష్టం చేస్తుంది.
సెక్షన్ 7: సాధారణ దరఖాస్తును వీలైనంత త్వరగా లేదా 30 రోజుల్లో, జీవ%వ ం%తం లేదా స్వేచ్ఛకు సంబంధించిన సమాచారాన్ని 48 గంటలలో తప్పక అందించాలని గడువును నిర్ణయిస్తుంది.
సెక్షన్ 7(5): పేదలకు సమాచారం ఉచితంగా ఇవ్వాలని చెప్తుంది.
సెక్షన్ 8: దేశ భద్రత, వ్యక్తిగత గోప్యత వంటి కొన్ని మినహాయింపులను ఇస్తుంది. అయితే, ప్రజా ప్రయోజనం ఈ మినహాయింపుల కంటే ముఖ్యమైనదని చట్టం చెబుతుంది.సెక్షన్ 19 (8) బి ప్రకారం కోరిన సమాచారం ఇవ్వకపోవడం, ఇవ్వకుండా అడ్డుకునే ప్రయత్నం చేయడం లాంటి చర్యలు ప్రభుత్వ అధికారులు చేస్తే, అలాంటి చర్యల వల్ల దరఖాస్తుదారుడు ఏ విధంగా అయినా నష్టపోతే ఆ నష్టాన్ని కూడా నష్టపరిహారం రూపంలో ప్రభుత్వం నుండి పొందవచ్చు. సమాచార హక్కు రక్షణ చట్టం 2005 ఉమ్మడి వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో చట్టంపై పౌరులకు అవగాహన కల్పిస్తూ, చట్టం అమలులో నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులకు కోర్టు తీర్పులతో సమాధానం ఇస్తూ, ఈ చట్టం అనేది ప్రభుత్వం మనకు ఇచ్చిన దయ కాదు, మన పౌరుల పోరాట ఫలం అని, ఈ చట్టం మన చేతిలోని శక్తివంతమైన రాజ్యాంగ సాధనం అని ఈ సందర్భంగా గుర్తుచేస్తున్నాను. దీన్ని సమర్థవంతంగా వినియోగించుకోవడం ద్వారానే మనం నిజమైన, జవాబుదారీ ప్రభుత్వాన్ని నిర్మించగలమని, ప్రతి పౌరుడు తన హక్కును తెలుసుకోని, ప్రశ్నించాలని ఈ సందర్భంగా తెలిజేస్తున్నాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# మౌలిక వసతుల కల్పనపై కూనంనేని ప్రేత్యేక దృష్టి

## మరుగుదొడ్లు, బస్ షెల్టర్ల నిర్మాణాలకు రూ.20 లక్షలు మంజూరు

## సుజాతనగర్ కేంద్రంలో చేపట్టనున్న నిర్మాణాలు త్వరితగతిన పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తాం ఎమ్మెల్యే కూనంనేని



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ సుజాతనగర్/13 అక్టోబర్/ అక్షరం న్యూస్:**
నియోజకవర్గ ప్రజలకు కావాల్సిన కనీస మౌలికవసతుల కల్పనపై కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు ప్రేత్యేక దృష్టి సారించారు. వివిధ పథకాల్లో మంజూరైన నిధులతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతుండగా, అనేక అభివృద్ధిపనులు పూర్తయి ప్రజలకు అందుబాటులోకి వచ్చాయి. తాజాగా సుజాతనగర్ మండల కేంద్రంలో మరుగుదొడ్లు, బస్ షెల్టర్, వేపలగడ్డలో మరో బస్ షెల్టర్ నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ సుజాతనగర్ మండల కేంద్రంలో ప్రజల సౌకర్యార్థం మరుగుదొడ్ల నిర్మాణానికి రూ.10లక్షలు, సుజాతనగర్ మండల కేంద్రం, వేపలగడ్డ గ్రామ సెంటర్లో బస్ షెల్టర్ల నిర్మాణానికి రూ.10 లక్షలు మంజూరయ్యాయని తెలిపారు. ఎమ్మెల్యే నిధులతో చేపట్టనున్న ఈ అభివృద్ధి పనులను ప్రారంభించి త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని తెలిపారు. అభివృద్ధి పనులు, ప్రజలకు కావాల్సిన మౌలిక వసతుల కల్పనలో ఎలాంటి వివక్ష ఉండబోదని, నియోజకవర్గంలో ప్రజలకు కావాల్సిన అవసరాలు గుర్తించి ఇప్పటికె ప్రతిపాదనలు సిద్ధం చేసి సంబంధిత శాఖలకు అందించామని తెలిపారు. ప్రాధాన్యతా క్రమంలో అభివృద్ధి పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని తెలిపారు.

# రామవరం కమ్యూనిటీ హాల్ నందు మెరుగైన వసతులు కల్పించాలని

**కొత్తగూడెం ఏరియా జి.ఎం ను కోరిన ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ రజాక్.**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/13 అక్టోబర్/ అక్షరం న్యూస్:**
రామవరం కమ్యూనిటీ హాల్ నందు ఆధునీకరణ పనులు శుభకార్యాలకు అనుగుణంగా నిర్మించడం జరిగింది,కానీ ఇంకా కొన్ని పనులను నిర్మించాల్సిన అవసరం ఉందని ఉద్యోగుల కుటుంబ సభ్యులు కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి. రజాక్ ను కోరడమైనది, రజాక్ కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ శ్రీ శాలెం రాజును కలిసి కమ్యూనిటీ హాల్ సమస్యలపై మాట్లాడడం జరిగింది, ముఖ్యంగా రామవరం కమ్యూనిటీ హాల్ నందు బోరింగ్ కు పంపు మోటార్ ఏర్పాటు చేయాలని అలాగే కమ్యూనిటీ హాల్ నందు ఏ/సీలు బిగించాలి, అలాగే పార్కింగ్ స్థలం కేటాయించి చుట్టూ గోడలు కట్టడం జరిగింది, కానీ ఎగుడుదిగుడు బాగా ఉంది, లెవెల్ చేయించి ఫ్లోరింగ్ చేయించగలరు, కోతుల బెడద ఎక్కువ ఉన్నందున బౌండరీ చుట్టూ వాల్ పై సోలార్ మేష్ ఏర్పాటు చేయాలి, వాష్ బేసిన్ ఏరియాలో ఐరన్ గ్రిల్ ఏర్పాటు చేయాలి, ఎందుకంటే కోతులు రావడానికి అవకాశం ఉంది, ఎంట్రన్స్ నందు రెండవ గేట్



ఏర్పాటు చేయాలి, ఆవులు జంతువులు రాకుండా క్యాటిల్ గార్డ్ ఏర్పాటు చేయాలి, కిచెన్ పక్కన స్టోర్ రూమ్ ఏర్పాటు చేయాలి, డైనింగ్ మరియు కిచెన్ మధ్యలో చిన్న బిట్టు ఫ్లోరింగ్ చేయించాలి, స్టేజ్ ముందు రెండు లైటింగ్ కొరకు టవర్స్ ఏర్పాటు చేయాలి, స్టేజ్ ముందున్న ఓపెన్ ప్లేస్ లో లెవెలింగ్ చేయించి మొత్తం ఫ్లోరింగ్ చేయించాలి, కొత్తగూడెం ఏరియాలో చుట్టుపక్కల ఉన్న కార్మిక కుటుంబాలు కోరుచున్నారు, కొత్తగూడెం ఏరియా ఐఎన్టియుసి ట్రేడ్ యూనియన్ ద్వారా పైన తెలిపిన పనులను త్వరగా పూర్తి చేయించాలని సవినియంగా కోరడమైనది.

# విద్యార్థులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించడం మన అందరి బాధ్యత

## విద్యార్థుల సౌకర్యాలు, పాఠశాల వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

## అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ : జితేష్ వి. పాటిల్

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /కొత్తగూడెం/ అక్టోబర్ 13/అక్షరం న్యూస్**







విద్యార్థుల సౌకర్యాలు, పాఠశాల వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లుజిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు.ఈ క్రమంలో సోమవారం పాత కొత్తగూడెం ప్రాంతంలోని అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించి, విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలు, వసతులు, మద్యాహ్న భోజన వంటశాల, శానిటేషన్ వ్యవస్థలను ప్రత్యక్షంగా పరిశీలించారు. మద్యాహ్న భోజన వంటశాలలో విద్యార్థులకు అందించే ఆహార నాణ్యత, శుభ్రత, మరియు మెనూ వివరాలను కలెక్టర్ ఆరా తీశారు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణలో పోషకాహారం ముఖ్యమైన పాత్ర వహిస్తున్నందున, ప్రతి రోజూ నాణ్యమైన ఆహారం అందేలా చూడాలని సూచించారు. గుడ్లు, కూరగాయలు, పాలు వంటి పోషక పదార్థాలను తప్పక భోజనంలో చేర్చాలని ఆదేశించారు. కలెక్టర్ గుడ్లు వండుతున్నారా.... అని ప్రశ్నించినప్పుడు సిబ్బంది, టెండర్ సంస్థ నుండి సరఫరా లభించలేదని తెలిపారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ, జిల్లావ్యాప్తంగా ఉన్న యూఆర్ఎస్ మరియు కేజీబీవీఎస్ పాఠశాలల్లో కూడా ఇటువంటి సమస్యలు ఉన్నాయో గుర్తించి, తక్షణమే నివేదిక సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యార్థుల ఆహార సరఫరాలో ఎటువంటి అంతరాయం రాకుండా నాణ్యతతో కొనసాగించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. పాఠశాల పరిధిలోని మరుగుదొడ్లు, స్నానగదులు, హాస్టల్ గదులను కలెక్టర్ పరిశీలించారు. కొన్ని సెప్టిక్ ట్యాంకులు బ్లాక్ అయ్యి ఉన్నాయని సిబ్బంది తెలియజేశారు. వీటి మరమ్మతులు సంబంధిత ఇంజనీరింగ్ అధికారుల ద్వారా వెంటనే చేయాలన్నారు. అదేవిధంగా పాఠశాల ఆవరణలో నిల్వ నీరు ఉన్న ప్రాంతాలను శుభ్రపరచి, దోమల పెరుగుదలను నివారించడానికి సమయానుకూల చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థుల హాజరు, పాఠశాల విద్యార్థుల సంఖ్య, విద్యా ప్రమాణాలు, క్రమశిక్షణ వంటి అంశాలను కలెక్టర్ సవివరంగా తెలుసుకున్నారు. గత సంవత్సరం విద్యార్థులకు ఏకరూప దుస్తులు పంపిణీ చేసినట్లు, ఈ సంవత్సరం కూడా అదే విధంగా పంపిణీ చేయనున్నట్లు అధికారులు వివరించారు. పాఠశాల భవనం విద్యార్థుల సంఖ్యకు తగినంత కాకపోవడం అంశాన్ని సిబ్బంది వెల్లడించారు. విద్యార్థులు సౌకర్యవంతమైన వాతావరణంలో చదువుకునేలా చూడటం మన అందరి బాధ్యత అని కలెక్టర్ పేర్కొన్నారు. అవసరమైతే పాఠశాలను నూతన భవనంలోకి మార్చడం లేదా కొత్త ప్రదేశంలో కొత్త భవనం నిర్మించడం కోసం చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.

పాఠశాల పరిశుభ్రతను మెరుగుపరచడానికి ఎలక్ట్రికల్ క్లీనింగ్ మెషిన్‌ను అందించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. పరిశుభ్రమైన వాతావరణం విద్యార్థుల ఆరోగ్యానికి, నేర్చుకునే ఉత్సాహానికి దోహదపడుతుందని స్పష్టం చేశారు. పాఠశాల పరిశుభ్రతలో ఎటువంటి నిర్లక్ష్యం చోటుచేసుకోరాదని బలంగా సూచించారు.

ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట సెక్టోరియల్ అధికారి ఏ. నాగరాజ శేఖర్, ఏఈ రాజమౌళి, పాఠశాల ప్రత్యేక అధికారి రాంబాయి, బోధన సిబ్బంది మరియు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# భారీగా నిషేధిత గంజాయినీ స్వాధీనం చేసుకున్న సుజాతనగర్ పోలీసులు

## ్స్వాధీనం చేసుకున్న గంజాయి..499 కేజీలు దాని విలువ 2,50,00,000

## సుజాతనగర్ ఎస్సై రమాదేవి సిబ్బందినీ అభినందించిన జిల్లా ఎస్పీ : రోహిత్ రాజు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ సుజాతనగర్/ అక్టోబర్ 13 /అక్షరం న్యూస్**



భద్రాచలం నుంచి జైపూర్ కు అక్రమంగా రవాణా అవుతున్న 499 కేజీల ప్రభుత్వ నిషేధిత గంజాయినీ చాకచక్యంగా సుజాతనగర్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సోమవారం ఉదయం మహారాష్ట్ర మరియు కర్ణాటక చెందిన ఇద్దరు వ్యక్తులు లారీ కంటైనర్లో ప్రభుత్వ నిషేధిత గంజాయిని భద్రాచలం నుండి కొత్తగూడెం ,ఖమ్మం మీదుగా రాజస్థాన్లోని జైపూర్ కి అక్రమ రవాణా చేస్తున్నారని నమ్మదగిన సమాచారం మేరకు సిసిఎస్ పోలీసులు మరియు సుజాతనగర్ ఎస్సై రమాదేవి తన సిబ్బందితో కలిసి సంయుక్తంగా సుజాతనగర్ మండలం, వేపలగడ్డ గ్రామంలో ఉన్న అన్నపూర్ణ బేకరీ వద్ద వాహన తనిఖీలు చేపట్టగా కె.ఎ 38ఎ 6754 అను నంబరు గల ఒక అశోక్ లేలాండ్ లారీ కంటైనర్ కొత్తగూడెం నుండి ఖమ్మం వైపుగా వస్తుండగా సుజాతనగర్ పోలీసులు ఉదయం సుమారుగా 8.00 గంటల సమయంలో అట్టి కంటైనర్ లారీని ఆపి ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకోవడమైనది. ఆనంతరం కంటైనర్ ను తనిఖీ చేయగా అందులో 96ప్యాకెట్లలో ప్రభుత్వ నిషేదిత గంజాయినీ గుర్తించడం జరిగినది. 96 ప్యాకెట్లలో సుమారుగా 2,50,00,000/-రూపాయల విలువ గల 499 కేజీల ప్రభుత్వ నిషేధిత గంజాయిని స్వాధీనం చేసుకోవడమైనది. పట్టుబడిన ఈ ఇద్దరు నిందితులతో పాటు ఇట్టి గంజాయిని విక్రయించిన మరియు కొనుగోలు చేసిన వ్యక్తులపై కూడా కేసు నమోదు చేయడం జరిగినది. 96 ప్యాకెట్లలో సుమారుగా 250,00,000/- రూపాయల విలువ గల 199 కేజీల ప్రభుత్వ నిషేధిత గంజాయిని రవాణా చేస్తున్న అశోక్ లేలాండ్ కంటైనర్ లారీ మరియు రెండు సెల్ఫోన్లను స్వాధీనం చేసుకోవడమైనది. ఇట్టి గంజాయిని మరియు నేరస్తులను పట్టుకోవడంలో సహకరించిన సిసిఎస్ సి.ఐ రమాకాంత్ , ఎస్సైలు ప్రవీణ్, రామారావు మరియు వారి సిబ్బందిని, సుజాతనగర్ ఎస్.ఐ రమాదేవి ని వారి సిబ్బందిని మరియు ఈ కేసు విచారణాధికారి సిఐ ఆర్. వెంకటేశ్వర్లు వారి సిబ్బందిని కేసు పర్యవేక్షణ అధికారి డిఎస్పీ అబ్దుల్ రెహమాన్ ను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ప్రత్యేకంగా అభినందించారు.





# అఫ్ఘాన్ మంత్రి ప్రెస్‌మీట్‌లో మహిళా జర్నలిస్టులు



విలేకరుల సమావేశానికి మహిళా జర్నలిస్టులను ఆహ్వానించకపోవడంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తడంతో అఫ్గాన్ విదేశాంగమంత్రి అమీర్ ఖాన్ ముత్తాఖీ దిద్దుబాటు చర్యలు చేపట్టారు.విలేకరుల సమావేశానికి మహిళా జర్నలిస్టులను ఆహ్వానించకపోవడంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తడంతో అఫ్గాన్ విదేశాంగమంత్రి అమీర్ ఖాన్ ముత్తాఖీ దిద్దుబాటు చర్యలు చేపట్టారు. తాజాగా స్త్రీ, పురుష జర్నలిస్టులందరినీ ఆహ్వానించి ఆదివారం ఢిల్లీలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. శుక్రవారం నాటి విలేకరుల సమావేశానికి మహిళా జర్నలిస్టులను ఆహ్వానించకపోవడం ఉద్దేశ పూర్వకంగా చేసినది కాదని, అది సాంకేతికంగా జరిగిందని వివరణ ఇచ్చారు. 'కొందరు నిర్దిష్ట జర్నలిస్టులతో ప్రెస్‌మీట్ నిర్వహించాలని మా రాయబార కార్యాలయ అధికారులు భావించారు. చాలా తక్కువ సమయం ఉండటం వల్లే కొద్దిమంది విలేకరులనే ఆహ్వానించాం. అది సాంకేతికంగా జరిగింది. అందులో ఉద్దేశపూర్వకం ఏమీ లేదు. మహిళలైనా, పురుషులైనా.. ఏ ఒక్కరి హక్కునూ నిరాకరించ`కూడదు' అని ముత్తాఖీ పేర్కొన్నారు. శుక్రవారం భారత విదే శాంగ మంత్రి ఎస్.జైశంకర్‌తో ద్వైపాక్షిక చర్చలు జరిపిన ముత్తా ఖీ అదే రోజు ఢిల్లీలోని అఫ్ఘాన్ రాయబార కార్యాలయంలో విలేక`రుల సమావేశాన్ని నిర్వహించారు. ఆ సమావేశానికి మహిళా జర్నలిస్టులను ఆహ్వానించకపోవడంపై ప్రతిపక్షాలు మండిప`డ్డాయి. కాగా, జైశంకర్‌తో తాను జరిపిన ద్వైపాక్షిక చర్చల గురించి తాజా విలేకరుల సమావేశంలో ముత్తాఖీ వివరించారు. అఫ్ఘానిస్థాన్‌లో నిలిచిపోయిన అభివృద్ధి ప్రాజెక్టులను పునఃప్రారంభించేందుకు ఇరుపక్షాలూ అంగీకరించినట్టు చెప్పారు. త్వరలో అఫ్ఘాన్ నుంచి దౌత్య బృందం ఢిల్లీకి రానుందని తెలిపారు. అలాగే, అమృత్‌సర్ నుంచి అఫ్ఘాన్‌కు త్వరలోనే విమానాలు నడవనున్నట్టు తెలిపారు. భారత్-అఫ్ఘానిస్థాన్ సంయుక్త ప్రకటనలోని అంశాలపై పాకిస్థాన్ తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేసింది. ఇస్లామాబాద్‌లోని అఫ్గాన్ రాయబారికి తన అభ్యంతరాలను తెలియజేసింది. సంయుక్త ప్రకటనలో జమ్మూకశ్మీర్‌ను ప్రస్తావించడంపై పాకిస్థాన్ మండిపడింది. 'జమ్మూకశ్మీర్‌ను భారత భూభాగంగా పేర్కొనడం ఐరాస భద్రతామండలి తీర్మానాలను తీవ్రంగా ఉల్లంఘించడమే' అని పేర్కొంది. ఉగ్రవాదాన్ని పాక్ అంతర్భాగంగా ముత్తాఖీ పేర్కొనడాన్నీ తోసిపుచ్చింది.

# ప్రపంచంలోనే అతిపెద్ద బంగారు గని..

## ఎక్కడుందో తెలుసా?



ప్రస్తుతం బంగారం ధర సామాన్యులకు అందనంత దూరంలో ఉంది. 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.1.25 లక్షలు దాటింది. కేవలం ఈ ఒక్క సంవత్సరంలోనే దాదాపు 50 శాతం ధర పెరిగింది. ఇదే సమయంలో కొందరికి విచిత్రమైన ప్రశ్నలు వస్తున్నాయి. అలాంటి వాటిల్లో ప్రపంచంలో అత్యధిక బంగారం ఎక్కడ ఉంది?. బంగారం..ఈ పేరు వింటేనే చాలా మందిలో వైబ్రేషన్లు వస్తాయి. కారణంగా దానిపై వారికి ఉండే మక్కువ. ముఖ్యంగా మహిళలు బంగారం పేరు వినగానే అటెన్షన్ అవుతుంటారు. పసిడిని కొనేందుకు ఎంతో ఆసక్తి చూపిస్తుంటారు. ఇది ఇలా ఉంటే..ప్రస్తుతం బంగారం ధర సామాన్యులకు అందనంత దూరంలో ఉంది. 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.1.25 లక్షలు దాటింది. కేవలం ఈ ఒక్క సంవత్సరంలోనే దాదాపు 50 శాతం ధర పెరిగింది. ఇదే సమయంలో కొందరికి విచిత్రమైన ప్రశ్నలు వస్తున్నాయి. అలాంటి వాటిల్లో ప్రపంచంలో అత్యధిక బంగారం ఎక్కడ ఉంది?. ఏ దేశంలో ఎక్కువ ఉత్పత్తి అవుతుంది? అనే ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి. అయితే ఆ దేశం ఏంటి, అక్కడ ఏడాదికి ఎంత బంగారాన్ని వెలికి తీస్తారో తెలిస్తే నిజంగా ఆశ్చర్యపోతారు. మరి.. ఆ వివరాలు ఇప్పుడు చూద్దాం.. ప్రపంచంలో అతి పెద్ద బంగారు గని పేరు నెవాడా గోల్డ్ మైన్( . ఇది అమెరికా లోని నెవాడా రాష్ట్రంలో ఉంది. ఈ గనిలో ఏటా టన్నుల కొద్ది గోల్డ్ ను వెలికి తీస్తుంటారు. భూమిపైనే అతిపెద్ద బంగారు గనిగా ఈ ప్రాంతం ప్రసిద్ధి చెందింది. ఈ బంగారు గనిని బారిక్ గోల్డ్, న్యూమెంట్ కార్పొరేషన్ అనే సంస్థలు కలిపి నడుపుతున్నాయి. ఈ గనిలో ఏటా సుమారు వంద టన్నులు అంటే లక్ష కిలోల గోల్డ్ ను బయటకు తీస్తున్నారు. ప్రస్తుతం భూమిపై వినియోగంలో ఉన్న అతిపెద్ద బంగారు గని ఇదేనని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. అగ్రరాజ్యమైన అమెరికా( ఆర్థిక వ్యవస్థకు ఈ బంగారు గని ఒక అక్షయపాత్రలా ఉపయోగపడుతుంది. ప్రస్తుతానికి వరల్డ్ లో ఎక్కువ గోల్డ్( రిజర్వ్ ఉన్న దేశం కూడా యూఎస్ఏ కావడం గమన్హారం. అంతాల అమెరికా బంగారాన్ని రిజర్వ్ చేయడానికి ఈ గని కూడా ఒక కారణం అక్కడి మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. ఇక పోతే మనదేశంలో కూడా బంగారు గనులు ఉన్నాయి. అయితే వాటి నుంచి లభించే బంగారం చాలా తక్కువ. ఇక్కడ బంగారు ఉత్పత్తికి అయ్యే ఖర్చు చాలా ఎక్కువగా ఉంటుంది. కాబట్టి మనం బంగారం ఇతర దేశాల నుంచే ఎక్కువగా దిగుమతి చేసుకుంటున్నాం.




టోరజా జాతి వారు శవాలను మమ్మీలుగా మార్చి ఇంట్లోనే దాచుకుంటారు. వారు ఇంకా బతికే ఉన్నట్లు భావిస్తారు. శవాలతో అప్పుడప్పుడు మాట్లాడతారు. వారి కోసం కొంత ఆహారాన్ని పక్కకు తీసిపెడతారు. 'స్వతంత్ర దేశంలో చావు కూడా పండగే బ్రదర్' అని ఆకలి రాజ్యం సినిమాలో ఓ పాట ఉంది. దేశంలోని చాలా ప్రాంతాల్లో చావును కూడా ఓ పండుగలా సెలెబ్రేట్ చేస్తారు. అత్యంత ఘనంగా అంత్యక్రియలు నిర్వహిస్తారు. ఇండోనేషియాలోని టోరజా జాతిలో కూడా ఇదే సంప్రదాయం ఉంది. చనిపోయిన వారి అంత్యక్రియలు అత్యంత ఘనంగా చేయటం అన్నది వందల ఏళు ్గా వస్తోంది. అయితే, ఈ జాతి వారు చాలా పేద వారు. అయినా కూడా అత్యంత ఘనంగా చనిపోయిన రక్త సంబంధీకుల అంత్యక్రియలు చేస్తారు. ఇందుకోసం లక్షల నుంచి కోట్ల రూపాయలు ఖర్చు చేస్తారు. అంత్యక్రియల కోసం తమ జీవిత కాలం దాచిన డబ్బుల్ని కూడా వాడతారు. అంత్యక్రియలకు డబ్బులు లేకపోతే శవాలను మమ్మీలుగా మార్చి ఇంట్లోనే దాచుకుంటారు. వారు ఇంకా బతికే ఉన్నట్లు భావిస్తారు. శవాలతో అప్పుడప్పుడు మాట్లాడతారు. వారి కోసం కొంత ఆహారాన్ని పక్కకు తీసిపెడతారు. ప్రతీ రెండు సంవత్సరాలకు ఒకసారి కొత్త బట్టలు వేస్తారు. ఆ శవాలను తమ కొత్త తరాల వారికి పరిచయం చేస్తారు. కొన్నిసార్లు ఖర్చును తగ్గించుకోవడానికి కూడా చనిపోయిన వారిని మమ్మీలుగా మారుస్తుంటారు. ఇంట్లో వేరే వ్యక్తి చనిపోతే ఇద్దరికీ కలిపి ఒకేసారి అంత్యక్రియలు చేస్తారు. సాధారణంగా ఈ జాతిలో అంత్యక్రియలు ఐదు రోజుల పాటు ఘనంగా జరుగుతాయి. పెద్ద ఎత్తున అతిథుల్ని పిలుస్తారు. వారికి మాంసాహారం పెడతారు. చనిపోయిన వారి కోసం ఓ గుడిసె కట్టిస్తారు. అందులోనే అంత్యక్రియలు చేస్తారు.

# డిజిటల్ గోల్డ్ లాగా డిజిటల్ సిల్వర్ కొంటారా? ప్రాసెస్ సింపుల్!




బంగారంతోపాటు వెండి ధరలు కూడా ఆకాశాన్ని తాకుతున్నాయి. అయితే రాబర్ట్ కియోసాకి లాంటి ఆర్థిక నిపుణులు భవిష్యత్తులో వెండి ధరలు మరింత పెరుగుతాయని, బంగారం కంటే వెండిలోనే ఎక్కువ ఇన్వెస్ట్ చేయమని సలహా ఇస్తున్నారు. మరి వెండిలో వెండిలో ఇన్వెస్ట్ చేయడం ఎలా? ఇప్పుడు తెలుసుకుందాం. డిజిటల్ గోల్డ్ లాగానే డిజిటల్ సిల్వర్ ను కూడా కొనుగోలు చేయొచ్చు. ఫ్యూచర్ లో పెరిగే వెండి ధరల ద్వారా మీరు లాభపడాలి అనుకుంటే ఇలాంటి డిజిటల్ ఇన్వెస్ట్ మెంట్స్ బెటర్ ఆప్షన్ అని నిపుణులు సూచిస్తున్నారు. అయితే డిజిటల్ సిల్వట్ లో ఇన్వెస్ట్ చేయడం చాలా సింపుల్. ఇంట్లో కూర్చొని కూడా వెండిని కొనుగోలు చేయవచ్చు. డిజిటల్ సిల్వర్ లో పెట్టుబడి పెట్టడానికి మీరు సిల్వర్ ఈటీఎఫ్( లను కొనుగోలు చేయాల్సి ఉంటుంది. అదెలాగంటే.. ప్రాసెస్ ఇదే..సిల్వర్ ఈటీఎఫ్ అంటే సిల్వర్ ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్. ఇది ఒక రకమైన మ్యూచువల్ ఫండ్ లాంటిది. దీని వాల్యూ వెండి ధరలు అనుగుణంగా మారుతుంది. సిల్వర్ కొనుగోలు చేయడం కోసం మీరు సింపుల్ గా ఏదైనా ట్రస్టెడ్ మ్యూచువల్ ఫండ్ యాప్ ను ఇన్ స్టాల్ చేసుకోండి. అక్కడ మ్యూచువల్ ఫండ్స్ విభాగంలోకి వెళ్లి సెర్చ్ బార్ లో సిల్వర్ ఈటీఎఫ్ అని టైప్ చేయండి. అక్కడ నిప్పాన్ ఇండియా సిల్వర్ ఈటీఎఫ్, హెచ్ డీఎఫ్ సీ సిల్వర్ ఈటీఎఫ్, కొటక్ సిల్వర్ ఈటీఎఫ్.. ఇలా పలు కంపెనీల ఈటీఎఫ్ లు కనిపిస్తాయి. వాటిలో మీకు నచ్చిన దాన్ని సెలక్ట్ చేసుకుని మీకు నచ్చినంత అమౌంట్ తో ఇన్వెస్ట్ చేయొచ్చు. రేటుని బట్టి మీకు యూనిట్స్ ఇవ్వబడతాయి. సిల్వర్ ఈటీఎఫ్ లు వెండి విలువను బట్టి మారుతుంటాయి. వెండి ధర పెరిగినప్పుడు లేదా తగ్గినప్పుడు ఫండ్ రేటు కూడా మారుతుంటుంది. ఇక ఈటీఎఫ్ ద్వారా వెండిలో ఇన్వెస్ట్ చేస్తే మీరు స్వచ్ఛమైన వెండిలో ఇన్వెస్ట్ చేసినట్టే. లాంగ్ టర్మ్ లో లాభాలు కోరుకునే వాళ్లు ఓపికగా ఎదురుచూస్తే.. రాబోయే నాలుగైదు ఏళ్లలో వెండి ధరలు పెరిగినప్పుడు వాటిని తిరిగి అమ్మేసుకోవచ్చు. లేదా మరిన్ని ఏండ్లు ఉంచుకోవచ్చు.

# బిజినెస్

## ఇదేందయ్యా ఇదీ.. మరీ ఇంత తక్కువనా..




విమానం ఎక్కాలనే మీ కల నిజం చేసుకోవడానికి ఇది మంచి సమయం. దీపావళి సందర్భంగా ఇండిగో ఎయిర్‌లైన్స్ అదిరిపోయే ఫ్లయింగ్ కనెక్షన్స్ సేల్ ఆఫర్‌ను ప్రకటించింది. ఈ స్పెషల్ సేల్‌లో దేశీయ, అంతర్జాతీయ విమాన టిక్కెట్ల రేట్లు కేవలం రూ. 2,390 నుంచే మొదలవుతున్నాయి. ఈ ఆఫర్ అక్టోబర్ 17 వరకు మాత్రమే అందుబాటులో ఉంటుంది. ఫ్లైట్ ఎక్కాలని ఎవరికి ఉండదు.. జీవితంలో ఒక్కసారైనా విమానం ఎక్కాలనేది చాలా మంది కల. కొంతమంది ఆర్థిక ఇబ్బందులతో వెనకడుగు వేస్తుంటారు. అయితే ఇప్పుడు అతి తక్కువ ధరకే ఫ్లైట్‌లో వెళ్లొచ్చు. దీపావళి పండుగ సందర్భంగా ప్రయాణికుల కోసం ఇండిగో ఎయిర్‌లైన్స్ బంపర్ ఆఫర్‌ను ప్రకటించింది. ఫ్లయింగ్ కనెక్షన్స్ సేల్ పేరుతో స్పెషల్ డిస్కౌంట్ ఆఫర్‌ను తీసుకొచ్చింది. ఈ సేల్‌లో దేశీయ, అంతర్జాతీయ విమాన టిక్కెట్లను అతి తక్కువ ధరకే బుక్ చేసుకునే అద్భుత అవకాశం లభిస్తుంది. ఈ ప్రత్యేక సేల్ అక్టోబర్ 13న ప్రారంభమై అక్టోబర్ 17 వరకు కొనసాగుతుంది. ఈ ఆఫర్‌లో బుక్ చేసుకున్న టిక్కెట్లపై నవంబర్ 1, మార్చి 31, 2026 మధ్య ప్రయాణించవచ్చు. దేశీయ టిక్కెట్ రేట్లు కేవలం రూ.2,390 నుండి ప్రారంభమవుతుండగా.. అంతర్జాతీయ ఫ్లైట్ టిక్కెట్లు కేవలం రూ.8,990 నుంచి అందుబాటులో ఉంటాయి. ఇండిగో దాదాపు 90 దేశీయ, 40 కి పైగా అంతర్జాతీయ నగరాలను అనుసంధానించే 8,000కి పైగా మార్గాల్లో ఈ ఆఫర్‌ను అందిస్తోంది. ఈ ఆఫర్ ఇండిగో నిర్వహించే విమానాలకు మాత్రమే వర్తిస్తుంది. కోడ్‌షేర్ లేదా డైరెక్ట్ విమానాలకు కాదు. టిక్కెట్ బుకింగ్‌లు పరిమిత సంఖ్యలో మాత్రమే అందుబాటులో ఉంటాయి. ఈ ఆఫర్‌ను ఇతర ఇండిగో ప్రమోషన్‌లు లేదా డిస్కౌంట్‌లతో కలపడానికి వీలు లేదు. బుకింగ్ చేసుకున్న టిక్కెట్లను మార్చుకోవడం లేదా తిరిగి చెల్లించడం సాధ్యం కాదు. మార్పులు చేయాలంటే ఇండిగో నిబంధనల ప్రకారం అదనపు ఛార్జీలు కట్టాల్సి ఉంటుంది. అంతేకాకుండా ఈ ఆఫర్ గ్రూప్ బుకింగ్‌లకు వర్తించదు. సాధారణంగా పండుగల సమయంలో విమాన టిక్కెట్ల ధరలు పెరుగుతాయి. ఈ సమయంలో ఇండిగో అందించే ఈ ఆఫర్ ప్రయాణికులకు తక్కువ ఖర్చుతో ఎక్కువ గమ్యస్థానాలకు ప్రయాణించే అవకాశాన్ని కల్పిస్తోంది

# మీ ఇంట్లో వైఫై ఉందా? మిగిలిన డేటాను ప్రభుత్వానికి అమ్మి డబ్బు సంపాదించొచ్చు! ప్రాసెస్ సింపుల్!




ఈ రోజుల్లో ప్రతి ఒక్కరి ఇంట్లో వైఫై కనెక్షన్ ఉంటుంది. అయితే వైఫైలో లభించే డేటా లిమిట్ ని ఎవరూ పూర్తిగా ఉపయోగించుకోరు. చాలా డేటా వేస్ట్ అయిపోతుంటుంది. అయితే ఇలా మిగిలిపోయే డేటాని ప్రభుత్వానికి అమ్మొచ్చని మీకు తెలుసా? దీనికై ప్రత్యేకంగా ఒక పథకం ఉంది. ఆ వివరాలన్నీ ఇప్పుడు తెలుసుకుందాం. ప్రస్తుతం ఇంటర్నెట్ అవసరం బాగా పెరిగిపోయింది. ప్రతి చిన్న పనికీ ఇంటర్నెట్ కావాల్సి వస్తుంది. అయితే ఇప్పటికీ ఇంటర్నెట్ యాక్సెస్ లేని వాళ్లు కూడా చాలామంది ఉన్నారు. ఇలాంటి వాళ్లకు చేయూతనివ్వడం కోసం ప్రభుత్వం పీఎంవాణి అనే పథకాన్ని తీసుకొచ్చింది. ఈ పథకం ద్వారా మీ వైఫైను ఇతరులకు షేర్ చేస్తూ డబ్బు సంపాదించొచ్చు. పీఎం వాణి పథకం ద్వారా వైఫై యూజర్లు వారి వై-ఫై నెట్‌వర్క్‌ను ఇతర ప్రజల కోసం షేర్ చేయడం ద్వారా ఆదాయం పొందొచ్చు. మీ ఇల్లు లేదా దుకాణంలో వై-ఫై ఇంటర్నెట్ కనెక్షన్ ఉంటే.. మీరు దాన్ని ప్రభుత్వ రిజిస్టర్ సిస్టమ్‌తో కనెక్ట్ చేసుకోవాలి. తద్వారా మీ డేటాను అమ్ముకోవచ్చు. డిజిటల్ ఇండియా మిషన్ లో భాగంగా టెలికాం శాఖ ఈ పథకాన్ని దేశవ్యాప్తంగా ప్రారంభించింది. మీకు ఒక రౌటర్, ఇంటర్నెట్ కనెక్షన్ ఉంటే.. పబ్లిక్ డేటా ఆఫీస్ కింద మీ డీటెయిల్స్ ను ప్రభుత్వ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలి. ఆ తర్వాత మీ నెట్‌వర్క్ పబ్లిక్ వై-ఫైగా యాక్టివేట్ అవుతుంది. తద్వారా సాధారణ ప్రజలు మీ నెట్‌వర్క్‌కు కనెక్ట్ అవుతారు. అలా మీ డేటే యూసేజ్ ను బట్టి మీకు కమీషన్ లభిస్తుంది. రిజిస్ట్రేషన్ ఇలా..మీరు ఈ పథకంలో జాయిన్ అవ్వాలి అనుకుంటే యాప్‌లో పబ్లిక్ డేటా ఆఫీస్‌గా దరఖాస్తు చేసుకోవాలి. ఆ తర్వాత మీకు ఐడీ వస్తుంది. తర్వాత మీరు మీ వై-ఫై రౌటర్‌ను నమోదు చేసి, నెట్‌వర్క్‌ను పబ్లిక్ గా లైవ్ చేయాలి. దీనికి ఎలాంటి లైసెన్స్ అవసరం లేదు. ఇది ఒక పబ్లిక్ సర్వీస్ లా పరిగణిస్తారు. దానికై ప్రభుత్వం మీకు కమీషన్ రూపంలో కొంత ఆదాయాన్ని ఇస్తుంది.

# ఆరోగ్యం- మహాభాగ్యం

## సగ్గు బియ్యంతో చాలా లాభాలున్నాయ్..



సగ్గు బియ్యం కండరాలు బలపడటానికి కూడా ఉపయోగపతాయి. విటమిన్ %ఖ% ఉండటంవల్ల మెదడు పనితీరు మెరుగుపడుతుంది. ముఖ్యంగా వ్యాధిబారిన పడ్డవారు లేదంటే, వ్యాయామం చేసిన తరువాత తీసుకుంటే అద్భుత ఫలితాన్నిస్తుంది. సగ్గు బియ్యం నీటిని బాగా గ్రహిస్తుంది. ఇది శరీరాన్ని హైడ్రేట్ చేయడానికి సహాయపడుతుంది. సగ్గు బియ్యం, లేదా సబుదానా అనేది ఆరోగ్యకరమైన, అనేక ప్రయోజనాలు కలిగిన అతి ముఖ్యమైన ఆహార పదార్థం. ఇది చాలా రకాల వంటకాలలో ఉపయోగించవచ్చు. ఎలా తీసుకున్న కూడా ఆరోగ్యానికి బోలెడన్నీ ప్రయోజనాలను అందిస్తుంది. అనేది అనేక భారతీయ వంటకాలలో ప్రధాన పదార్థం. ఇది తాటి చెట్టు నుండి తీసిన రసాన్ని పిండి చేసి తయారు చేస్తారు. ఇది చాలా సులభంగా జీర్ణమవుతుంది. అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. ఆహారంలో సగ్గుబియ్యం తీసుకోవటం వల్ల కలిగే లాభాలేంటో ఇక్కడ తెలుసుకుందాం.. సగ్గు బియ్యంలో శరీరానికి చలువ చేసే లక్షణాలున్నాయి పుష్కలంగా ఉన్నాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. వీటిని పాలు, చక్కెర పోసి పాయసంలా వండుకుని తింటే శరీరానికి చలువ చేస్తుంది. ఎండలో తిరిగే వారు ఈ సగ్గుబియ్యం పాయసం తీసుకుంటే వడదెబ్బకు గురికాకుండా కాపాడుతుంది.

సగ్గుబియ్యం తిసుకుంటే తక్షణమే శక్తి లభిస్తుంది. ఊబకాయం ఉన్నవాళ్లు ఈ సగ్గుబియ్యం తీసుకోవడంవల్ల శరీరంలో కొవ్వు కరుగుతుంది. శరీరంలోని కొలెస్టరాల్ స్థాయిలు సమతాస్థితిలో ఉంటాయి. అందువల్ల ఆరోగ్యంగా ఉండటమేగాక బరువు కూడా తగ్గుతారు. జీర్ణ సమస్యలు ఉన్నవాళ్లు సగ్గు బియ్యం తింటే ఆ సమస్యల నుంచి క్రమంగా బయట పడవచ్చు. అంతేకాదు, సగ్గు బియ్యం ఫైబర్‌కు మంచి మూలం. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది మలబద్ధకాన్ని నివారిస్తుంది. గ్యాస్ ప్రాబ్లమ్స్, బ్లోటింగ్ వంటి సమస్యలకు కూడా సగ్గు బియ్యంతో పరిష్కారం లభిస్తుంది. విరేచనాలతో ఇబ్బంది పడుతున్న వారికి కూడా సగ్గుబియ్యం దివ్యౌషధంగా పనిచేస్తుంది. విరేచనాల సమయంలో సగ్గు బియ్యం తీసుకుంటే తక్షణమే ఫలితం కనిపిస్తుంది. ఇది శరీరానికి తక్షణ శక్తిని అందిస్తుంది. జ్వరం, విరేచనాలు, ఇతర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నప్పుడు సగ్గుబియ్యాన్ని జావ రూపంలో తీసుకుంటే ఉపశమనం కలుగుతుంది. సగ్గు బియ్యం కండరాలు బలపడటానికి కూడా ఉపయోగపతాయి. విటమిన్ %ఖ% ఉండటంవల్ల మెదడు పనితీరు మెరుగుపడుతుంది. ముఖ్యంగా వ్యాధిబారిన పడ్డవారు లేదంటే, వ్యాయామం చేసిన తరువాత తీసుకుంటే అద్భుత ఫలితాన్నిస్తుంది. సగ్గు బియ్యం నీటిని బాగా గ్రహిస్తుంది. ఇది శరీరాన్ని హైడ్రేట్ చేయడానికి సహాయపడుతుంది. ఇది కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది, ఇది గుండె ఆరోగ్యానికి మంచిది. సగ్గు బియ్యం గర్భిణీలకు, పిల్లలకు అవసరమైన ఫోలిక్ యాసిడ్ ఇతర ముఖ్యమైన విటమిన్లను అందిస్తుంది. ఇది చర్మాన్ని మెరుగుపరచడానికి ముడతలు ఏర్పడకుండా నిరోధించడానికి సహాయపడుతుంది.

## ఒక వ్యక్తి రోజుకు ఎన్ని సార్లు తినాలి.. తక్కువ తింటే ఏమవుతుంది..?

ఆరోగ్యంగా ఉండాలంటే రోజుకి ఎన్నిసార్లు తినాలి..? కొందరు ఒకసారి తింటే ఇంకొందరు మూడు, నాలుగుసార్లు తింటారు. రోజుకు ఒక్కసారి తింటే బరువు తగ్గుతారా..? మరి చిన్న చిన్న మీల్స్‌గా నాలుగైదు సార్లు తినే పద్ధతి నిజంగానే బెస్టా..? దీనిపై అసలు ఆరోగ్య నిపుణులు ఏమంటున్నార..? అనేది ఈ స్టోరీలో తెలుసుకుందాం.. హెల్దీగా ఉండాలంటే మంచి ఫుడ్ తినాలి.. ఇది అందరికీ తెలిసిందే.. ఇక్కడి వరకు బాగానే ఉంది.. అయితే రోజుకు ఎన్నిసార్లు భోజనం చేయాలి అనే విషయంలో మాత్రం చాలామందికి సందేహాలు ఉంటాయి. కొందరు రోజుకు ఒక్కసారి తింటే, మరికొందరు రెండు, మూడు లేదా అంతకంటే ఎక్కువసార్లు తింటుంటారు. అసలు ఒక వ్యక్తి ఎన్నిసార్లు తింటే ఆరోగ్యకరమో, ఏ పద్ధతి మంచిదో నిపుణులు ఏమంటున్నారో తెలుసుకుందాం. రోజులో మీరు ఎన్నిసార్లు తింటున్నారు అనేది పెద్ద లెక్క కాదు.. మీ శరీరానికి సమతుల్య భోజనం, ఆరోగ్యకరమైన పోషకాలు అందుతున్నాయా లేదా అన్నదే ప్రధానం. మీ శరీరానికి అనుగుణంగా రోజుకు రెండు నుండి మూడుసార్లు భోజనం చేయడం ఉత్తమం. కొందరు బరువు తగ్గడానికి రోజుకి ఒకేసారి ఫుల్‌గా తింటారు. దీని వల్ల వెయిట్ తగ్గినట్టే అనిపిస్తుంది కానీ ఇది రిస్క్‌తో కూడిన పద్ధతి. శారీరక శ్రమ అధికంగా చేసేవారు లేదా మధుమేహ వ్యాధిగ్రస్తులు ఇలా ఒక్కసారి మాత్రమే తినడం వలన తీవ్ర అనారోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. మీరు ఒక్కసారి మాత్రమే తిన్నా, ప్రతి 2-3 గంటలకోసారి కొద్దిగా నట్స్, పండ్లు లేదా క్యారెట్లు తినడం మర్చిపోవద్దు. లేదంటే బాడీలో పోషకాలు తగ్గి ఇబ్బంది పడతారు. కొందరు రోజుకు నాలుగు లేదా ఐదు సార్లు తింటారు. ప్రతిసారీ తక్కువ పరిమాణంలో తినడం నిజానికి సూపర్ మెథడ్. దీనివల్ల మీ జీవక్రియ స్పీడ్‌గా పనిచేస్తుంది. బాడీకి ఎనర్జీ రెగ్యులర్‌గా అందుతుంది. కానీ ఎక్కువ సార్లు మంచిది కదా అని అని ఎక్కువగా తినేయకండి.. అప్పుడు బరువు ఈజీగా పెరిగిపోతారు. జంక్ ఫుడ్, స్వీట్లు జోలికి వెళ్లకపోవడం చాలా బెటర్. మీ లైఫ్‌స్టైల్‌కి ఏది సెట్ అవుతుందో చూసుకొని, ఆరోగ్యకరమైన ఫుడ్ ఉండేలా ప్లాన్ చేసుకోండి.



## ఇరు కుటుంబాలకు పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే షిండే



మద్నూర్ /అక్టోబర్ 13 (అక్షరం న్యూస్ – కామారెడ్డి )

మద్నూర్ ఉమ్మడి మండలానికి చెందిన మల్లాపూర్, కుర్లా గ్రామాలకు మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే ఇరు కుటుంబాలను పరామర్శించడం జరిగింది. ఆయా కుటుంబాలకు మనోధైర్యాలు కల్పిస్తూ నేనున్నాను అనీ భరోసా కల్పిస్తు బి.ఆర్.ఎస్. పార్టీ నాయకులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వారికి సేవాలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఆరోగ్యంగా, సంతోషంగా ఉండాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే తో పాటు మద్నూర్ బి. ఆర్. ఎస్. పార్టీ మండల అధ్యక్షులు బన్సీ పటేల్, మండల ప్రధాన కార్యదర్శి గోవింద్, డోంగ్లీ మండల బి. ఆర్. ఎస్. పార్టీ ముఖ్య నాయకులు ఉన్నారు.

## ఇంటి స్థలంఆక్రమణకు యత్నిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి..



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)అక్టోబరు 13: ఇంటి స్థలంను నకిలీ పత్రాలతో ఆక్రమించుకోవాలని యత్నిస్తున్న వారిపై పోలీసు లు తగిన చర్యలు తీసుకోవాలని మండలంలోని ఖిలాషాపూర్ కు చెందిన బాధితురాలు ఎలుమకంటి అమృతమ్మ విలేకరులతో సోమవారం తమ గోడును వెల్లబోసుకున్నారు. మండలంలోని ఖిలాషాపూర్ లో తమ ఇంటి స్థలం ఆవరణలో సోమవారం బాధితురాలు ఎలుమకంటి అమృతమ్మ. ఆమె ఒక్కగనొక్క కుతూరు జిలుకర రేణుక. ఆమె అల్లుడు కృష్ణాకర్ విలేకరులతో మాట్లాడుతూ సుమారు 40 సంవత్సరాల క్రితం ఖిలాషాపూర్ లో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా తన భర్త వెంకటయ్యకు ఇం టి నిర్మాణం కోసం 200 గజాల స్థలం కేటాయించారని అమృతమ్మ తెలిపారు. అప్పటి నుండి ఇదే స్థలంలో రెండు గదులనునిర్మించుకొని జీవనం సాగిస్తున్నామని అన్నారు. ఈ స్థలంను నకిలీ పత్రాలతో ఎలుమకంటి సుగుణమ్మకు చెందిన వారు. ఎలుమకంటి అనిల్, జిలుకర శ్రీనివాస్, జిలుకర సోమనాథం, జిలుకర శంకర్, మారపాక రమేష్ ప్రయత్నించగా, తన కుతూరు రేణుక, అల్లుడు కృష్ణాకర్ అడ్డుకున్నారు. దీంతో కృష్ణాకర్ తదితరులు తమపై దాడి చేసి గాయపర్చారని తప్పుడు డాక్టర్ సర్టిఫికెట్లను పోలీస్ స్టేషన్ లో సమర్పించడంతో తన అల్లుడు కృష్ణాకర్ కు 14 రోజుల రిమాండ్ విధించారని అమృతమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. సుగుణమ్మకు చెందిన వారు గ్రామ పంచాయతీ నుండి ఎలాంటి అనుమతులు లేకుండానే మా 200 గజాల స్థలంలో ఇంటి నిర్మాణం చేపట్టగా, పంచాయతీ కార్యదర్శికి ఫిర్యాదు చేశామని, దీంతో ఇంటి నిర్మాణాన్ని నిలిపివేయాలని వారికి పంచాయతీ కార్యదర్శి నోటీసులు జారీ చేశారని వివరించారు. తాము నివాసముంటున్న మా ఇంటి స్థలంను ఆక్రమించుకోవడానికి ప్రయత్నిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు పిర్యాదు చేసిన వారు పట్టించ కోవడం లేదని వాపోయారు. సుగుణమ్మకు చెందిన వారి నుండి మా కుటుంబ సభ్యులకు ప్రాణహాని ఉందని, తమకుప్రభత్వం తగిన రక్షణ కల్పించి న్యాయం చేయాలని అమృతమ్మ కోరుతున్నారు.

## రైతులకు అండగా ఉంటాం మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి.



మహబూబాబాద్ /కేసముద్రం /అక్టోబర్ 13/అక్షరం న్యూస్ :-అకాల వర్షానికి తడిసిన మొక్కజొన్న లను పరిశీలించిన మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి. కేసముద్రం మండలలో ఆదివారం రాత్రి పడ్డ అకాల వర్షానికి కేసముద్రం వ్యవసాయ మార్కెట్ యార్డులో తడిసిన మొక్కజొన్నలను పరిశీలించి రైతులతో మాట్లాడి, ప్రభుత్వం అండగా ఉంటుందని కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి అన్నారు. వారితోపాటు మార్కెట్ కమిటీ అధికారులు, కాంగ్రెస్ నాయకులు,తదితరులు ఉన్నారు.

# చీఫ్ జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్‌పై దాడి హేయమైన చర్య

### భారతీయ నేతకాని మహర్ సంఘం జాతీయ నాయకులు




ఎన్టిపిసి, అక్టోబర్ 13 : భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి భూషణ్ రామకృష్ణ గవాయ్ పై దాడి హేయమైన చర్య అని భారతీయ నేతకాని మహర్ సంఘం జాతీయ నాయకులు బండారి కనకయ్య , దుర్గం నాగేశ్వర్, కోయ్యాల ఎమాజీ, , దుర్గం రామయ్య, జాడి చొక్కా రావు లు అన్నారు. ఈ మేరకు సోమవారం ఎన్టిపిసి లోని ఏఆర్ ఆర్ గార్డెన్ లో సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ, చతిస్గడ్, మహారాష్ట్ర నేతకాని మహర్ కులస్తుల సమ్మేళన కార్యక్రమంలో వారు పాల్గొని సుప్రీం కోర్ట్ న్యాయవాదిపై జరిగిన దాడిపై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .గవాయ్ పై దాడి జరగడం అంటే భారత రాజ్యాంగం పై దాడి జరిగినట్లే అన్నారు. మతోన్మాద గుండాలు కావాలనే చీఫ్ జస్టిస్ పై దాడికి పాల్పడినట్లు తెలిపారు.తక్షణమే దాడి చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

ముందుగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం కోసం ప్రాణాలు అర్పించిన నేతకాని ముద్దుబిడ్డ అమ్మ టెంకి శ్రీకాంత్ ఆత్మ శాంతి కి ఒక నిమిషం పాటు మౌనం పాటించారు. నేతకాని మహర్ కులస్తులు ఎక్కువగా ఐదవ, ఆరవ షెడ్యూల్ ప్రాంతాల్లో నివసించడంతో అక్కడి భూమిపై హక్కు లేక, రాజకీయ రిజర్వేషన్ లేక, కేంద్రక ప్రభుత్వాల సంక్షేమ పథకాల అందక అన్ని విధాల నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా నేతకాని మహార్ కులస్తులు ఐక్యం కావాలని, అప్పుడే హక్కులు సాధించుకోవచ్చని తెలిపారు. భవిష్యత్తులో జాతీయ కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. గతం నుండి వివిధ సేవలు అందించిన నేతకాని కులస్తులకు శాలువలతో సత్కరించారు. డాక్టర్ అంబేద్కర్ ఆశయాల సాధనలో భాగంగా పేదలకు విద్య వైద్యం మొదలైన వివిధ సేవలు అందిస్తూ ఇటీవల జాతీయ రాష్ట్ర స్థాయిలో ఉత్తమ సేవ అవార్డును అందుకున్న దుర్గం ప్రమీల– నగేష్ దంపతుల సేవలను కొనియాడుతూ శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో నేతకాని మహల్ సంఘం నాయకులు కొండ గొర్ల తిరుపతి, ఆకుదారి క్రిష్టయ్య, ముడిమడుగుల మల్లన్న, పాగే భూమయ్య, కోట లక్ష్మీనారాయణ, విద్యార్థి సంఘం నాయకులు గోగు సుధాకర్, యువజన సంఘం నాయకులు దుర్గం విశ్వనాథ్, చీమల ఆనంద్, చందనగిరి శివప్రసాద్, గూడూరు లవన్ కుమార్ ,రాష్ట్ర నాయకులు కుమ్మరి మల్లేష్, దూట రాజు, జాడీ ప్రసాద్, రామటంకి మల్లేష్, కోట రాజేశం, చందనగిరి తిరుపతి, మహిళా సంఘం నాయకులు బండారి లక్ష్మి, కోట శ్రీదేవి, పేగ పార్వతమ్మ, దుర్గం ప్రమీల, జాడి వాణి, దుర్గం సుగంధ, కామెర పద్మ, దూట సుజాత, జాడి రాధా, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# స్వశక్తి సంఘాలకు విధి వ్యాపారులకు ప్రభుత్వ పథకాల కోసం బ్యాంకు రుణాలు మంజూరు చేయాలి

**జ్యోతి నగర్ ఎన్ టి పి స**

అక్టోబర్ 13 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్



స్వశక్తి సంఘాలకు , వీధి వ్యాపారులకు ప్రభుత్వ పథకాల ద్వారా రుణాలు మంజూరు చేసి ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు బ్యాంకు అధికారులు సహకరించాలని అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ అన్నారు. రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో సోమవారం పట్టణ స్థాయి బ్యాంకు అధికారుల కమిటీ ( టి ఎల్ బి సి ) సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ సీనియారిటీ ప్రాతిపదికన స్వశక్తి సంఘాలకు బ్యాంకు లింకేజీ, వీధి వ్యాపారులకు పి ఎం స్వనిధి రుణాలను మొదటి , రెండవ ,మూడవ విడతలు సకాలంలో మంజూరు చేయాలని కోరారు. లబ్దిదారుల వివరాలు ఆన్ లైన్ లో నమోదు చేయడంతో పాటు ఋణ ప్రక్రియ పూర్తి చేయడానికి అనుకూలంగా ఉండడానికై బ్యాంకులో లబ్దిదారుల డాక్యుమెంట్లు కూడా సకాలంలో సమర్పించాలని అన్నారు. రుణాలను రికవరీ చేయడంలో బ్యాంకు అధికారులకు సి ఓ లు , ఆర్ పి లు సహకరించాలని అన్నారు. ప్రభుత్వం విధించిన లక్ష్యం ప్రకారం రుణాల మజూరుకు బ్యాంకు అధికారులు సహకరించాలని కోరారు. ఎస్ హెచ్ జి లు / ఎస్ ఎల్ ఎఫ్ లు చురుగ్గా పని చేసేలా చూడాలని అన్నారు. తీసుకున్న రుణాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలపడేందుకు వ్యాపార యూనిట్లు స్థాపించుకునే దిశగా స్వశక్తి మహిళలను చైతన్య పరచాలని అన్నారు.ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అర్హత ఉన్న ప్రతి స్వశక్తి సంఘానికి , వీధి వ్యాపారికి బ్యాంకర్లు రుణం ఇవ్వాలని లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ సి హెచ్ వెంకటేష్ అన్నారు. స్వశక్తి సంఘ సభ్యులు బ్యాంకు రుణం పొందడంలో ఇబ్బందులు ఎదురయితే తన దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు.

ఈ సమావేశంలో నగర పాలక సంస్థ అడిషనల్ కమిషనర్ మారుతి ప్రసాద్ , డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి , మెప్మా టి ఎం సి మౌనిక , బ్యాంకు అధికారులు శ్రావణ్ కుమార్ , ఎన్. కిషన్ రెడ్డి , నిషాని ఝూ , విష్ణు కుమార్ , డి. వె%శీ%కటి , యేగో%శీ%కర్ , నరేష్ , ఎం ఎస్ రాజ్ , లవ్ కుమార్ , స్వాతి , జి, భీమేష్ , సి ఓ లు ఊర్మిళ , ప్రియ దర్శిని , శమంత , ఆర్ పి లు తదితరులు పాల్గొన్నారు.

## బాలికలకు అన్ని రంగాలలో అవకాశాలు కల్పించాలి



### సిపిఆర్ పై అవగాహన ప్రాణరక్షణకు దోహదం

**.. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వాణిశ్రీ**

పెద్దపల్లి, ప్రతినిధి అక్టోబర్ 13 అక్షరం ప్రతినిధిః

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో సోమవారం పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కాలేజీలో సి.పి.ఆర్ (కార్డియో పల్మనరీ రెసుసిటేషన్) పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. వి. వాణిశ్రీ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొని సిపిఆర్ పై ప్రతిజ్ఞ చేశారు. ఆకస్మికంగా గుండె ఆగిన వ్యక్తిని గమనించినప్పుడు శ్వాస కొనసాగుతున్నదా లేదా తక్షణమే పరిశీలించాలని, వెంటనే 108 అంబులెన్స్ సేవలకు సమాచారం ఇచ్చి సిపిఆర్ చేయడం ద్వారా ప్రాణాలను రక్షించవచ్చని డా. వాణిశ్రీ తెలిపారు."సిపిఆర్ అనేది వైద్యులకు మాత్రమే కాదు, సాధారణ ప్రజలు కూడా నేర్చుకొని అవసరమైన సందర్భాల్లో ప్రాణాలు కాపాడగల సామర్థ్యం పొందాలి," అని ఆమె పేర్కొన్నారు. ఈ అవగాహన కార్యక్రమాలను అక్టోబర్ 13 నుండి 17 వరకు జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికారి డా. ఆర్. రాజమౌళి, డా. బి. శ్రీరాములు, డా. బి. కిరణ్ కుమార్, వైద్యాధికారి డా. లక్ష్మి భవానీ, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ రవీందర్ రెడ్డి, ఎన్సిడి సిబ్బంది టీ. రాజేశం, ఏ. మధుసూదన్, అలాగే అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వసతి గృహాలకు పంపిణీ చేసే సరుకుల ధరలు పెంచడం హర్షణీయం



పెద్దపల్లి టౌన్ అక్టోబర్ 13 అక్షరం న్యూస్

రాష్ట్రంలోని వసతి గృహాలకు సరఫరా చేసే సరుకుల ధరలను పెం చడం హర్షనీయమని తెలం గాణ గురుకుల కాంట్రాక్టర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొంకటి లింగమూర్తి, కోశాధికారి భాస్కర్ అనిల్,ఆర్గనైజింగ్ కార్యదర్శి నాగపురి మనోహర్ తెలిపారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ గురుకుల అసోసియేషన్ తరపున ప్రభుత్వానికి వసతి గృహాల సప్లైదారులు ఎదుర్కొంటున్న సమస్యలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ గౌడ్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, ఇతర అధికారులకు విన్నవించామని పేర్కొన్నారు. గత జూన్ నుండి వసతి గృహాలకు క్యాటరింగ్ కిరాణ, చికెన్, మటన్, కూరగాయలు పాత రేట్లతోనే వేస్తున్నామని దానివల్ల ఆర్థికంగా నష్టపోతున్నామని ప్రభుత్వానికి తెలియజేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రేట్లు పెంచడం వల్ల కొంత ఉపశమనం కలిగిందని కాంట్రాక్టర్లు వాపోయారు. మార్కెట్లో ఉన్న రేట్ల ప్రకారం మరోసారి పెంచాలని కోరారు. సరుకుల రేట్లు పెంచినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు

# అమల్లోకి గాజా ఒప్పందం

**బందీలను విడిచి పెట్టిన హమాస్**

**తొలివిడతలో ఏడుగురిని రెడ్‌క్రాస్‌కు అప్పగింత**

న్యూఢిల్లీ,అక్టోబర్13( అక్షరం న్యూస్:

గాజా శాంతి ఒప్పందం ప్రక్రియ మొదలయ్యింది. బందీల విడుదలను ప్రారంభించాయి. ఈ క్రమంలో దాదాపు రెండేళ్లుగా హమాస్ చెరలో బందీలుగా ఉన్న వారికి సోమవారం విముక్తి లభించింది. తొలి దశలో భాగంగా ఏడుగురు బందీలను రెడ్‌క్రాస్‌కు హమాస్ అప్పగించింది. ఖాన్ యూనిస్ నుంచి వారిని తీసుకుని రెడ్‌క్రాస్ వాహనశ్రేణి ఇజ్రాయెల్‌కు బయల్దేరింది. బందీలు విడుదల వడంతో వారి కుటుంబసభ్యులు, శ్రేయాభిలాషుల్లో సంతోషం నెలకొంది. మిగతా బందీలను కూడా హమాస్ విడిచిపెట్టనుంది. ఇందుకు ప్రతిగా ఇజ్రాయెల్ కూడా పాలస్తీనా ఖైదీలను విడుదల చేసింది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రతిపాదించిన 20 సూత్రాల శాంతి ప్రణాళిక తొలిదశలో భాగంగా ఇజ్రాయెల్, హమాస్ ఇటీవల కాల్పుల విరమణకు అంగీకరించిన సంగతి తెలిసిందే. శుక్రవారం నుంచే ఈ ఒప్పందం అమల్లోకి రాగా.. బందీల విడుదల నేడు ప్రారంభమైంది. ఒప్పందం కింద తమ వద్ద ఉన్న 48 మంది బందీలను హమాస్ విడిచిపెట్టనుంది. అయితే, ఇందులో 20 మందే సజీవంగా ఉన్నారు. వీరిని గాజాలోని మూడు ప్రాంతాల్లో హమాస్ విడుదల చేయనుంది. ఇందుకు ప్రతిగా 2వేల మందికి పైగా పాలస్తీనా ఖైదీలను విడుదల చేసేందుకు ఇజ్రాయెల్ అంగీకరించింది. . ఈ విడుదల కార్యక్రమం ముగిసిన తర్వాత ట్రంప్ శాంతి ప్రణాళికలో రెండో దశపై చర్చలు ప్రారంభమవుతాయి. ఇందులో హమాస్ ఆయుధాలను త్యజించడం.. గాజా నుంచి ఇజ్రాయెల్ దళాల ఉపసంహరణ ప్రధాన అంశాలు. ఈ చర్చలకు అమెరికా, ఈజిప్టు, ఖతార్ మధ్యవర్తులుగా వ్యవహరిస్తున్న సంగతి తెలిసిందే. ఈ ఒప్పందంలో కీలక పాత్ర పోషించిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సోమవారం ఇజ్రాయెల్, ఈజిప్టులలో పర్యటించనున్నారు. తొలుత ఆయన జెరూసలెంలో ఇజ్రాయెల్ పార్లమెంటును ఉద్దేశించి ప్రసంగిస్తారు. బందీల కుటుంబసభ్యులను కలుస్తారు. అక్కడి నుంచి ఈజిప్టు వెళతారు. 2023 అక్టోబరు 7న ఇజ్రాయెల్‌పై దాడి చేసి 1200 మందిని హత్య చేసి, 251 మందిని హమాస్ అపహరించిన సంగతి తెలిసిందే. వారిలో కొంతమందిని గతంలో విడుదల చేసింది. కొందరిని ఇజ్రాయెల్ సైన్యం రక్షించింది. మరికొంతమంది ప్రాణాలు కోల్పోయారు. మిగిలినవారిని హమాస్ ఇప్పుడు విడిచిపెడుతోంది.

# టూరిజం కారిడార్‌పై సీఎం చంద్రబాబు ఫోకస్

**ప్రధాని రాక ఏర్పాట్లను పరిశీలించి మంత్రి భరత్**



కర్నూల్,అక్టోబర్13 టూరిజం కారిడార్‌పై సీఎం చంద్రబాబు ఫోకస్ పెట్టారని మంత్రి టీజీ భరత్ తెలిపారు. అనంతపూర్, కర్నూలు ఇండస్ట్రియల్ కారిడార్ అభివృద్ధి చెందుతోందని పేర్కొన్నారు. శ్రీశైలంలో ఫైవ్ స్టార్ హోటల్ నిర్మాణం కానుందని చెప్పారు. ప్రధాని మోదీ వస్తున్నందున చాలా అంచనాలు ఉన్నాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. నాటి రాజధాని కర్నూలుపై ప్రధాని మోదీకి అవగాహన ఉంటుందని చెప్పారు. కర్నూలుకి మోదీ వరం ఇస్తారని తాను ఆశిస్తున్నట్లు చెప్పుకొచ్చారు. జీఎస్టీ తగ్గింపుతో ప్రజలకు చాలా మేలు జరిగిందని హర్షం వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ పర్యటనను ప్రజలు విజయవంతం చేయాలని మంత్రి టీజీ భరత్ కోరారు. ప్రధాని మోదీ రాక కోసం కూటమి ప్రభుత్వం భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నట్లు టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు తెలిపారు. ప్రధాని సభను కనీవినీ ఎరుగని రీతిలో నిర్వహించబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు. కడపలో మహానాడు.. అనంతపురంలో సూపర్ సిక్స్ సభలు సక్సెస్ అయ్యాయని హర్షం వ్యక్తం చేశారు. కర్నూలును డ్రోన్ హబ్‌గా కూటమి ప్రభుత్వం మార్చనుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో అన్ని ప్రాంతాలు సమాంతర అభివృద్ధి జరగాలన్నదే సీఎం చంద్రబాబు ఆకాంక్ష అని వివరించారు. కూటమి సర్కారు అన్ని జిల్లాల అభివృద్ధికి కృషి చేస్తోందని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేశారు. వీరంతా ప్రధాని రాక సందర్భంగా ఏర్పాట్లు పరిశీలించారు. 16న ప్రధాని పర్యటించే ప్రాంతాలను పరిశీలించి, అధికారులతో సమీక్షించారు.

# వీధి బాలుర గృహంలో దారుణం

**చిన్నిపిల్లలపై పర్యవేక్షకుడి లైంగికదాడి**

**పోలీసుల అదుపులో నేరస్థుడు**

హైదరాబాద్,అక్టోబర్13 అక్షరం న్యూస్:

సైదాబాద్ జైల్ గార్డెన్‌లోని ప్రభుత్వ వీధి బాలుర గృహంలో ఆరుగురు బాలురపై పర్యవేక్షకుడు రెహమాన్ లైంగిక దాడి చేశాడు. బాధితుల్లోని ఓ బాలుడి తల్లి సైదాబాద్ పోలీసులను ఆశ్రయించగా ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. దసరా పండగకి ఇంటికి వచ్చి తిరిగి జువెనైల్ హోంకు వెళ్లనని ఓ చిన్నారి తల్లి వద్ద భోరున విలపించాడు. ఆరా తీయడంతో.. విషయం తెలిసింది. జువెనైల్ హోంలో సంరక్షకుడే అఘాయిత్యం తెలియని బాలురపై అసహజరీతిలో తరచూ లైంగికదాడికి పాల్పడ్డాడు. మొదట బాధితుడు ఒక్కడే అనుకున్నారు.. పోలీసులు కూపీ లాగితే మరో అయిదుగురిపైనా లైంగిక దాడి చేసినట్లు తెలిసింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మరోవైపు వైద్యుల పరీక్షల్లో బాలుడిపై లైంగిక దాడి జరిగినట్లు నిర్ధరణ అయింది. మిగిలిన ఐదుగురు పైనర్లకు కూడా పోలీసులు వైద్య పరీక్షలు చేయించనున్నారు. ప్రస్తుతం నిందితుడు రెహమాన్ పోలీసుల అదుపులో ఉన్నట్లు సమాచారం.

# అకాల వర్షంతో 6వేల కోళ్లు మృతి

యాదాద్రి,అక్టోబర్13 అక్షరం న్యూస్:

యాదాద్రి జిల్లా చౌటుప్పల్ మండలంలో సోమవారం తెల్లవారుజామున కురిసిన భారీ వర్షానికి తీవ్ర నష్టం వాటిల్లింది. పెద్దకొండూరు గ్రామ పంచాయతీ నక్కలగూడెంలోని కోళ్లఫారంలోకి భారీగా వర్షపునీరు చేరింది. దీంతో సుమారు 6వేల కోళ్లు నీటమునిగి మృతిచెందినట్లు కోళ్లఫారం యజమాని తెలిపారు. మరోవైపు మండల వ్యాప్తంగా పెద్ద ఎత్తున వరి, పత్తి పంటలు నీటమునగడంతో రైతులకు నష్టం వాటిల్లింది. ప్రభుత్వం తమను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు. అకాల వర్షంతో తీవ్రంగా నష్టపోయామని అన్నారు.

# పెద్ద అంబర్‌పేటలో దొంగల బీభత్సం

హైదరాబాద్,అక్టోబర్13 అక్షరం న్యూస్:

హయత్‌నగర్ పీఎస్ పరిధి పెద్ద అంబర్‌పేటలో దొంగలు బీభత్సం సృష్టించారు. సదాశివ గేటెడ్ కమ్యూనిటీలో రెండిళ్లలో చోరీ చేశారు. సెంట్రల్ లాక్ ఉన్న డోర్లు బద్దలు కొట్టి చోరీకి పాల్పడ్డారు. 5 కేజీల వెండి, 35 గ్రాముల బంగారం, రూ.60వేల నగదు, విలువైన చీరలను అపహరించారు. చోరీకి సంబంధించిన దృశ్యాలు అక్కడి సీసీ కెమెరాల్లో రికార్డయ్యాయి. ఈ ఘటనపై హయత్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనతో ఈ ప్రాంత వాసుల్లో భయం నెలకొంది.

# సింగరేణి కాలువ తవ్వకం తో పంట నష్టం

**-బాధిత రైతు ఉడుత అశోక్ ఆవేదన**



రామగిరి (పెద్దపెల్లి జిల్లా) అక్టోబర్ 13 అక్షరం న్యూస్:

సింగరేణి కాలువ తవ్వకం తో ఒక రైతు పంటకు నష్టం వాటిల్లింది. లద్నాపూర్ భూనిర్వాసితులకు రత్నాపూర్ గ్రామ శివారులో ఇంటి స్థలాలు ఇచ్చారు. రాంనగర్, రత్నాపూర్ పాత ప్లాట్లు, పన్నూరు నుంచి వచ్చే వరద నీరు వెళ్లిపోవడానికి రత్నాపూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల వరకు భూసేకరణ చేశారు. ఇందులో నుంచి భారీ మట్టి కాలువ తవ్వించారు. సిమెంట్ కాలువ నిర్మించకపోవడంతో ఇటీవల కురిసిన వర్షాలకు అది కాస్తా కూలిపోతుంది. ఇదే క్రమంలో ఈ కాలువకు గండి పడి పక్కనే ఉన్న ఉడుత అశోక్ పొలంలోకి వరద నీరు మరలి పంట నష్టం జరిగింది. దీంతో ఆయన పంటకు నష్టం వాటిల్లింది. ఈ విషయంపై స్థానిక జీఎం కు ఆగస్టు నెలలో ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని రైతు ఉడుత అశోక్ ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే సింగరేణి అధికారులు స్పందించి రైతుకు జరిగిన పంట నష్టం పై విచారణ జరిపి రైతుకు నష్టపరిహారం చెల్లించాలని రత్నాపూర్ మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమపివిరావు డిమాండ్ చేశారు.

# పేద విద్యార్థులకు ఎన్ఎంఎంఎస్ స్కాలర్షిప్ స్టడీ మెటీరియల్స్ ఉచిత పంపిణీ.

**మిషన్ విద్య విజ్ఞాన్ సేవలో భాగంగా పేద విద్యార్థులకు చేయూత**



మహబూబాబాద్ /కేసముద్రం /అక్టోబర్ 13/అక్షరం న్యూస్ :-మిషన్ విద్య విజ్ఞాన్ సేవ కార్యక్రమంలో భాగంగా,నేషన్స్ ఫస్ట్ హ్యూమాన్ చైన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేసముద్రం స్టేషన్‌లో 8వ తరగతి విద్యార్థులకు ఎన్ఎంఎంఎస్ స్కాలర్షిప్ పరీక్షా స్టడీ మెటీరియల్స్ ఉచితంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మా విద్యార్థుల శ్రేయస్సు కోసం ఎన్ఎఫ్‌హెచ్‌సి ఫౌండేషన్ పలు కార్యక్రమాలు, పుస్తకాల పంపిణీ,మొక్కల నాటడం వంటి కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో అభినందనీయం అని తెలిపారు.ఫౌండేషన్ వ్యవస్థాపకుడు,శాస్త్రవేత్త మోహన్ మార్గదర్శకత్వంలో, సంస్థ 2010 సంవత్సరం నుండి గ్రామీణ మరియు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన విద్యా అవకాశాలు అందిస్తూ, వారి కలలను నిజం చేసేందుకు కృషి చేస్తోంది. విద్యార్థులు ఎన్ఎఫ్‌హెచ్‌సి ఫౌండేషన్ గైడెన్స్ కోసం వాట్సాప్ నంబర్ 78927 82387 ద్వారా సంప్రదించవచ్చు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజు, ఉపాధ్యాయులు జి శ్రీనివాస్, బి విజయ్ చందర్, జి కృష్ణవేణి, జి కుమారస్వామి, బి మాధన్ మోహన్, ఆర్ యాదగిరి, కె శ్రీనివాస్, ఎల్ బద్రిసింగ్, విద్యార్థులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు నోటుబుక్కులు, అంగన్వాడి టీచర్లకు కుర్చీలు పంపిణీ...



మహబూబాబాద్ /కేసముద్రం /అక్టోబర్ 13/అక్షరం న్యూస్ :- లయన్స్ క్లబ్ సీనియర్ ఫాస్ట్ లయన్స్ జోన్ చైర్మన్ రావుల రవిచందర్ రెడ్డి, విజితా రెడ్డి,వారి మనవరాలు మహిశా రెడ్డి పుట్టినరోజు సందర్భంగా తాళ్ల పూస పెల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో కేక్ కట్ చేయడం జరిగింది.పాఠశాల పిల్లలకు నోట్ బుక్కులు,పెన్నులు, అంగన్వాడి టీచర్లకు కుర్చీలు పంపిణీ కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జోన్ చైర్మన్ మాధవ పెద్ది వెంకట్ రెడ్డి, సీనియర్ లయన్స్ రంగారెడ్డి, సీనియర్ లయన్ రావుల రవి, చందర్ రెడ్డి,ట్రెజరర్ కొండపల్లి కరుణాకర్ రెడ్డి, మాజీ గ్రామ సర్పంచ్ విజిత రెడ్డి,రెడ్ క్రాస్ సొసైటీ మెంబర్ గొర్రె వెంకన్న,తదితరులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.



# పోలీస్ ఫ్లాగ్ డే-2025" సందర్భంగా విద్యార్థులకు ఆన్‌లైన్ వ్యాసరచన పోటీలు

**పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా**



పెద్దపల్లి ప్రతినిధి అక్టోబర్ 13 అక్షరం న్యూస్‌బీ

పోలీస్ అమరవీరుల ప్రాణ త్యాగాల స్మరణలో భాగంగా ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం "పోలీస్ ఫ్లాగ్ డే " సందర్భంగా దేశం కోసం ప్రాణాలు అర్పించిన ధైర్యవంతులైన పోలీసు సిబ్బందిని స్మరించుకుంటూ తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆన్‌లైన్ వ్యాసరచన పోటీ (%జుంయిఎ ఔఖీఱఅవ జ్ఱఎఞూవ్‌ఱఅఱ%) నిర్వహించడం జరుగుతుందని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. ఈ పోటీలు మూడు భాషల్లో తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో6వ తరగతి నుండి పీజీ వరకు ఉన్న విద్యార్థులు పాల్గొనవచ్చు. అని అన్నారు. విద్యార్థులు తమ వ్యాసాలను అక్టోబర్ 28 వ తేదీ లోగా సమర్పించాలని , ఉత్తమ ప్రతిభ కనబరిచిన ముగ్గురు విద్యార్థులను రాష్ట్రస్థాయికి ఎంపిక చేయడం జరుగుతుంది అంతే కాకుండా రామగుండం పోలీస్ కమీషనరేట్ స్థాయిలో 1వ, 2వ, 3వ స్థానాల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేయబడతాయి. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని జిల్లా,రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచి బహుమతులు పొందాలని సీపీ సూచించారు.

వ్యాసరచన అంశం (%జుంయిఎ ఎఱీజుఅఎ):

"%ఱతీబన్లం వీవఖుఎవ: =శీశ్రీవ శీఎ ్రాశీశ్రీఱఎవ అఅ ్రాతీవజవఅఱశీఅ ఖఅఎ ఎశీఱ క్రాఏఅవఅఱశీఅ ఱుఅ క్రూఎ్ాఖుఱ ఎఱశీఎఱ ఱఅబీఱన్లం%"

(డ్రగ్స్ నివారణలో పోలీసుల పాత్ర మరియు విద్యార్థులు డ్రగ్స్ నుండి ఎలా దూరంగా ఉండగలరు)

లిపోటీలో పాల్గొనే విధానం

1. కింద ఇవ్వబడిన లింక్‌పై క్లిక్ చేసి పాల్గొనండి:
%హ్ట్జుం://[illegible]%
%2. మీ పేరు, విద్యార్హత , ఇతర వివరాలు నమోదు చేయండి.
3. వ్యాసాన్ని పేపర్‌పై రాసి, దానిని చిత్రం (%ఱఎుఎవ%) లేదా %ూఅఱ% ఫార్మాట్‌లో (500 పదాలు మించకూడదు) అప్‌లోడ్ చేసి సబ్మిట్ చేయండి.

# పామాయిల్ సాగుకు రైతులు ముందుకు రావాలి

**గంగారం ఉషన్నపల్లి రైతులకు అవగాహన కల్పిస్తున్న ఉద్యానవన విస్తరణ అధికారి రాము**



కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా అక్టోబర్ 13, అక్షరం న్యూస్:గంగారం, ఉషన్నపల్లి, శ్రీరాంపూర్ శివారులో సాగు చేస్తున్న కూరగాయలు, పసుపు, పామాయిల్ తోటలను పరిశీలిస్తున్న మండల ఉద్యానవన విస్తరణ అధికారి బోడుకల రాము సోమవారం మండలంలోని గంగారం, శ్రీరాంపూర్ గ్రామ శివారులో సాగుచేస్తున్నటువంటి, పామాయిల్ , కూరగాయల, పసుపు తోటలను పరిశీలించారు.ఉద్యానవన శాఖ నుండి పామాయిల్ సాగు,బిందు సేద్య పరికరాలు అన్నీ రకాల పండ్ల తోటలకు,కూరగాయల సాగు చేసుకునే రైతులకు సబ్సిడీ ఉందని మండల ఉద్యానవన విస్తరణ అధికారి బి. రాము అన్నారు. ముఖ్యంగా పామాయిల్ సాగు చేసే రైతులు సరియైన యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు సాధించాలన్నారు.ఈ సందర్భంగా కూరగాయలు, పండ్ల తోటలు, పామాయిల్ సాగు చేసుకునే రైతులకు బిందు సేద్యం సబ్సిడీ ఉందన్నారు. ఆసక్తిగల రైతులు పట్టాదారు పుస్తకం, ఆధార్ కార్డు, బ్యాంక్ ఖాతా జిరాక్స్, ఒక ఫోటోతో మీ మండల వ్యవసాయ కార్యాలయం లో లేదా, మీకు అందుబాటు లో ఉన్న రైతువేదికకు వెళ్లి ఏఈవోకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.మీకు ఏదైనా ఉద్యానవన శాఖ సబ్సిడీ ల సమాచారం కోసం బి. రాము 8919896772 సంప్రదించాలన్నారు.వారితో పాటు ముస్కు మధుకర్,చీర్లంచ రమేష్, తిరుపతి, ముస్కు వెంకటేష్, అనుముల యాదగిరి , పెండ్లి రమ, ముస్కు మల్లారెడ్డి, ముస్కు లక్ష్మి అధిక సంఖ్యలో రైతులు ఉన్నారు.

# బాధిత కుటుంబానికి అండగా నవ చైతన్య యూత్ సభ్యులు



కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, అక్టోబర్ 13 అక్షరం న్యూస్:మండలంలోని గంగారం గ్రామ పంచాయతీ లో గల ఉషన్న పల్లి గ్రామానికి చెందిన మేడిద అగ్గి మల్లయ్య ఇటీవల అనారోగ్యానికి గురై మరణించగా నవ చైతన్య యూత్ సభ్యులు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబానికి అండగా నవ చైతన్య యూత్ సభ్యులు తమ వంతు సహాయంగా 5016 రూపాయలు వారి కుటుంబ సభ్యులకు అందించారు ఆర్థిక సహాయం అందించడం పట్ల కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ముస్కు రామన్న, ఉపాధ్యక్షులు ముస్కు అంజయ్య, ప్రధాన కార్యదర్శి అనుముల బుచ్చయ్య, కోశాధికారి ముస్కుఅశోక్, సహాయ కార్యదర్శి ముస్కు బుచ్చయ్య, ముస్కు శ్రీనివాస్, ముస్కు కొండల్ రెడ్డి, ఆవుల రాజేశం, ముస్కు తిరుపతి, అనుముల భీమన్న, ముస్కు అనంతరెడ్డి, ఆకారపు రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# డిజైనర్ మనీశ్ మల్హోత్రా ఇంట్లో దీపావళి వేడుకలు

**సినీ ప్రముఖులతో పాటు నీతా అంబానీ హాజరు**



భారతీయులు అత్యంత ఘనంగా జరుపుకునే పండగల్లో దీపావళి ఒకటి. ప్రస్తుతం ఈ పండగకి వారం రోజులే సమయం ఉండటంతో దేశవ్యాప్తంగా సంబరాలు మొదలయ్యాయి. ప్రజలు తమ ఇళ్లను అందంగా అలంకరించుకోవడం ప్రారంభించేశారు. వెలుగుల పండగను తమ కుటుంబ సభ్యులు, స్నేహితులతో జరుపుకునేందుకు సర్వం సిద్ధం చేసుకుంటున్నారు. ఇక బాలీవుడ్ ఇండస్ట్రీలో దీపావళి సందడి వారం ముందే వచ్చేసింది. తారలు పార్టీలంటూ స్నేహితులు, కుటుంబ సభ్యులతో ఎంజాయ్ చేస్తున్నారు.


తాజాగా ప్రముఖ డిజైనర్ మనీశ్ మల్హోత్రా తన ఇంట్లో.. స్నేహితులు, కుటుంబ సభ్యులకు దివాళి పార్టీ ఇచ్చారు. ఈ పార్టీకి పలువురు బీటౌన్ తారలు హాజరై సందడి చేశారు. కరీనా కపూర్ , హేమ మాలినీ, జెనీలియా, కరణ్ జోహార్, రేఖ, ప్రీతి జింటా, అనన్య పాండే, కృతి సనన్, కాజోల్, అదితిరావ్ హైదరి, వాణీ కపూర్, సోనాక్షి సిన్హా, జహీర్ ఇక్బాల్, మలైకా అరోరా,సారా అలీఖాన్, ఖుషీ కపూర్, సుహానా ఖాన్ తదితరులు పార్టీకి హాజరయ్యారు. భారత్‌లోనే అత్యంత సంపన్నుడు ముకేశ్ అంబానీ కుటుంబం కూడా ఈ పార్టీలో మెరిసింది. నీతా అంబానీ, రాధిక మర్చంట్ దివాళీ పార్టీకి హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రత్యేక దుస్తుల్లో అందరినీ ఆకర్షించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి.

# హిందీలో రీమేక్ కానున్న సంక్రాంతికి వస్తున్నాం




తెలుగు బ్లాక్‌బస్టర్ 'సంక్రాంతికి వస్తున్నాం' ఇప్పుడు బాలీవుడ్‌లో రీమేక్ కానుందంటూ నెట్టింట పలు వార్తలు హల్‌చల్ చేస్తున్నాయి. విక్టరీ వెంకటేష్, ఐశ్వర్య రాజేష్, మీనాక్షి చౌదరి ప్రధాన పాత్రల్లో అనీల్ రావిపూడి తెరకెకెక్కించిన సంక్రాంతికి వస్తున్నాం చిత్రం గత సంక్రాంతి 2025 సందర్భంగా విడుదలై భారీ విజయాన్ని అందుకుంది . దిల్ రాజు నిర్మించిన ఈ సినిమా రూ.300 కోట్లకు పైగా గ్రాస్ కలెక్షన్లతో ఇండస్ట్రీ హిట్ గా నిలిచింది. ఈ క్రమంలో చిత్రాన్ని బాలీవుడ్‌లో రీమేక్ చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు దిల్ రాజు. బాలీవుడ్ రీమేక్ స్టార్ అక్షయ్ కుమార్‌తో సంప్రదింపులు కూడా చేస్తున్నట్టు టాక్ నడుస్తుంది. అక్షయ్ కుమార్ ఇప్పటికే 'భూల్ భులయ్యా 2', 'రౌడీ రాథోర్', 'లక్ష్మీ' వంటి దక్షిణాది రీమేక్‌లతో హిట్ ట్రాక్‌లో ఉన్నారు. అయితే ఇటీవల వరుస ఎ÷-లాపులతో అక్షయ్ కుమార్ కెరీర్ ఒడిదుడుకుల్లో సాగుతోంది. ఈ సమయంలో ఆయన మళ్లీ సౌత్ ఇండస్ట్రీ సూపర్ హిట్ చిత్రం 'సంక్రాంతికి వస్తున్నాం' లాంటి కథను ఎంచుకుంటే సేఫ్ జోన్‌లో పడతాడని విశ్లేషకులు కూడా అంటున్నారు. బాలీవుడ్ ట్రేడ్ వర్గాల ప్రకారం, దిల్ రాజు ప్రస్తుతం ఈ సినిమాను హిందీలో నిర్మించేందుకు బాలీవుడ్ మేకర్స్‌తో చర్చలు జరుపుతున్నట్లు సమాచారం . వెంకటేష్ చేసిన పాత్రకు అక్షయ్ కుమార్ సరైన ఎంపిక అని చాలా మంది భావిస్తున్నారు.

తెలుగులో ఈ సినిమా విజయానికి కథ కంటే కూడా వెంకటేష్ టైమింగ్, కామెడీ టచ్, అనిల్ రావిపూడి మేకింగ్ ప్రధాన కారణాలుగా నిలిచాయి. అయితే బాలీవుడ్ ప్రేక్షకుల అభిరుచికి అనుగుణంగా కథ, స్క్రీన్‌ప్లేలో మార్పులు చేయాల్సిన అవసరం ఉందని సినీ విశ్లేషకులు చెబుతున్నారు. అలాంటివి లేకపోతే , ఈ సినిమా డిజాస్టర్ అయ్యే అవకాశం ఉందని నెటిజన్ల అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.



# జై హనుమాన్‌పై రిషబ్ వ్యాఖ్యలు

**సినిమా ఆలస్యం కానుందన్న సంకేతాలు**

'కాంతార చాప్టర్ 1'తో మళ్లీ ఒక్కసారి బాక్సాఫీస్‌ను శాసించిన కన్నడ స్టార్ రిషబ్ శెట్టి, ఇప్పుడు తన తదుపరి చిత్రం 'జై హనుమాన్' గురించి చేసిన కామెంట్స్‌తో హాట్ టాపిక్ అయ్యాడు. ఇప్పటికే భారీ అంచనాలు ఉన్న ఈ ప్రాజెక్ట్ కోసం అభిమానులు ఎంతో ఆశగా ఎదురు చూస్తున్నారు. అయితే, రిషబ్ చేసిన తాజా వ్యాఖ్యలతో ఫ్యాన్స్ కాస్త నిరాశలో ఉన్నారు. 'కాంతార చాప్టర్ 1' ప్రమోషన్స్‌లో భాగంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న రిషబ్ శెట్టి, తన తదుపరి ప్రాజెక్టుల గురించి స్పందించారు. 'చాప్టర్ 1 తర్వాత నేను చేస్తున్న సినిమా 'జై హనుమాన్'. ప్రశాంత్ వర్మ దర్శకత్వం వహిస్తారు. ఈ సినిమా 2026 జనవరిలో సెట్స్‌పైకి వెళ్తుంది. ఆ తర్వాత నా డైరెక్షన్‌లో మరో సినిమా ఉంటుంది, అది రెండేళ్లలో వస్తుంది' అని ఆయన వెల్లడించారు. ఈ కామెంట్స్ విన్న తర్వాత అభిమానులు ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. ఇప్పటికీ షూటింగ్ ప్రారంభం కాలేదా? 2026 జనవరి అంటే సినిమా రిలీజ్‌కు ఇంకెన్నాళ్లు? అంటూ

అభిమానులు సోషల్ మీడియాలో ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. గతంలో 'జై హనుమాన్' సినిమా నుంచి రిషబ్ శెట్టి ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్ అయినప్పుడు షూటింగ్ స్టార్ట్ అయిందన్న భావన అభిమానుల్లో ఏర్పడింది. కానీ ఆ ఫొటో కేవలం ఫోటోషూట్ మాత్రమేనని, అసలు షూటింగ్ ఎప్పుడు మొదలవుతుందనే క్లారిటీ ఇప్పుడే వచ్చింది. 2026 జనవరిలో సెట్స్ పైకి వెళ్తే, పోస్ట్-ప్రొడక్షన్, గ్రాఫిక్స్, ప్రమోషన్స్ అన్నింటినీ కలుపుకుంటే ఈ సినిమా విడుదలకు కనీసం 2027 వరకు వేచి చూడాల్సి రావచ్చు అన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ఇదే గ్యాప్‌లో రిషబ్ శెట్టి దర్శకత్వం వహించే మరో ప్రాజెక్ట్ కూడా ఉన్నట్లు తెలుస్తోంది. ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో రూపొందనున్న ఈ చిత్రం, 'హనుమాన్' సినిమా సీక్వెల్ కావడంతో ఇప్పటికే భారీ బజ్‌ను సొంతం చేసుకుంది. బాక్సాఫీస్ వద్ద పెద్ద విజయం సాధించిన 'హనుమాన్' తర్వాత ప్రేక్షకులలో 'జై హనుమాన్'పై భారీ అంచనాలున్నాయి.




# ఒక్క ముద్దు సన్నివేశం లేదు




**తెలుసుకదా ట్రైలర్ విడుదలలో సిద్ధూ**

సిద్ధు జొన్నలగడ్డ కథానాయకుడిగా రూపొందిన రొమాంటిక్ డ్రామా మూవీ 'తెలుసు కదా' రాశీ ఖన్నా, శ్రీనిధి శెట్టి కథానాయికలు. కాస్ట్యూమ్ డిజైనర్ నీరజ కోన ఈ సినిమాతో దర్శకురాలిగా పరిచయం అవుతున్నారు. ఈ మూవీ అక్టోబరు 17న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా ట్రైలర్‌ను సోమవారం విడుదల చేశారు ఈ నేపథ్యంలో తాజాగా ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ను నిర్వహించారు. అందులో టీమ్ పంచుకున్న విశేషాలివి. సిద్ధూతో రొమాంటిక్ సినిమా తీయాలనే ఆలోచన ఎలా వచ్చిందన్న ప్రశ్నకు

ఈ కాన్సెప్ట్‌కు సిద్ధూ అయితేనే న్యాయం చేయగలరని అనిపించింది. ఈ సినిమా షూటింగ్ చాలా ఎంజాయ్ చేశాం అని దర్శకురాలు నీరజ కోన అన్నారు. మొదట చూపిన ప్రచార చిత్రాలకు ఇప్పుడు రిలీజ్ చేసిన వాటికి సంబంధం లేనట్లు ఉంది? కావాలనే అలాంటి పోస్టర్స్ రిలీజ్ చేశారా? అని అడగ్గా కావాలని చేసింది కాదు. సినిమా ప్రారంభించినప్పటి నుంచి ప్రచార చిత్రాలు విడుదల చేస్తూ వచ్చాం అని సిద్ధూ అన్నారు. షూటింగ్ చేసే క్రమంలో కొన్ని మార్పులు చేశాం. అందుకే అలా డిఫరెంట్‌గా ఉన్నాయి. ట్రైలర్‌తో కథను చెప్పాలని అనుకున్నాం. దీపావళికి పోటీ చాలా ఉంది. ఆ సమయంలోనే విడుదల చేయడం రిస్క్ అనిపించడం లేదా? అంటే.. రిస్క్ ఉన్నచోటే విజయం ఉంటుంది. నా గత చిత్రం అనుకున్న స్థాయిలో అలరించలేకపోయింది. ఒక సినిమా నన్ను కింద పడేస్తే.. మరొకటి టాప్‌లో చేర్చుతుందని నమ్ముతాను. ఈ సినిమాలో పాత్ర 'టిల్లు' పాత్రను పోలి ఉందా? అని అంటే...దానికి, దీనికి సంబంధం ఉండదు. ఇందులో దానికి మించిన వినోదం ఉంటుందన్నారు. ఎప్పుడూ ఇద్దరు హీరోయిన్లతో మూవీ చేస్తున్నారని ఎందుకని అడిగితే...నేను ఇప్పటివరకూ ఇద్దరు హీరోయిన్లతో చేసింది ఒకే సినిమా 'కృష్ణ అండ్ హిజ్ లేడీ'. దానిలో ముగ్గురు హీరోయిన్లు ఉన్నారు. 'టిల్లు స్క్వేర్'లో అతిథి పాత్రలో మరో హీరోయిన్ ఉన్నారంతే. లవ్ స్టోరీ కాబట్టి దానికి తగినట్లే తెరకెక్కించారు. ఇందులో ముద్దు సన్నివేశాలు లేవు. ఒక్క ముద్దు సీన్ కూడా ఉండకూడదు అని కథ చెప్పినప్పుడే నీరజకు కండీషన్ పెట్టా. ఇది ఫ్యామిలీ మూవీ. ఇద్దరు హీరోయిన్లు, దర్శకురాలు, నిర్మాత.. అందరూ మహిళలే.. వాళ్లందరితో వర్క్ చేయడం సరదాగా అనిపించింది. రాశీ ఖన్నా అయితే క్లైమాక్స్‌లో నేను చేయను అని 40 నిమిషాలు సెట్ నుంచి వెళ్లిపోయింది. 'నా బాయ్‌ఫ్రెండ్ ఇలా చేస్తే నేను అంగీకరించను' అని పక్కకి వెళ్లి కూర్చొంది. ఇది కేవలం పాత్ర అని చెప్పి తీసుకొచ్చాను. సెట్‌లో 16 మంది మహిళలు ఉండేవారు. వాళ్లందరిలో నేను ఒక్కడినే ఉండేవాడిని. ఇకపోతే సినిమా అన్నాక.. డబ్బులు వస్తుంటాయి, పోతుంటాయి.. నాకు రికవరీ అనేది ఎమోషనల్‌గా కావాలి.




ఫైనాన్షియల్‌గా కాదు. రవితేజతో గతంలో ఒక సినిమా ఎ÷-లాన్ చేశాం. కానీ, అది ఆగిపోయింది. ఒకవేళ మా ఇద్దరికీ సరిపోయే కథ ఉంటే కచ్చితంగా చేస్తాం అని సిద్ధూ అన్నారు.

# కోహ్లీ రిటైర్మెంట్ ప్రకటించనున్నాడా!?

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2008లో ప్రారంభమైంది. అప్పటి నుంచి ఇప్పటి వరకు గత 18 సీజన్లుగా ఆడుతున్న ఆటగాళ్లను తీసుకుంటే, ప్రస్తుతం ఎంఎస్ ధోని, విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ మాత్రమే మిగిలి ఉన్నారు. 44 ఏళ్ల ధోని గత సీజన్‌లో %జూఖ% జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించాడు. అతను అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్ అయి 5 సంవత్సరాలు అయింది. కానీ, గత 5 ఐపీఎల్ సీజన్లలో ధోనీ ఆడుతూనే ఉన్నాడు. రాబోయే 19వ సీజన్‌లోనూ ధోనీ ఆడతారని సిగ్నల్ ఇచ్చారు. అయితే అతను కెప్టెన్‌గా ఉంటాడా.. లేదా వికెట్ కీపర్‌గా కొనసాగుతాడా? అనేది తెలియాల్సి ఉంది. అతని కెప్టెన్సీలో ఇప్పటి వరకు 5 ఐపీఎల్ ట్రోఫీలు నెగ్గింది చెన్నై సూపర్ కింగ్స్ జట్టు. ముంబై ఇండియన్స్ మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ గత రెండు సంవత్సరాలుగా జట్టుకు ప్రభావవంతమైన ఆటగాడిగా ఉన్నాడు. అతను ఓపెనింగ్ స్లాట్‌లో స్థిరమైన ఆటగాడు. అదే సమయంలో, రాబోయే 2026 సీజన్ రోహిత్ శర్మ భవిష్యత్తును నిర్ణయించే సిరీస్ అవుతుంది. ప్రస్తుతం అతని వయస్సు 38 సంవత్సరాలు. అతని కెప్టెన్సీలోనూ ముంబయి జట్టు 5 ట్రోఫీలను గెలుచుకుంది. మరోవైపు, విరాట్ కోహ్లీ 2022 నుండి అంటే గత 4 సీజన్లలో ఓపెనర్‌గా ఉన్నాడు. విరాట్ కోహ్లీ గత ఏడాది తన తొలి ఐపీఎల్ ట్రోఫీని కూడా ముద్దాడాడు. ట్రోఫీ గెలిచిన తర్వాత ఏడ్చిన విరాట్ కోహ్లీ.. ఇంకా చాలా ఏళ్లు ఆట కొనసాగించాలని భావించాడు. ఈ పరిస్థితిలో 2026కి ముందు విరాట్ కోహ్లీ ఆర్సీబీ తో తన కాంట్రాక్ట్‌ను పొడిగించలేదని వార్తలు వినిపిస్తున్నాయి. దీని అర్థం అతను ఆర్సీబీతో ఎక్కువ కాలం ప్రయాణించకూడదని అనుకుంటున్నారట. త్వరలోనే విరాట్ కోహ్లీ అన్నీ ఫార్మాట్లకు రిటైర్మెంట్ ప్రకటించే అవకాశం ఉందని బీసీసీఐ వర్గాలు చెబుతున్నాయి. ఓ క్రికెట్ విశ్లేషకులు తన వ్యక్తిగత సోషల్ మీడియాలో ఇదే అనుమానాన్ని వ్యక్తం చేశారు. తాజాగా వచ్చిన సమాచారం మేరకు 2026కు సంబంధించి విరాట్ కోహ్లీ బ్రాండ్ ఒప్పందాన్ని కొనసాగించడం లేదని తెలుస్తోంది. ఈ క్రమంలో విరాట్ కోహ్లీ లేకుండానే రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు రాబోయే ఐపీఎల్‌కు సిద్ధమవుతుందని ప్రచారం జోరుగా జరుగుతోంది. అలాగే, గత సీజన్‌లో కెప్టెన్సీని విరాట్ కోహ్లీకి ఇస్తామని మేనేజ్‌మెంట్ చెప్పిన క్రమంలో అందుకు దాన్ని తిరస్కరించినట్లు సమాచారం. కొత్త కెప్టెన్‌గా రజత్ పటిదార్‌ను ఎంపిక చేయమని సలహా ఇచ్చినట్లు తెలుస్తోంది. 2024లో భారత జట్టు ఐసీసీ టీ20 ప్రపంచ కప్ గెలిచిన తర్వాత విరాట్ కోహ్లీ టీ20ల నుంచి రిటైర్మెంట్ ప్రకటించిన విషయం తెలిసిందే. అదే విధంగా ఈ ఏడాది టెస్టు క్రికెట్‌కు కూడా తాను రిటైర్మెంట్ ప్రకటించారు విరాట్ కోహ్లీ. దీని అర్థం విరాట్ కోహ్లీ వన్డేలు.. ఐపీఎల్‌లో మాత్రమే ఆడతాడని. 2027 ఐసీసీ ప్రపంచ కప్ వరకు విరాట్ కోహ్లీ ఆడటం కూడా సందేహమే. అలాంటప్పుడు, విరాట్ కోహ్లీ వన్డేలు ఆడే వరకు ఐపీఎల్‌లో ఆడతాడు.

## శ్రీవారిని దర్శించుకున్న కృతిశెట్టి

### వేరుగా వచ్చిన ఎన్టీఆర్ సతీమణి ప్రణతి

తిరుమల శ్రీవారిని సినీ నటి కృతి శెట్టి దర్శించుకున్నారు. వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో స్వామివారి సేవలో ఆమె పాల్గొన్నారు. తితిదే అధికారులు ఆమెకు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనం అనంతరం రంగనాయకుల మండపంలో పండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలను కృతి శెట్టికి అందజేశారు. అలాగే తిరుమల శ్రీవారిని జూనియర్ ఎన్టీఆర్ సతీమణి లక్ష్మీ ప్రణతి దర్శించుకున్నారు. వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో నూతన వధూవరులు నార్నె నితిన్ దంపతులతో కలిసి స్వామివారి సేవలో ఆమె పాల్గొన్నారు. తితిదే అధికారులు వారికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనం అనంతరం రంగనాయకుల మండపంలో పండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలను వారికి అందజేశారు.

## ఆనంద్ దేవరకొండ..తక్షకుడు




బేబి సినిమాతో సూపర్ హిట్టు కొట్టాడు ఆనంద్‌దేవరకొండ. ఆ తర్వాత వినోద్ అనంతోజ్ డైరెక్షన్‌లో నటించిన మిడిల్ క్లాస్ మెలోడీస్ బాక్సాఫీస్ వద్ద మంచి టాక్ తెచ్చుకుంది. వినోద్ అనంతోజ్, ఆనంద్ దేవరకొండ కాంబోలో మరో సినిమా రాబోతుంది. ఈ ఇద్దరూ ఈ సారి విభిన్న కథాంశంతో వస్తున్నట్టు తాజాగా రిలీజ్ చేసిన పోస్టర్ చెబుతోంది. ఆనంద్ దేవరకొండ నటిస్తున్న నెట్‌ప్లిక్స్ ఒరిజినల్ సీరిస్ ఈ ప్రాజెక్ట్‌ను అధికారికంగా ప్రకటిస్తూ టైటిల్, ఫస్ట్ లుక్‌ను విడుదల చేసింది. ఇందులో ఆనంద్ దేవరకొండ నక్సలైట్‌గా కనిపించబోతున్నట్టు క్లారిటీ ఇచ్చేశారు మేకర్స్. వేటగాడి చరిత్రలో జింకలు దోషులు.. అనే క్యాప్షన్ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతోంది. ఈ మూవీలో లాపతా లేడీస్ ఫేం నటాన్షి గోయెల్ టాలీవుడ్ ఎంట్రీ ఇస్తోంది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమా బ్యానర్లపై సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ప్రీమియర్ డేట్‌తోపాటు ఇతర వివరాలపై రానున్న రోజుల్లో క్లారిటీ ఇవ్వనుంది ఆనంద్ దేవరకొండ టీం. తిరుగుబాటు ప్రతీకార డ్రామా నేపథ్యంలో వచ్చే ఈ చిత్రంపై ఫస్ట్ లుక్‌తో అంచనాలు పెరిగిపోతున్నాయి. థియేటర్‌తో పాటు ఓటీటీలో విడుదలైన సినిమాలు కూడా ఆదరణ సొంతం చేసుకుంటోన్న విషయం తెలిసిందే. ఓటీటీ ట్రెండ్‌ను ఫాలో అవుతూ యంగ్ హీరో ఆనంద్ దేవరకొండ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమయ్యారు. ఇలా యాక్షన్ ఫిల్మ్‌తో ఓటీటీ ప్రేక్షకుల ముందుకు రానున్నారు. ఆయన ప్రధాన పాత్రలో రానున్న చిత్రం 'తక్షకుడు'. నెట్‌ప్లిక్స్ వేదికగా విడుదల కానుంది. వినోద్ దర్శకత్వంలో ఇది రూపొందుతోంది. 'వేటగాడి చరిత్రలో జింక పిల్లలే నేరస్థులు..' అంటూ ఓ పోస్టర్‌ను పంచుకున్నారు. త్వరలోనే దీనికి సంబంధించిన పూర్తి వివరాలు వెల్లడించనున్నారు.

## దిగ్గజాలను వెనక్కనెత్తిన మంధానా



వన్డే క్రికెట్‌లో అత్యంత వేగంగా 5,000 పరుగులు చేసిన బ్యాటర్‌గా టీ విం డి య ా బ్యాటర్‌గా స్మృతి వ ం ద ా నా నిలిచింది. 2025 మహిళల ప్రపంచ కప్ 13వ మ్యాచ్‌లో భారత్, ఆస్ట్రేలియా మధ్య జరిగిన మ్యాచ్‌లో ఆమె ఈ ఘనత సాధించింది. ఈ మ్యాచ్‌లో స్మృతి మంధానా అర్ధ శతకం (80 పరుగులు) చేసింది. ప్రతికా రావల్‌తో కలిసి 155 పరుగుల ఓపెనింగ్ భాగస్వామ్యాన్ని నెలకొల్పింది. మంధానా వన్డే క్రికెట్‌లో అత్యంత వేగంగా పరుగులు చేసిన విషయంలో విరాట్ కోహ్లీ, వివ్ రిచర్డ్సను కూడా అధిగమించింది. భారత జట్టు నిర్ణీత ఓవర్లలో 330 పరుగులు చేసింది. ఆస్ట్రేలియా జట్టు 49 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. భారత్ కు వరుసగా రెండో ఓటమి ఓదురైంది.విరాట్ కోహ్లీ , వివియన్ రిచర్డ్స వన్డే క్రికెట్‌లో 5,000 పరుగులు చేయడానికి 114 ఇన్నింగ్స్‌లు ఆడారు. అయితే స్మృతి మంధానా వన్డే కెరీర్‌లో 112వ ఇన్నింగ్స్‌లో 5 వేల పరుగులు పూర్తి చేసింది. మంధానా మహిళల వన్డే క్రికెట్‌లో అత్యంత వేగంగా 5,000 పరుగులు పూర్తి చేసింది. అంతకుముందు ఈ రికార్డు వెస్టిండీస్ దిగ్గజ బ్యాటర్ స్టెఫానీ టేలర్ పేరిట ఉంది, ఆమె 129 ఇన్నింగ్స్‌లలో ఐదు వేల పరుగుల మార్క్ చేరుకుంది. పురుషులు, మహిళల క్రికెట్ రికార్డులను పరిశీలిస్తే, స్మృతి మంధానా అత్యంత వేగంగా 5 వేల పరుగులు పూర్తి చేసిన వారిలో మూడో స్థానంలో నిలిచింది. ఈ విషయంలో బాబర్ ఆజం (97 ఇన్నింగ్స్‌లు), హాషీమ్ ఆమ్లా (101 ఇన్నింగ్స్‌లు) మాత్రమే మంధాన కంటే ముందున్నారు. మంధానా 112 ఇన్నింగ్స్‌లతో ఈ జాబితాలో 3వ స్థానంలో నిలిచింది. ఈ క్రమంలో బ్యాటింగ్ దిగ్గజాలైన వివ్ రిచర్డ్స్, విరాట్ కోహ్లీలు (114 ఇన్నింగ్స్)లను అధిగమించింది. ఒక క్యాలెండర్ సంవత్సరంలో 1,000 %ాణ×% పరుగులు చేసిన ప్రపంచంలోని మొదటి మహిళా క్రికెటర్ స్మృతి మంధానా. ఆస్ట్రేలియాతో జరిగిన ప్రపంచ కప్ మ్యాచ్‌లో మంధాన ఈ ఘనత సాధించింది.

# తెగ కష్టపడ్డ టీమిండియా బౌలర్లు




మూడు రోజుల్లో ముగిసిపోతుందని అనుకున్న రెండో టెస్టుని నాలుగో రోజు దాకా తీసుకొచ్చింది వెస్టిండీస్.. ఇన్నింగ్స్ ఓటమి నుంచి తప్పించుకోవడమే కష్టమనుకుంటే.. ఏకంగా 121 పరుగుల లక్ష్యాన్ని భారత్ ముందు ఉంచింది. 311 పరుగుల వద్ద 9వ వికెట్ పడితే ఆఖరి వికెట్ తీసేందుకు 22 ఓవర్లు పాటు ఆపసోపాలు పడింది భారత జట్టు.. జాన్ కాంపెల్, షై హెూప్ సెంచరీలకు తోడు జస్టన్ గ్రీవ్స్, జేడన్ సీల్స్ ఆఖరి వికెట్‌కి జోడించిన 79 పరుగుల భాగస్వామ్యం కారణంగా రెండో ఇన్నింగ్స్‌లో 118.5 ఓవర్లు బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ జట్టు, 390 పరుగులకి ఆలౌట్ అయ్యింది..

తొలి ఇన్నింగ్స్ భారత జట్టు 518/5 పరుగులు చేయగా వెస్టిండీస్ 248 పరుగులకి ఆలౌట్ అయ్యింది. 270 పరుగులు వెనకబడిన వెస్టిండీస్, నాలుగో ఇన్నింగ్స్‌లో భారత్ ముందు 121 పరుగుల టార్గెట్ పెట్టింది.. వెస్టిండీస్ కెప్టెన్ రోస్టన్ ఛేజ్ 40 పరుగులతో రాణించాడు. భారత బౌలర్లలో మహ్మద్ సిరాజ్ 2 వికెట్లు తీయగా కుల్దీప్ యాదవ్, జస్ప్రిత్ బుమ్రా మూడేసి వికెట్లు తీశాడు. 33 ఓవర్లు బౌలింగ్ చేసిన రవీంద్ర జడేజా ఒకే వికెట్ పడగొట్టాడు. వాషింగ్టన్ సుందర్‌కి ఓ వికెట్ దక్కాయి..

భారత జట్టు ఈ ఏడాది టెస్టుల్లో 10 సెంచరీలు అప్పగించింది. గత ఏడాది కూడా భారత్‌పై ప్రత్యర్థి బ్యాటర్లు 10 సెంచరీలు చేశారు. అయితే విరాట్ కోహ్లీ కెప్టెన్సీలో ఆడిన 8 ఏళ్లలో భారత జట్టు... ఏ ఏడాది కూడా టెస్టుల్లో 10, అంతకంటే ఎక్కవ సెంచరీలు ఇచ్చింది లేదు.. వెస్టిండీస్ జట్టు, నేపాల్ చేతుల్లో టీ20 సిరీస్ ఓడి, ఇండియాలో అడుగుపెట్టింది. అలాంటి టీమ్‌పైన 10వ వికెట్ తీసేందుకు జస్ప్రిత్ బుమ్రా, జడేజా, సిరాజ్ వంటి స్టార్లు, సీనియర్ బౌలర్లు ఉన్న టీమ్.. తెగ కష్టపడడం చూసి టీమిండియా ఫ్యాన్స్ షాక్ అయ్యారు. వెస్టిండీస్‌పైనే ఇలా ఉంటే, ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ వంటి టీమ్స్‌తో మ్యాచుల సమయంలో పరిస్థితి ఏంటని? ఆందోళన వ్యక్తం చేస్తున్నారు..

# గెలుపు ముంగిట టీమిండియా!

- సరికొత్త హిస్టరీ లిఖించనున్న గిల్ సేన
- విజయానికి మరో 58 పరుగుల దూరం
- వెస్టిండీస్ రెండో ఇన్నింగ్స్‌లో 390 ఆలౌట్
- వికెట్ల వేటలో చెమటోడ్చిన భారత బౌలర్లు..




వెస్టిండీస్‌తో రెండో టెస్ట్‌లో టీమిండియా విజయం ముంగిట నిలిచింది. 121 పరుగుల లక్ష్యచేధన కోసం రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన టీమిండియా నాలుగో రోజు ఆట ముగిసే సమయానికి 18 ఓవర్లలో వికెట్ నష్టానికి 63 పరుగులు చేసింది. విజయానికి మరో 58 పరుగుల దూరంలో నిలిచింది. క్రీజులో కేఎల్ రాహుల్(25 బ్యాటింగ్)తో పాటు సాయి సుదర్శన్(30 బ్యాటింగ్) ఉన్నాడు. దూకుడుగా ఆడే క్రమంలో వారికన్ బౌలింగ్‌లో యశస్వి జైస్వాల్(8) క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు.అంతకుముందు 173/2 ఓవర్‌నైట్ స్కోర్‌తో నాలుగో రోజు ఆటను ప్రారంభించిన వెస్టిండీస్ రెండో ఇన్నింగ్స్‌లో 390 పరుగులకు ఆలౌటైంది. జాన్ కాంప్‌బెల్(199 బంతుల్లో 12 ఫోర్లు, 3 సిక్స్‌లతో 115), షైహెూప్(214 బంతుల్లో 12 ఫోర్లు, 2 సిక్స్‌లతో 103) సెంచరీలతో చెలరేగగా.. జస్టిన్ గ్రీవ్స్(85 బంతుల్లో 3 ఫోర్లతో 50 నాటౌట్) అజేయ హాఫ్ సెంచరీతో రాణించాడు.జైడెన్స్ సీల్స్(32)తో కలిసి జస్టిన్ గ్రీవ్స్ ఆఖరి వికెట్‌కు 79 పరుగులు జోడించాడు. భారత బౌలర్లలో జస్‌ప్రీత్ బుమ్రా(3/44), కుల్దీప్ యాదవ్(3/104) మూడేసి వికెట్లు తీయగా.. మహమ్మద్ సిరాజ్(2/43) రెండు వికెట్లు పడగొట్టాడు. రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్‌కు చెరో వికెట్ దక్కింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ 518/5 భారీ స్కోర్ వద్ద డిక్లేర్ చేయగా.. వెస్టిండీస్ తొలి ఇన్నింగ్స్‌లో 248 పరుగులకు ఆలౌట్ అయిన సంగతి తెలిసిందే.వెస్టిండీస్‌ను ఆలౌట్ చేసేందుకు భారత బౌలర్లు చెమటోడ్చారు. ముఖ్యంగా జాన్ కాంప్‌బెల్, షైహెూప్ జోడీని విడదీసేందుకు తీవ్రంగా ఇబ్బంది పడ్డాడు. తొలి ఇన్నింగ్స్‌లో 81.5 ఓవర్లు బౌలింగ్ చేసిన భారత బౌలర్లు తీవ్రంగా అలసి పోయారు. పిచ్ కూడా పూర్తిగా బ్యాటింగ్‌కు అనుకూలంగా మారడం విండీస్‌కు కలిసొచ్చింది. కాంప్‌బెల్ కెరీర్‌లో తొలి సెంచరీ సాధించాడు. సెంచరీ అనంతరం కాంప్‌బెల్‌ను జడేజా వికెట్ల ముందు బోల్తా కొట్టించడంతో వెస్టిండీస్ 252/3 స్కోర్‌తో లంచ్ బ్రేక్‌కు వెళ్లింది. రెండో సెషన్‌లో షైహెూప్ 204 బంతుల్లో సెంచరీ పూర్తి చేసుకున్నాడు. అతన్ని మహమ్మద్ సిరాజ్ క్లీన్ బౌల్డ్ చేయడంతో విండీస్ బ్యాటర్లు పెవిలియన్‌కు క్యూ కట్టారు. రోస్టన్ చేజ్(40), టెవిన్ ఇమ్లాచ్(12), ఖారీ పీర్రె(0)లను కుల్దీప్ యాదవ్ ఔట్ చేయగా.. జోమెల్ వార్రికన్(3), అండర్సన్ ఫిలిప్(2)లను బుమ్రా పెలియన్ చేర్చాడు. ఈ పరిస్థితుల్లో జైడెన్ సీల్స్‌తో కలిసి జస్టిన్ గ్రీవ్స్ పోరాడాడు. దాంతో విండీస్ 361/9 స్కోర్‌తో టీ బ్రేక్‌కు వెళ్లింది. ఆఖరి సెషన్‌లోనూ ఈ జోడీ సాధికారికంగా ఆడింది. ముఖ్యంగా జస్టిన్ గ్రీవ్.. భారత బౌలర్ల సహనాన్ని పరీక్షించాడు. జైడెన్ సీల్స్‌ను బుమ్రా ఔట్ చేయడంతో వెస్టిండీస్ పోరాటం ముగిసింది.

## భారత్‌కు సెమీస్ ఛాన్స్‌లు ఉన్నాయా!?

2025 మహిళల వరల్డ్?కప్? టోర్నమెంట్?లో టీమ్‌ఇండియాకు వరుస షాక్?లు తగిలాయి. విశాఖపట్టణం వేదికగా జరిగిన చివరి రెండు మ్యాచ్?ల్లోనూ హర్మన్?సేనకు ఓటములు ఎదురయ్యాయి. మొన్న సౌతాఫ్రికా మ్యాచ్?లో ఓడగా, తాజాగా ఆస్ట్రేలియా చేతిలోనూ భారత్ పరాజయం పాలైంది. దీంతో టీమ్‌ఇండియా సెమీ ఫైనల్ అవకాశాలు సంక్లిష్టంగా మారాయి. టోర్నీలో టైటిల్ ఫేవరెట్?గా బరిలోకి దిగిన భారత్, అందుకు తగ్గట్లే తొలి రెండు మ్యాచ్?ల్లో విజయం సాధించింది జోరు మీద కనిపించింది. తొలి మ్యాచ్?లో శ్రీలంకపై ఆధిపత్యం చలాయించిన భారత్ డక్? వర్త్? లూయిస్ పద్ధతిలో 59 పరుగుల తేడాతో నెగ్గింది. ఆ తర్వాత చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్?పైనా అదే ఆధిపత్యం ప్రదర్శించింది. ఆల్?రౌండ్ ప్రదర్శనతో పాక్?పై టీమ్‌ఇండియా ఘన విజయం సాధించింది. దీంతో రెండు మ్యాచ్?ల్లోనూ నెగ్గి 4 పాయింట్లతో పట్టికలో అగ్రస్థానానికి చేరుకుంది. తొలి రెండు మ్యాచ్?ల్లో వరుసగా రెండు విజయాలతో టీమ్‌ఇండియా హ్యాట్రిక్?పై కన్నేసింది. అదే జోరులో అచ్చొచ్చిన విశాఖపట్టణం వేదికగా సౌతాఫ్రికాను కూడా చిత్తు చేయాలని భావించింది. బ్యాటింగ్?లో రిచా ఘోష్ (77 బంతుల్లో 94 పరుగులు) పోరాటంతో భారత్ 251 పరుగుల గౌరవప్రదమైన స్కోర్ సాధించింది. సౌతాఫ్రికా ఛేజింగ్?లో 81 పరుగులకే 5 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. దీంతో భారత్ హ్యాట్రిక్ కొట్టడం పక్కా అనుకున్నారంతా. కానీ ఆ తర్వాత సీన్ మారింది. ఆఖర్లో భారత్ పట్టుతప్పింది. నదినె డి క్లర్స్ (84లి), లారా వోల్వార్ట్ (70), చోలే ట్రైఆన్ (49) రాణించడంతో టీమ్‌ఇండియాకు ఓటమి తప్పలేదు. మహిళల క్రికెట్?లో బలమైన ప్రత్యర్థి అయిన ఆస్ట్రేలియాతో భారత్ ఆదివారం తలపడింది. ఈ మ్యాచ్?లో భారత్ బ్యాటింగ్ చేసిన విధానం చూసి ఈసారి విజయం పక్కా అనుకున్నారంతా. ఓపెనర్లు మంధాన (80), ప్రతీక (75) రఫ్ఫాడించడంతో టీమ్‌ఇండియా 330 పరుగులు చేసింది. కానీ ఛేదనలో కెప్టెన్ అలీసా హీలీ (140) భారీ శతకంతో ఆసీస్?ను పోటీలో ఉంచింది. చివర్లో వికెట్లు టపటపా పడినా ఎల్లిస్ పెర్రి (47) క్రీజులో నిలబడి జట్టుకు విజయం అందించింది. దీంతో భారత్?కు వరుసగా రెండో ఓటమి ఎదురైంది. ఈ టోర్నీలో భారత్ ఇప్పటిదాకా నాలుగు మ్యాచ్?లు ఆడింది. అందులో రెండు విజయాలు, అన్నే ఓటములతో 4 పాయింట్లతో ఉంది. దీంతో ప్రస్తుతం పాయింట్ల పట్టికలో ౦0.682 నెట్?రన్?రేట్?తో మూడో స్థానంలో కొనసాగుతోంది. 7 పాయింట్లతో ఆసీస్, 6 పాయింట్లతో ఇంగ్లాండ్ తొలి రెండు స్థానాల్లో ఉన్నాయి. అయితే టోర్నీలో భారత్ ఇంకా మూడు మ్యాచ్?లు ఆడాల్సి ఉంది. గ్రూప్ స్టేజ్ ముగిసేసరికి పాయింట్ల పట్టికలో టాప్ నాలుగు స్థానాల్లో నిలిచిన జట్లు సెమీస్?కు చేరుకుంటాయి. ఈ లెక్కన ప్రస్తుతానికి భారత్?కు ఇంకా సెమీ ఫైనల్ ఛాన్స్?లు ఉన్నాయి. ప్రాక్టికల్?గా టీమ్‌ఇండియా రేస్?లోనే ఉంది. కానీ, సెమీస్ బెర్తు దక్కించుకోవడం మాత్రం అంత ఈజీగా ఏమీ కనిపించడం లేదు. టీమ్‌ఇండియా తమ తదుపరి మ్యాచ్?లు ఇంగ్లాండ్, న్యూజిలాండ్, బంగ్లాదేశ్?తో ఆడాల్సి ఉంది. అయితే ఈ మూడింటిలో భారత్ కచ్చితంగా కనీసం రెండు మ్యాచ్?ల్లో నెగ్గాల్సి ఉంటుంది. అలా అయితేనే భారత్ సెమీ ఫైనల్ రేసులో సజీవంగా ఉంటుంది.

టీమ్‌ఇండియా తదుపరి మూడు మ్యాచ్?ల్లోనూ నెగ్గితే ఖాతాలో 10 పాయింట్లు ఉంటాయి. అప్పుడు ఇతర జట్ల ఫలితాలపై సంబంధం లేకుండా భారత్? సెమీస్?కు అర్హత సాధిస్తుంది ఒకవేళ భారత్ ఈ మూడింట్లో రెండు నెగ్గి, ఒకదాంట్లో ఓడితే అప్పుడు 8 పాయింట్లు ఉంటాయి. 8 పాయింట్లతో కూడా సెమీస్?కు క్వాలిఫై అయ్యే అవకాశాలు ఉన్నాయి. కానీ అలా అవ్వాలంటే, భారత్? నెట్ రన్?రేట్ మాత్రం? సౌతాఫ్రికా, న్యూజిలాండ్ కంటే ఎక్కువగా ఉండాలి.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609